సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
visit us @ https://www.suryaepaper.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మంగళవారం | 24 ఫిబ్రవరి 2026 | విజయవాడ
సంపుటి 19 | సంచిక 126
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, ఫాల్గుణ మాసం శుక్ల పక్షం, సప్తమి ఉ.7.48, అష్టమి తె.5.17, వర్జ్యం : లేదు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.51 నుంచి 9.36 వరకు తిరిగి రా.10.57 నుంచి 11.48 వరకు

### బంగాల్‌ను
# 'సోనార్ బంగ్లా' చేస్తా



6లో


- ఇందుకు బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలి
- త్వరలో బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు
- ఈ నేపథ్యంలో బంగాల్ ప్రజలకు ప్రధాని మోడీ లేఖ

మరికొద్ది నెలల్లో బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలని (ప్రభుత్వాన్ని మార్చాలని) ప్రజలను కోరారు. బంగాల్‌ను 'సోనార్ బంగ్లా'గా మారుస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు బంగాల్ ప్రజలకు నరేంద్ర మోడీ సోమవారం లేఖ రాశారు. ఈ లెటర్లను బీజేపీ కార్యకర్తలు రాష్ట్ర ప్రజలకు అందించనున్నారు.

### సామాజిక సమానత్వం కోసమే
# అహర్నిశలూ కృషి

- బలహీన వర్గాల సంక్షేమానికే మా ప్రాధాన్యత
- అసమానతలు తగ్గించడానికే పీ4 కార్యక్రమం
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు గతాని కంటే ఎక్కువ కేటాయింపులు
- స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే బీసీ రిజర్వేషన్లు
- సంక్షేమానికి బడ్జెట్‌లో కేటాయింపులపై శాసన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

సామాజిక సమానత్వం కోసమే కూటమి ప్రభుత్వం అహర్నిశలూ కృషి చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజల్లో ఆర్థిక అసమానతలు తగ్గించి జనాభా దామాషా ప్రకారం బలహీన వర్గాలు అన్నిటా ప్రాతినిధ్యం వహించేలా సామాజిక సాధికారత సాధించేలా ముందుకు వెళ_న్నామని వెల్లడించారు. బడ్జెట్లో సంక్షేమ శాఖల కేటాయింపులపై శాసన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు.



3లో

### 'భారత్ ట్యాక్సీ'తో
# కనీస ఆదాయం

- క్యాబ్ డ్రైవర్లకు గుడ్‌న్యూస్ చెప్పిన అమిత్ షా
- ప్రతి కిలోమీటర్‌కు కనీస బేస్ రేట్ నిర్ణయం
- లాభాల్లో 80% డ్రైవర్లకే కమిషన్ లేకుండా సేవలు
- మహిళల కోసం సారథి దీదీ ప్రత్యేక ఫీచర్
- మూడు సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా విస్తరణ లక్ష్యం




6లో

యాప్ ఆధారిత క్యాబ్ సేవల్లో డ్రైవర్లు తక్కువ ఆదాయం, ఎక్కువ కమిషన్ భారంతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సహకార క్యాబ్ సర్వీస్ భారత్ ట్యాక్సీ వారికి భరోసా కల్పించనుంది. డ్రైవర్లకు కనీస ఆదాయం ఉండేలా ప్రతి కిలోమీటర్‌కు బేస్ రేట్ ఖరారు చేస్తామని కేంద్ర సహకార మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు.

## లాభాలతో ముగిసిన సూచీలు..

- 479.95 పాయింట్ల లాభంతో సెన్సెక్స్
- 25,700 ఎగువకు నిఫ్టీ
- డాలరుతో 90.88గా రూపాయి మారకం విలువ



5లో

## లంచం, అవినీతే సీఎం అసలైన స్నేహితులు

- స్టాలిన్‌పై టీవీకే అధినేత విజయ్ ఫైర్
- అధికార డీఎంకే ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- స్టాలిన్ తప్పుడు హామీలతో మోసం చేస్తున్నారని ఆరోపణ



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### రాజమండ్రిని వణికించిన
# కల్తీపాల దందా!




2లో

- ఇప్పటి వరకు నాలుగుకు చేరిన మృతుల సంఖ్య
- రాజమండ్రిలో ఆరోగ్య అత్యవసర పరిస్థితి, పలువురు ఆసుపత్రిలో చికిత్స
- నివేదిక రాగానే బాధ్యుడిపై కఠిన చర్యలు తీసుకుంటాం
- రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు

## నేటి నుంచి టారిఫ్ హాల్ట్

- ట్రంప్ అధిక సుంకాల వసూలును ఆపనున్న అమెరికా
- అమల్లోకి రానున్న అమెరికా సుప్రీంకోర్టు తీర్పు
- 15 శాతం సుంకాన్ని వసూలు చేయనున్న అగ్రరాజ్యం
- అమెరికా కస్టమ్స్, సరిహద్దు భద్రతా విభాగం వెల్లడి
- ఐఈఈపీఏ ప్రకారం విధించిన సుంకాలకే ఈ సడలింపు



6లో

### ఏకసభ్య కమిటీ విచారణకు
# సుప్రీం గ్రీన్ సిగ్నల్



2లో

- మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామికి ఎదురు దెబ్బ
- తిరుమల లడ్డూ కేసులో ఏపీ ప్రభుత్వానికి ఊరట

ఏపీ ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో ఊరట దక్కింది. మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామికి మాత్రం ఎదురు దెబ్బ తగిలింది. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ను నియమించిన సంగతి తెలిసిందే.

## అంతా ఇంతే!




ఎన్నికలున్న ప్రతి రాష్ట్రానికి 'వికసిత్' తగిలిద్దాం సార్

### సోషల్ మీడియాపై
# అసెంబ్లీలో చర్చ

- ఇతర రాష్ట్రాలు, దేశాల్లో ఉన్న చట్టాలను పరిశీలిస్తున్నాం
- 20 నెలల్లో 1384 కేసులు నమోదు
- హోంమంత్రి అనిత



3లో

సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాల నియంత్రణపై అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష అడిగిన ప్రశ్నకు హోంమంత్రి అనిత సమాధానం ఇచ్చారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాల కట్టడికి మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు.

### శ్రీవారి లడ్డూ కల్తీపై అసెంబ్లీలో ఆధారాలతో
# నిజాలు బయటపెడతాం

- శ్రీవారి లడ్డూ కల్తీపై పూర్తి వివరాలను అసెంబ్లీలో వెల్లడిస్తాం
- రాజకీయలబ్ధి కోసం దేవుడిని రోడ్డు మీదకు తెచ్చారు
- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్


తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో జరిగిన అపచారానికి సంబంధించి కీలక వాస్తవాలను అసెంబ్లీ వేదికగా బహిర్గతం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు.



7లో

### తిరుమల
## లడ్డూ కల్తీ కేసు

- సుప్రీంకోర్టు తీర్పుతో కూటమికి బలం...
- అసెంబ్లీ వేదికగా రాజకీయ పోరు
- అనూహ్యంగా మడమ తిప్పిన వైసీపీ
- రెండు రోజుల పులివెందుల పర్యటనకు వైఎస్ జగన్
- నేడు అసెంబ్లీలో చర్చ



వివరాలు-7లో







# రాజమండ్రిని వణికించిన కల్తీ పాల దందా !



● ఇప్పటి వరకు నాలుగుకు చేరిన మృతుల సంఖ్య ● కోరుకొండ నుంచి రాజమండ్రి వరకు కల్తీ పాల చైన్, ప్రాణాంతక పరిణామాలు ● రాజమండ్రిలో ఆరోగ్య అత్యవసర పరిస్థితి, పలువురు ఆసుపత్రిలో చికిత్స

● నివేదిక రాగానే బాధ్యుడిపై కఠిన చర్యలు తీసుకుంటాం

● రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో కల్తీ పాల వ్యవహారం తీవ్రకలకలం రేపుతోంది. సృష్టిస్తోంది. నగరంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్ ప్రాంతంలో కల్తీ పాలు విక్రయించడం ద్వారా, ఆ పాలు తాగడంతో అస్వస్థతకు గురయి ఇప్పటి వరకు నలుగురు మృతి చెందగా, మరో కొందరు హాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ విషయం పై అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి, కల్తీ పాల వ్యవహారం పై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని, చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. సంఘటన వెలుగు చూసిన వెంటనే ప్రభుత్వం వైద్య అధికారులను అప్రమత్తం చేసిన సంగతి తెలిసిందే. యావత్తు యంత్రాంగం రాజమండ్రిలో మకాం వేసి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. మృతుల సంఖ్య పేరుగుతుండడంతో ఇంటింటికి వెళ్ళి నమూనాలు సేకరిస్తున్నారు. ఇప్పటివరకు అందుతున్న సమాచారం ప్రకారం ఇద్దరు మరణించారని సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ సంఘటనతో ఏపీ

ఈ పాలు తాగిన బాధితుల్లో అనూరియా అంటే కిడ్నీలు పనిచేయకపోవడం వల్ల మూత్ర విసర్జన నిలిచిపోయే తీవ్ర లక్షణాలు కనిపించాయి. దాదాపు 14 మందికి పైగా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఆదివారం భాగిశెట్టి కనకరత్నం ( 76), తాడి కృష్ణవేణి ( 75)లు ఆదివారం మృతి చెందగా, చికిత్స పొందుతూ లాలాచెరువు చౌడేశ్వరినగర్ కు చెందిన శేషగిరిరావు ( 72), రాధా కృష్ణమూర్తి ( 74) సోమవారం ఉదయం చనిపోయారు.

ఆరోగ్యం క్షీణించిన ప్రజలు : ప్రశాంతతకు మారుపేరైన తూర్పుగోదావరి జిల్లాలో కల్తీ పాల వ్యవహారం ఒక్కసారిగా కలకలం రేపింది. ముఖ్యంగా రాజమండ్రి పరిధిలో ఈ ఘటన ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారి తీసింది. కోరుకొండ సమీప ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన పాలను రాజమండ్రి లాలాచెరువు, స్వరూప్ నగర్, చౌడేశ్వరిపేట ప్రాంతాల్లో కొంతమంది పాల నిర్వాహకులు అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ పాలను వినియోగించిన తర్వాత పలువురికి ఒక్కసారిగా ఆరోగ్య సమస్యలు తలెత్తినట్లు స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా మగవారిలో మూత్రపిండాల సంబంధిత సమస్యలు, ఆడవారిలో వ్యక్తిగత ఆరోగ్య సమస్యలు కనిపించడం ప్రారంభమయ్యాయి. కేసులు పెరుగుతుండటంతో పరిస్థితి విషమించి నలుగురు వ్యక్తులు మృతి చెందగా, మరికొందరు వెంటిలేటర్పై చికిత్స పొందుతుండగా, పలువురు ఆసుపత్రుల్లో చేరి చికిత్స పొందుతున్నారు.

అధికారుల దర్యాప్తు : విషయం వెలుగులోకి రావడంతో ఆహార భద్రతా అధికారులు, పోలీసు విభాగం రంగంలోకి దిగారు. సంబంధిత పాల వ్యాపారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. పాలల్లో ఏ రకమైన కల్తీ పదార్థాలు కలిపారు..? ఉద్దేశపూర్వకమా..? లేక నిర్లక్ష్యంతో జరిగిందా..? అన్న కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. పాల నమూనాలను సేకరించి ప్రయోగశాలలకు పంపినట్లు సమాచారం. నివేదికలు వచ్చిన తర్వాతే పూర్తి స్థాయి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. బాధితుల ఆరోగ్య పరిస్థితిపై వైద్య బృందాలు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నాయి.

ప్రజల్లో భయం...అప్రమత్తత అవసరం : ఈ ఘటనతో రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. పాలను కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, గుర్తింపు ఉన్న డెయిరీల నుంచి మాత్రమే పాలు కొనుగోలు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. అనుమానాస్పద పాలు కనిపించిన వెంటనే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి నివేదిక వెలువడిన తర్వాత మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ప్రజల ఆరోగ్య భద్రతను కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

కల్తీపాల మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం : ముఖ్యమంత్రి చంద్రబాబు రాజమహేంద్రవరంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్లో కల్తీపాల వినియోగంతో మృత్యువాత పడిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. రాజమహేంద్రవరంలో జరిగిన ఈ ఘటనపై శాసన సభలో మాట్లాడిన సీఎం...బాధిత కుటుంబాలకు పరిహారాన్ని ప్రకటించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందని తెలిపారు. మృతుల కుటుంబాలకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కల్తీపాల ఘటన చాలా బాధాకరం శాసన సభలో రాజమహేంద్రవరం ఘటనపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...రాజమహేంద్రవరం ఘటనలోని బాధితులు వాంతులు, కడుపునొప్పి, డయాలసిస్ సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. క్లీనికల్ పరీక్షల్లో రక్తంలో యూరియా, సీరమ్ క్రియాటినిన్ స్థాయి పెరిగినట్లు వైద్యులు గుర్తించారు. కోరుకొండ మండలం, నరసాపురం గ్రామంలో వరలక్ష్మీ మిల్క్ డెయిరీ 106 కుటుంబాలకు రోజూ పాల సరఫరా చేస్తోంది. ఈ డెయిరీ నుంచి వచ్చిన పాలను తాగి అనారోగ్యం పాలయ్యారని అధికారులు నిర్ధారించారు. ఈ ఘటనలో నలుగురు చనిపోయారు. ఇద్దరు వెంటిలేటర్పై ఉన్నారు. మరో 8 మంది చికిత్స పొందుతున్నారు. మృతుల్లో ముగ్గురు 70 ఏళ్లకు పైబడిన వారు, ఒకరు 58 ఏళ్ల వయసు వారు ఉన్నారు. బాధితుల నుంచి నమూనాలను తీసుకుని హైదరాబాద్, విశాఖపట్నం ల్యాబ్సు పరీక్షల కోసం పంపించాం. డెయిరీ నిర్వాహకుడు అద్దాల గణేశ్వరరావును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. కాసులకు కక్కుర్తి పడి ఈ కల్తీ వ్యవహారానికి పాల్పడితే సీరియస్గా తీసుకుంటాం. విచారణ అనంతరం దోషులపై చర్యలు తీసకుంటాం. రాష్ట్రంలో ఎవరైనా కల్తీకి పాల్పడినా, ప్రజలకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తించినా ప్రభుత్వం ఉదాసీనంగా ఉండదు...అత్యంత కఠినంగా వ్యవహరిస్తాం' అని సీఎం చంద్రబాబు



హెచ్చరించారు.


అసెంబ్లీలోని ఛాంబర్లో సమీక్ష : రాజమహేంద్రవరంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్ ప్రాంతాల్లో పాల వినియోగంతో స్థానికులు అస్వస్థతకు గురవడం, పలువురు మరణించారన్న ఘటన తెలియగానే ఉదయమే ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, వైద్యారోగ్య శాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారులతో సమీక్షించి ఘటనకు గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అందుతున్న వైద్యసాయంపై ఆరా తీశారు. చికిత్స పొందుతున్న వారికి అత్యుత్తమ వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. పాలు వినియోగించిన కుటుంబాల్లోని 75 మంది నుంచి శాంపిల్స్ సేకరించామని, మిగిలిన వారందరి నుంచి కూడా నమూనాలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఫుడ్ సేఫ్టీ, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు తక్షణమే రాజమహేంద్రవరం వెళ్లి పరిస్థితిని పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. ఈ ఘటనపై మరోసారి అసెంబ్లీలోని తన ఛాంబర్లో మంత్రులు, అధికారులతో మధ్యాహ్నం సీఎం చంద్రబాబు సమీక్షించారు.

బాధితుల కోసం ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటు : మంత్రి సత్యకుమార్ యాదవ్ అసెంబ్లీలో కల్తీ పాల ఘటన పై చర్చ సందర్భంగా సత్యకుమార్ యాదవ్ కీలక ప్రకటన చేశారు. బాధితులకు తక్షణ వైద్యసేవలు అందించేందుకు ప్రత్యేకంగా ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బృందం బాధితుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తూ అవసరమైన చికిత్స అందిస్తుందని వెల్లడించారు. ప్రాథమిక వైద్య పరీక్షల్లో కొందరి రక్త నమూనాల్లో అసాధారణ మార్పులు కనిపించాయని మంత్రి పేర్కొన్నారు. ఘటనకు కారణమైన పాల సరఫరాపై విచారణ కొనసాగుతోందని, నమూనాలను ఉన్నత స్థాయి ప్రయోగశాలలకు పంపించామని తెలిపారు. ల్యాబ్ నివేదికలు వచ్చిన వెంటనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అసెంబ్లీలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ప్రభుత్వం బాధిత కుటుంబాలకు పూర్తి అండగా ఉంటుందని, అవసరమైతే అదనపు వైద్య సిబ్బందిని కూడా నియమిస్తామని చెప్పారు. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడే వారిని ఏమాత్రం ఉపేక్షించబోమని మంత్రి హెచ్చరించారు. ఈ ఘటనపై ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు చేపట్టిందని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఏకసభ్య కమిటీ విచారణకు సుప్రీం గ్రీన్ సిగ్నల్

● మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామికి ఎదురు దెబ్బ

● తిరుమల లడ్డూ కేసులో ఏపీ ప్రభుత్వానికి ఊరట



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఏపీ ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో ఊరట దక్కింది. మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామికి మాత్రం ఎదురు దెబ్బ తగిలింది. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ను నియమించిన సంగతి తెలిసిందే. ఈ నియమకాన్ని మాజీ ఎ:పీ సుబ్రహ్మణ్య స్వామి సుప్రీం కోర్టులో సవాల్ చేశారు. ఆ పిటిషన్ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. తిరుమల లడ్డూ ప్రసాదం, కల్తీ నెయ్యి అంశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు లో ఊరట దక్కింది. ఏకసభ్య కమిషన్ నియామకాన్ని సవాల్ చేస్తూ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్య స్వామి వేసిన పిటిషన్పై విచారణ జరిపిన చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం.. సీఎం చంద్రబాబు, ఏకసభ్య కమిటీ, సీబీఐ, టీటీడీని చేర్చారు. ఇవాళ విచారణ జరిపిన కోర్టు ఏకసభ్య కమిటీని కొనసాగించొచ్చని కీలక తీర్పును వెల్లడించింది. దీనికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కూడా సిట్ సూచనలు చేసింది. అయితే సిట్ నివేదికను పరిశీలించి ఎవరెవరిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో సిఫార్సుల చేయడానికి ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దినేశ్కుమార్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన సిట్ తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో ఉపయోగించే నెయ్యి టెండర్లు, నిబంధనల సడలింపులో లోపాలు, వైఫల్యాలు వంటివి కారణమని ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. దీనికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కూడా సిట్ సూచనలు చేసింది. అయితే సిట్ నివేదికను పరిశీలించి ఎవరెవరిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో సిఫార్సుల చేయడానికి ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేసింది.ఏకసభ్య కమిటీ విచారణ కొనసాగించవచ్చని తేల్చి చెప్పింది. సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్ను కొట్టివేసింది. ఒక కమిటీ దర్యాప్తు మరో కమిటీపై ప్రభావం చూపెట్టదని.. సిట్ దర్యాప్తు, ఏకసభ్య కమిటీలు కొనసాగుతాయని తెలిపింది. ఏకసభ్య కమిటీ.. సీబీఐ దర్యాప్తును ప్రభావితం చేస్తుందనుకోవడం లేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్మాల్య బాగ్చీతో కూడిన ధర్మాసనం తెలిపింది. 'రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిటీ ఓవర్ లాపింగ్ కిందకు రాదు.. పరిపాలనాపరమైన లోపాల గుర్తింపునకు ఏర్పాటు చేసింది' అని ధర్మాసనం పేర్కొంది. చట్ట ప్రకారం సిట్, ఏకసభ్య కమిటీలు తమ విధుల్ని నిర్వహించాలని తెలిపింది. ఏపీ ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిటీకి సుప్రీం కోర్టు గ్రీన్సిగ్నల్ ఇచ్చింది.. కీలక తీర్పును వెల్లడించింది. మాజీ ఎంపీ తిరుమల కల్తీ నెయ్యిపై ఏకసభ్య కమిటీ ఏర్పాటు చేయడాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. సుప్రీంకోర్టు నియమించిన సీబీఐ సిట్నును కాదని మరో కమిటీ ఏర్పాటు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ పిటిషన్లో ప్రతివాదులుగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, సీఎం చంద్రబాబు, ఏకసభ్య కమిటీ, సీబీఐ, టీటీడీని చేర్చారు. ఇవాళ విచారణ జరిపిన కోర్టు ఏకసభ్య కమిటీని కొనసాగించొచ్చని కీలక తీర్పును వెల్లడించింది. సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన సిట్ తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో ఉపయోగించే నెయ్యి టెండర్లు, నిబంధనల సడలింపులో లోపాలు, వైఫల్యాలు వంటివి కారణమని ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. దీనికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కూడా సిట్ సూచనలు చేసింది. అయితే సిట్ నివేదికను పరిశీలించి ఎవరెవరిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో సిఫార్సుల చేయడానికి ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దినేశ్కుమార్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీ ప్రభుత్వానికి 45 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. సుప్రీం కోర్టు కూడా గ్రీన్సిగ్నల్ ఇవ్వడంతో లైన్ క్లియర్ అయ్యింది.

## కల్తీపాల మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం



●శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన

●నివేదిక రాగానే బాధ్యుడిపై కఠిన చర్యలు

● తీసుకుంటామని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిరాజమహేంద్రవరంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్లో కల్తీపాల వినియోగంతో మృత్యువాత పడిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. రాజమహేంద్రవరంలో జరిగిన ఈ ఘటనపై శాసన సభలో మాట్లాడిన సీఎం...బాధిత కుటుంబాలకు పరిహారాన్ని ప్రకటించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందని తెలిపారు. మృతుల కుటుంబాలకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

కల్తీపాల ఘటన చాలా బాధాకరం: శాసన సభలో రాజమహేంద్రవరం ఘటనపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...'రాజమహేంద్రవరం ఘటనలోని బాధితులు వాంతులు, కడుపునొప్పి, డయాలసిస్ సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. క్లీనికల్ పరీక్షల్లో రక్తంలో యూరియా, సీరమ్ క్రియాటినిన్ స్థాయి పెరిగినట్లు వైద్యులు గుర్తించారు. కోరుకొండ మండలం, నరసాపురం గ్రామంలో వరలక్ష్మీ మిల్క్ డెయిరీ 106 కుటుంబాలకు రోజూ పాల సరఫరా చేస్తోంది. ఈ డెయిరీ నుంచి వచ్చిన పాలను తాగి అనారోగ్యం పాలయ్యారని అధికారులు నిర్ధారించారు. ఈ ఘటనలో నలుగురు చనిపోయారు. ఇద్దరు వెంటిలేటర్పై ఉన్నారు. మరో 8 మంది చికిత్స పొందుతున్నారు. మృతుల్లో ముగ్గురు 70 ఏళ్లకు పైబడిన వారు, ఒకరు 58 ఏళ్ల వయసు వారు ఉన్నారు. బాధితుల నుంచి నమూనాలను తీసుకుని హైదరాబాద్, విశాఖపట్నం ల్యాబ్సు పరీక్షల కోసం పంపించాం. డెయిరీ నిర్వాహకుడు అద్దాల గణేశ్వరరావును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. కాసులకు కక్కుర్తి పడి ఈ కల్తీ వ్యవహారానికి పాల్పడితే సీరియస్గా తీసుకుంటాం. విచారణ అనంతరం దోషులపై చర్యలు తీసకుంటాం. రాష్ట్రంలో ఎవరైనా కల్తీకి పాల్పడినా, ప్రజలకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తించినా ప్రభుత్వం ఉదాసీనంగా ఉండదు...అత్యంత కఠినంగా వ్యవహరిస్తాం' అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

అసెంబ్లీలోని ఛాంబర్లో సమీక్ష : రాజమహేంద్రవరంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్ ప్రాంతాల్లో పాల వినియోగంతో స్థానికులు అస్వస్థతకు గురవడం, పలువురు మరణించారన్న ఘటన తెలియగానే ఉదయమే ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, వైద్యారోగ్య శాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారులతో సమీక్షించి ఘటనకు గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అందుతున్న వైద్యసాయంపై ఆరా తీశారు. చికిత్స పొందుతున్న వారికి అత్యుత్తమ వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. పాలు వినియోగించిన కుటుంబాల్లోని 75 మంది నుంచి శాంపిల్స్ సేకరించామని, మిగిలిన వారందరి నుంచి కూడా నమూనాలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఫుడ్ సేఫ్టీ, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు తక్షణమే రాజమహేంద్రవరం వెళ్లి పరిస్థితిని పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. ఈ ఘటనపై మరోసారి అసెంబ్లీలోని తన ఛాంబర్లో మంత్రులు, అధికారులతో మధ్యాహ్నం సీఎం చంద్రబాబు సమీక్షించారు.


# ప్రజాసేవకు ప్రతీక ఎర్రన్న

● మహోన్నత నేతకు మనస్ఫూర్తి నివాళి ●ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మంత్రి అచ్చెన్నాయుడు ●ఎర్రన్నాయుడు ఆశయాలు, విలువలు తనకు ఎప్పటికీ మార్గదర్శకం

● శ్రీకాకుళం జిల్లాలో పరిశ్రమలు, యువతకు ఉపాధి, ఆర్థికాభివృద్ధి సాధించడమే ఆయన సంకల్పం

● కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాకుళం జిల్లా ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ప్రజాసేవను ప్రాణంగా భావించిన మహోన్నత నాయకుడు కింజరాపు ఎర్రన్నాయుడు తనకు అన్నయ్యగానే కాదు, మార్గదర్శకుడిగా, జీవితానికి దిక్సూచిగా నిలిచారని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సోమవారం దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా విజయవాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో శ్రీకాకుళం జిల్లా ఎమ్మెల్యేలు, నాయకులతో కలసి ఎర్రన్నాయుడు విగ్రహానికి మంత్రి అచ్చెన్నాయుడు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల కోసం నిస్వార్థంగా పోరాడిన ఆయన అడుగుజాడల్లో నడవడం తనకు గర్వకారణమని, అలాంటి మహానేతకు తమ్ముడిగా పుట్టడం తన జీవితంలో అత్యంత అదృష్టమని భావోద్వేగంతో పేర్కొన్నారు. ఆయన చూపిన ధైర్యం, నిబద్ధత, ప్రజాహితం పట్ల అంకితభావం ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని, ఆయన ఆశయ సాధనకే తన ప్రతి శ్వాస అంకితం చేస్తానని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఎర్రన్నాయుడు నాయకత్వంలో శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి పథంలో దూసుకెళ్లిందన్నారు. గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతులు, సాగునీటి ప్రాజెక్టులు, విద్యా, ఆరోగ్య రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపడంలో ఆయన ప్రత్యేక శైలి ఉండేదని గుర్తుచేశారు. ఢిల్లీలో ఉత్తరాంధ్ర స్వరంగా అభివృద్ధి కోసం ఎర్రన్నాయుడు గళం విప్పారని, రాష్ట్ర ప్రయోజనాల కోసం, ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతానికి న్యాయం జరగాలనే దృఢ సంకల్పంతో ఆయన పోరాడారని చెప్పారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన



సమయంలోనూ ప్రజా సంక్షేమాన్ని ముందుంచుకుని నిర్ణయాలు తీసుకున్న నాయకుడని కొనియాడారు. యువత రాజకీయాల్లోకి వచ్చేందుకు స్ఫూర్తి నిచ్చిన మహానేత ఎర్రన్నాయుడు నాయకత్వం స్ఫూర్తిగా తీసుకుని ఎంతో మంది యువకులు రాజకీయాల్లోకి వచ్చారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రజలకు సేవ చేయాలనే తపన, నిబద్ధత, నిజాయితీ ఆయన వ్యక్తిత్వంలో అంతర్లీనంగా ఉన్నాయని చెప్పారు. ఆయన చూపిన మార్గం ఈ తరానికి ఆదర్శమని అభిప్రాయపడ్డారు. శ్రీకాకుళం ముద్దుబిడ్డగా గల్లీ నుండి ఢిల్లీ వరకు ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. ఆయన రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత శ్రీకాకుళం జిల్లా ఒక కొత్త దిశలో ముందుకెళ్లింది. అభివృద్ధి అంటే ఏమిటో, ప్రజాసేవ అంటే ఏమిటో తన వ్యక్తి అని కొనియాడారు.

## కస్తూర్బా స్కూళ్ళలో జీతాల పెంపుపై కేంద్రంతో సంప్రదింపులు

●ఉగాది నాటికి జాబ్ క్యాలెండర్ విడుదలకు కసరత్తు

● అసెంబ్లీలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి రాష్ట్రంలోని కేజీబీవీల్లో అడ్మిషన్లు దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఉన్నాయని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే కూన రవికుమార్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ... గత రెండేళ్లలో ఫలితాలు బాగా మెరుగుపర్చాం, రాష్ట్రంలో కేజీబీవిలో చేరడానికి విద్యార్థినులు పోటీ పడుతున్నారు. కేజీబీవి ప్రోగ్రామ్ సెంట్రలైజ్డ్ స్పాన్సర్డ్ స్కీమ్. కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తే, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇస్తోంది. జీతాలు పెంచాలన్నా, ఏ ఇతర నిర్ణయం తీసుకోవాలన్నా కేంద్ర, రాష్ట్రాలు కలిసి చేయాల్సివుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే బడ్జెట్ ను పెంచాల్సివుంది. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తున్నాం. దానికి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా స్పందించారు. ఎన్ టీఎస్ ను పెద్దలందరూ కోరారు. దానికి కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోవాల్సి ఉంది. దాదాపు 11 వేల మంది ఈ వ్యవస్థలో పనిచేయడం జరుగుతోంది. ఇది 11 వేల మందికి సంబంధించిన విషయం. కేంద్ర ప్రభుత్వం ఒప్పుకున్న తరువాతే జీతాల పెంపుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. దీనిపై హైకోర్టులో పిటిషన్ ఉంది, దానిపై రివ్యూ చేయడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం పీఏబీ అప్రూవ్ చేసిన తరువాత జీతాలు పెంపుపై మేం బాధ్యత తీసుకుంటాం. ఇప్పటికే ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలోనే ఎక్కువ జీతాలు చెల్లించడం జరుగుతోంది. అయినా నేను ధర్మేంద్ర ప్రధాన్ గారిని కలిసినప్పుడు మాకు బడ్జెట్ పెంచమని కోరడం జరిగింది. మేం తప్పనిసరిగా ఫాలోఅప్ చేస్తాం. డీఎస్సీ గురించి కూడా సభ్యులు ప్రస్తావించారు. గత సంవత్సరంలో 16 వేల మంది ఉపాధ్యాయులను నియమించాం. ఈ ఏడాది ఉగాది నాటికి మెగా జాబ్ కేలండర్ ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. వర్టికల్, హారిజంటల్ రిజర్వేషన్ చేయాల్సివుంది. మళ్లీ జోనల్ రీ నోటిఫికేషన్ ప్రెసిడెన్షియల్ ఆర్డర్ వచ్చింది. రీయూనిఫికేషన్ చేయాల్సిన అవసరముంది. అన్ని డిపార్టుమెంట్లు కలిసికట్టుగా పనిచేస్తున్నాయి. ఉగాది నాటికి మళ్లీ జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం. దాంట్లో ఉపాధ్యాయ పోస్టులు కూడా ఉంటాయని మంత్రి లోకేష్ చెప్పారు.

## ఖైదీలకు క్షమాభిక్షపై ప్రభుత్వం సానుకూలం

రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి జైలులోని ఖైదీలకు క్షమాభిక్ష విషయంలో కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. సోమవారం 8వ రోజు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జైళ్లు, సంస్కరణల చట్టం సవరణపై బిల్లును అసెంబ్లీలో హోంమంత్రి అనిత ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ.. ఖైదీల సంస్కరణల కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కేంద్రం తెచ్చిన చట్టం మేరకు ఇక్కడ కూడా సంస్కరణలు అమలు చేస్తున్నామన్నారు. ఖైదీలు జైలులో ఉండి చదువుకునేలా అవకాశాలను మెరుగుపరుస్తున్నామని చెప్పారు.ఖైదీల్లో పరివర్తన తీసుకురావటం కోసం చట్టంలో మార్పులు తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా ఖైదీల పిల్లల కోసం జైలులో ప్రత్యేకంగా అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఖైదీల నేరచరిత్ర, ప్రవర్తన ఆధారంగా కేటగిరీలుగా విభజిస్తామని పేర్కొన్నారు. ఖైదీలు మారేందుకు, మానసిక పరివర్తన తెచ్చేలా ఓపెన్ ఎయిర్ జైళు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఖైదీలు.. వ్యవసాయంతో పాటు ఇతర వృత్తులు నిర్వహించేలా చర్యలు చేపడతామన్నారు.


## చేనేత రంగానికి మరింత ప్రోత్సాహం

● జీఎస్టీ మినహాయింపుపై పరిశీలన

●రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత




ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రశ్నోత్తరాల సమయంలో చేనేత వస్త్రాలపై జీఎస్టీ మినహాయింపు, నేతన్నల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత సమగ్రంగా స్పందించారు. చీరాల చేనేత క్లస్టర్కు ఎన్.ఆర్.ఎల్.ఎం కింద రూ.4.17 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. ఆప్కో, చేనేత సంఘాలు విక్రయిస్తున్న వస్త్రాలకు జీఎస్టీ మినహాయింపు కల్పించాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని చెప్పారు. చేనేత సంక్షేమానికి త్రిఫ్ట్ పథకం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు నగదు పరపతి పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. త్వరలోనే నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఆప్కో పేరుతో కేంద్రం నుంచి వచ్చిన రూ.120 కోట్లు పక్కదారి పట్టడంతో సంస్థ ఆర్థికంగా దెబ్బతిన్నదని తెలిపారు. ప్రస్తుతం ఆప్కోను గాడిలో పెట్టే దిశగా చర్యలు తీసుకుంటూ, చేనేత సహకార సంఘాల బకాయిలను చెల్లిస్తున్నామని చెప్పారు.యూనివర్సజాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం (ఎన్హెచ్డీపీ)లో భాగంగా ధర్మవరంలో రూ.38.31 కోట్లతో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే పిఠాపురంలో రూ.12 కోట్లు, మంగళగిరిలో రూ.22.35 కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టుల ప్రతిపాదనలు సిద్ధం చేశామని చెప్పారు.రాష్ట్రంలో చిన్న క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం (ఎస్సీడీపీ) కింద రూ.10.44 కోట్లతో పది క్లస్టర్లకు ఆమోదం తెలిపినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆప్కోను గాడిలో పెట్టే దిశగా చర్యలు తీసుకుంటూ, చేనేత సహకార సంఘాల బకాయిలను చెల్లిస్తున్నామని చెప్పారు.యూనివర్సజాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం సహాయక క్లస్టర్లతో పాటు ఇతర క్లస్టర్లకు కూడా ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. ముడి పదార్థాల సరఫరా పథకం, నేత కార్మికులకు ముద్రా పథకం అమలు చేస్తున్నామని వివరించారు.చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఎగ్జిబిషన్లు, చేనేత బజార్లు నిర్వహిస్తున్నామని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం చిన్న సంస్థ అయిన ఆప్కోను కూడా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ఆప్కో పేరుతో కేంద్రం నుంచి వచ్చిన రూ.120 కోట్లు పక్కదారి పట్టడంతో సంస్థ ఆర్థికంగా దెబ్బతిన్నదని తెలిపారు. ప్రస్తుతం ఆప్కోను గాడిలో పెట్టే దిశగా చర్యలు తీసుకుంటూ, చేనేత సహకార సంఘాల బకాయిలను చెల్లిస్తున్నామని చెప్పారు.యూనివర్సల్ హెల్త్ పాలసీ కింద చేనేతల ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. 2014-19 కాలాన్ని చేనేత రంగానికి స్వర్ణయుగంగా అభివర్ణించిన మంత్రి, కూటమి ప్రభుత్వం వచ్చాక మరోసారి చేనేత రంగానికి ప్రాధాన్యం పెరిగిందన్నారు. ప్రభుత్వ చర్యల ఫలితంగా ఆప్కో షోరూమ్లలో అమ్మకాలు పెరిగాయని పేర్కొన్నారు. నేతన్నలకు నైపుణ్యాభివృద్ధి కోసం శిక్షణా కేంద్రాలు నిర్వహిస్తూ, ఎక్కడికక్కడ క్లస్టర్లుకృషి చేస్తోందని మంత్రి ఎస్. సవిత స్పష్టం చేశారు.








# ఆంధ్రప్రదేశ్ శాసనసభా పర్వం

# సామాజిక సమానత్వం కోసమే అహర్నిశలూ కృషి

●బలహీన వర్గాల సంక్షేమానికే మా ప్రాధాన్యత ● అసమానతలు తగ్గించడానికే పీ4 కార్యక్రమం ●ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు గతాని కంటే ఎక్కువ కేటాయింపులు
●స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే బీసీ రిజర్వేషన్లు ● సంక్షేమానికి బడ్జెట్‌లో కేటాయింపులపై శాసన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి సామాజిక సమానత్వం కోసమే కూటమి ప్రభుత్వం అహర్నిశలూ కృషి చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజల్లో ఆర్థిక అసమానతలు తగ్గించి జనాభా దామాషా ప్రకారం బలహీన వర్గాలు అన్నిటా ప్రాతినిధ్యం వహించేలా సామాజిక సాధికారత సాధించేలా ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. బడ్జెట్లో సంక్షేమ శాఖల కేటాయింపుల పై శాసన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్సు సూపర్ హిట్ చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదని అన్నారు. వీటితో పాటు అన్ని వర్గాలకూ మరింత అదనంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. ఆటో డ్రైవర్ల సేవలో, మత్స్యకారుల సేవలో పథకాలతో పాటు చేనేత కార్మికులకు కూడా ఉచిత విద్యుత్ లాంటి సంక్షేమాన్ని అందించి న్యాయం చేస్తున్నామని అన్నారు.బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కేటాయింపులు పెంచాం 'చౌక దుకాణాల ద్వారా వినియోగదారులకు మరింత సమర్థంగా సరకులు అందించేందుకు ప్రణాళిక చేయటంతో పాటు సక్రమంగా చేరవేసేందుకు టెక్నాలజీని వినియోగిస్తున్నాం. సంక్షేమ పథకాలను సాంకేతికత సాయంతో అనుకున్న సమయానికే చేరేలా చేస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా రూ.3.32 లక్షల కోట్లతో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టాం. ఈ బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కేటాయింపులు గతం కంటే పెంచాం. కేటాయించిన మొత్తాలను ఆ వర్గాలకే ఖర్చు చేసేలా చిత్తశుద్ధితో పనిచేస్తాం. సంక్షేమ కార్యక్రమాల ఇవ్వడంతో పాటు ప్రతి వర్గాన్ని బలోపేతం చేసేందుకు బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. ప్రజల ఆదాయాలను పెంచి జీవనప్రమాణాలు మెరుగుపరుస్తాం. స్వర్ణాంధ్ర 2047 విజన్ నిర్దేశించుకున్నాం. ప్రస్తుతం రూ.3 లక్షలు ఉన్న తలసరి ఆదాయాన్ని 2047 నాటికి రూ.54 లక్షలకు పెంచే నిర్దిష్టమైన లక్ష్యంతో ముందుకెళుతున్నాం' అని ముఖ్యమంత్రి అన్నారు.దృష్టంతా భావితరాలపైనే 'మా దృష్టి అంతా భావి తరంపైనే పెట్టాం. అంగన్వాడీ కేంద్రాల నుంచి ప్రాథమిక పాఠశాల వరకూ బలోపేతం చేశాం. రెసిడెన్షియల్ స్కూళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి విద్యను అందిస్తున్నాం. పౌష్టికాహారంతో పాటు మెరుగైన ఆరోగ్యాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్నాం. రాష్ట్రాన్ని పునర్నిర్మించి అభివృద్ధి చేసి ఆదాయం పెంచడంతో పాటు సుపరిపాలన అందిస్తామని ఎన్నికల ముందు ప్రజలకు చెప్పాం. నాడు చెప్పినట్లు గానే నేడు ముందుకెళుతున్నాం. పీపీపీ ద్వారా గతంలో సంపద సృష్టికి ముందుకెళ్లాం. పీపీపీ విధానంలో రోడ్లు, విమానాశ్రయాల నిర్మాణం, మౌలిక వసతులు కల్పన జరిగింది. వీటితో సంపద పెరిగి, మెరుగైన వసతులు ఏర్పడినా అసమానతలు తగ్గలేదు. ఆర్థిక తారతమ్యాలు తగ్గించేందుకు పీ4 విధానాన్ని తీసుకొచ్చాం. 10 లక్షల బంగారు కుటుంబాలను 1 లక్ష మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. ఏ కార్యక్రమంలోనైనా ఫలితాలు వెంటనే రావు. అసమానతలు తగ్గించేందుకు పీ4 మించి కార్యక్రమం మరొకటి ఉండదు. కొందరికి ఉద్యోగాలు ఉండవు. ఇంకొన్ని వర్గాలు కూలీ పని చేస్తే తప్ప పూట గడవదు. అలాంటి వారిని ఆదుకుని పైకి తీసుకురావాల్సి ఉంది. 2047కు భారత్ అగ్ర దేశంగా తయారవుతుంది. వికసిత్ భారత్గా తయారయ్యేనాటికి అసమానతలు ఉండటం మంచిది కాదు. ఇది కేవలం పబ్లిక్ పాలసీల వల్లే సాధ్యం అవుతుంది. చట్టసభల్లో ఉన్న మనమందరం కృత నిశ్చయంతో పని చేస్తే ఇది కష్టం కాదు' అని సీఎం చంద్రబాబు అన్నారు.

స్థానిక సంస్థల కంటే ముందే బీసీలకు రిజర్వేషన్లు : శాసన సభలో ఉన్న మనపై ఎంతో నమ్మకం ఉంచి ప్రజలు ఓట్లు వేశారు. 94 శాతం స్ట్రైక్ రైట్తో ఎన్డీఏకు సీట్లు ఇచ్చారు. ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టు కోవాలి. బీసీలకు ఉన్న 34 శాతం రిజర్వేషన్లను గత ప్రభుత్వం 24 శాతానికి తగ్గించింది. గత ప్రభుత్వం తగ్గించిన రిజర్వేషన్లు మళ్లీ 34కు పెంచేందుకు వన్ మెన్ కమిటీ వేశాం. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే రిజర్వేషన్లు పెంచి అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నం చేస్తోంది. బీసీ రక్షణ చట్టం ఏర్పాటుకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశాం. అదే విధంగా బీసీల్లో ఉన్న కొందరు ఎస్సీ, ఎస్టీల్లో చేర్చాలని కోరుతున్నారు...వీటిపై ఇప్పటికే చేసిన బిల్లులను కేంద్రానికి కూడా పంపాం. వాటిని ఫాలోఅప్ చేస్తున్నాం' అని చంద్రబాబు అన్నారు.

జీఓ నంబర్3పై త్వరలోనే ఓ నిర్ణయానికి వస్తాం

నేను ముఖ్యమంత్రి అయ్యాక మొదటిసారి 1996-1997లో ఎస్సీ వర్గీకరణ చేశాం. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు దాన్ని కాపాడ లేకపోయాయి. ఇప్పుడు మళ్లీ వర్గీకరణ చేసి ఎస్సీల్లో కూడా సామాజిక న్యాయం చేసిన ఘనత మాది. గిరిజనుల కోసం తీసుకొచ్చిన జీవో నెంబర్ 3ని కూడా గత పాలకులు కాపాడలేకపోయారు. దీంతో ఆ జీఓ నంబర్ 3ను సుప్రీం కోర్టు కొట్టేసింది. ఆచరణతో పాటు అందరికీ ఆమోద యోగ్యంగా జీఓ నంబర్ 3 ఉండాలి. అందుకే సమావేశాలు ఏర్పాటు చేసి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నాం. త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటాం. మైనారిటీలకు రక్షణ కల్పించడంతో పాటు మౌజన్, ఇమామ్లకు గౌరవ వేతనం అందిస్తున్నాం. ఆడబిడ్డలను అన్ని విధాలా ఆదుకుంటున్నాం.సంక్షేమ పథకాలను సాంకేతికత సాయంతో అనుకున్న సమయానికే చేరేలా చేస్తున్నాం. వీటితో సంపద పెరిగి, మెరుగైన వసతులు ఏర్పడినా అసమానతలు తగ్గలేదు. ఆర్థిక తారతమ్యాలు తగ్గించేందుకు పీ4 విధానాన్ని తీసుకొచ్చాం. 10 లక్షల బంగారు కుటుంబాలను 1 లక్ష మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. ఏ కార్యక్రమంలోనైనా ఫలితాలు వెంటనే రావు. అసమానతలు తగ్గించేందుకు పీ4 మించి కార్యక్రమం మరొకటి ఉండదు. కొందరికి ఉద్యోగాలు ఉండవు. ఇంకొన్ని వర్గాలు కూలీ పని చేస్తే తప్ప పూట గడవదు. అలాంటి వారిని ఆదుకుని పైకి తీసుకురావాల్సి ఉంది. 2047కు భారత్ అగ్ర దేశంగా తయారవుతుంది. వికసిత్ భారత్గా తయారయ్యేనాటికి అసమానతలు ఉండటం మంచిది కాదు. ఆర్థిక ఇబ్బందులున్నా రూ.3.32 లక్షల కోట్లతో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టాం. ఈ బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కేటాయింపులు గతం కంటే పెంచాం. కేటాయించిన మొత్తాలను ఆ వర్గాలకే ఖర్చు చేసేలా చిత్తశుద్ధితో పనిచేస్తాం. సంక్షేమ కార్యక్రమాల ఇవ్వడంతో పాటు ప్రతి వర్గాన్ని బలోపేతం చేసేందుకు బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. ప్రజల ఆదాయాలను పెంచి జీవనప్రమాణాలు మెరుగుపరుస్తాం. స్వర్ణాంధ్ర 2047 విజన్ నిర్దేశించుకున్నాం. ప్రస్తుతం రూ.3 లక్షలు ఉన్న తలసరి ఆదాయాన్ని 2047 నాటికి రూ.54 లక్షలకు పెంచే నిర్దిష్టమైన లక్ష్యంతో ముందుకెళుతున్నాం' అని ముఖ్యమంత్రి అన్నారు.దృష్టంతా భావితరాలపైనే 'మా దృష్టి అంతా భావి తరంపైనే పెట్టాం. అంగన్వాడీ కేంద్రాల నుంచి ప్రాథమిక పాఠశాల ఆస్తి హక్కు, బాగా చదివించడం ఎన్టీఆర్తో మొదలయ్యాయి. మహిళలు సాధికారత సాధిస్తే కుటుంబమే కాకుండా సమాజం కూడా సాధికారత సాధిస్తుంది. అగ్రవర్ణాల్లో పుట్టడమే మేం చేసిన పాపమా అని ఆ వర్గంలోని పేదలు బాధపడుతున్నారు. వారిని కూడా ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుంది. పేదలు ఎక్కడున్నా మా ప్రభుత్వం ఆదుకుంటుంది. త్వరలోనే కుటుంబాన్ని యూనిట్గా తీసుకుని ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు తీసుకొస్తాం. సంజీవని ద్వారా పేదలకు ఆర్థిక వెసులుబాటు కలిగి ఇబ్బందులు తగ్గుతాయి. అన్ని శాఖలకు విజ్ఞప్తి చేస్తున్నా...మీ విభాగాల్లో మంచిగా పని చేసి బలహీనవర్గాలను బలోపేతం చేయాలి. ఇది బలహీన వర్గాల ప్రభుత్వం...బలహీన వర్గాలను ఆదుకుంటాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు.

## సోషల్ మీడియాపై అసెంబ్లీలో చర్చ

● ఇతర రాష్ట్రాలు, దేశాల్లో ఉన్న చట్టాలను పరిశీలిస్తున్నాం
● 20 నెలల్లో 1384 కేసులు నమోదు..
● రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాల నియంత్రణపై అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష అడిగిన ప్రశ్నకు హోంమంత్రి అనిత సమాధానం ఇచ్చారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాల కట్టడికి మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఇప్పటివరకు ఉపసంఘం రెండుసార్లు సమావేశమై వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు వెల్లడించారు. తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్న చర్యలను సమీక్షించినట్లు చెప్పారు. మన రాష్ట్రంలో ఎలాంటి చర్యలు తీసుకుంటే సమర్థవంతంగా ఉంటాయన్న అంశంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. విద్వేషపూరిత, అసభ్య పోస్టుల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు.రాష్ట్రంలో ఇప్పటివరకు సోషల్ మీడియా పోస్టులపై 1,384 కేసులు నమోదు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఇందులో 1,067 మందిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.తప్పుడు ప్రచారాల కట్టడికి కొత్త చట్టం తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. అలాగే పాఠశాల విద్యార్థులు సోషల్ మీడియా వినియోగించకుండా చట్టం తీసుకురావాలనే ఆలోచనలో ఉన్నట్లు హోంమంత్రి అనిత తెలిపారు.

## హైందవ సంస్కృతి మూలాలు ధ్వంసంచేసే కుట్రపై దర్యాప్తు చేయాలి

● నేడు రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్‌లలో బీజేపీ ఫిర్యాదులు ● ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో 2019-2024 కాలంలో హిందు మూలాలను నాశనం చేసే కుట్ర జరిగినది. గత ప్రభుత్వంలో హిందు మూలాలను నాశనం చేసే కుట్ర పై దర్యాప్తు చేయాలని ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ డిమాండ్ చేశారు.భారతీయ జనతా పార్టీ నాయకత్వం "జనతా వారధి" కార్యక్రమంలో భాగంగా చేస్తున్న పర్యటనలలో భాగంగా ప్రజల నుంచి వస్తున్న ప్రముఖ డిమాండ్ ను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి జిల్లా కలెక్టర్ ద్వారా తెలియచేస్తున్నామని మాధవ్ స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ కెమికల్ నెయ్యి లడ్డు విషయంలో మరియు శాసనమండలి లో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపఠంతో స్వామి వారికీ చేసిన అవమానం పై ప్రజలలో ఆందోళన కనపడింది. క్రిస్టియన్ మతస్తులు గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తిరుమల దర్శనానికి వెళ్ళినపుడు తిరుమల డెక్లరేషన్ పై సంతకం చేయటానికి నిరాకరించారు. శ్రీ వెంకటేశ్వరస్వామి పై విశ్వాసం, టీటీడీ నిబంధనలు పాటిస్తానని ప్రకటిస్తూ అన్యమతస్తులు డెక్లరేషన్ పై సంతకం చేయడం అనేది తిరుమల నియమనిబంధనలో భాగం కానీ జగన్ మోహన్ రెడ్డి ఆ డిక్లరేషన్ ఇవ్వటానికి నిరాకరించడం ద్వారా తనకు కలియుగదైవం వెంకటేశ్వర స్వామి పై విశ్వాసం లేదని చెప్పారు. ఈ ఆలోచనల మూలంగా తిరుమల లడ్డు లో వినియోగించే నెయ్యి ని ఒక వ్యాపార దృక్పథం చూస్తూ అందులో అవినీతి చేయాలనే ఆలోచనతో నెయ్యలేని పూర్తిగా కెమికల్ తో కూడిన పదార్థాలను వినియోగించి వెంకటేశ్వర స్వామి లడ్డుని అపవిత్రం చేశారు దీని ద్వారా కోటానుకోట్ల రూపాయలు చేతులు మారాయి ప్రపంచమంతా భక్తులు కలిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదం పై ప్రజలు ప్రజలు విశ్వాసాలు ఆందోళన కలిగింది. తదుపరి రాజకీయ ఆలోచనలతో సమాజంలో విభజన తీసుకొచ్చే కుట్రతో శాసనమండలిలో వైసీపీ సభ్యులు శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని చెప్పులను ధరించి ప్రదర్శన చేస్తూ తదంతరం ఆ పవిత్రమైన చిత్రపటాలను సభలోని విసిరివేసి వెళ్లిపోయారు. ఇది అత్యంత బాధాకరం. యావత్ హిందూ సమాజాన్ని ఈ సంఘటన ద్వారా అవమానించారు.

2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో హిందు మూలాల పై దాడులు జరిగాయి 2020 అంతర్వేది రథం దగ్ధం నుంచి 2020 నెల్లూరులో కొండబిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి రథం ధ్వంసం , 2024 సెప్టెంబర్ లో అనంతపురం రామాలయం రధాన్ని దగ్ధం, 2020 జనవరిలో పిఠాపురం లో పేరుగాంచిన ఆలయాల్లో దేవతామూర్తుల విగ్రహాలను ధ్వంసం 2020 సెప్టెంబర్ లో చిత్తూరులో నంది విగ్రహ ధ్వంసం, 2021 లో రాజమండ్రిలో సుబ్రహ్మణ్య స్వామి విగ్రహం చేతులు ధ్వంసం, 2021 లో విజయనగరం జిల్లా నెల్లిమర్లలో రామతీర్థం పుణ్యక్షేత్రం శ్రీరాముని విగ్రహ శిరస్సు విధ్వంసం వరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 300 సంఘటనలు జరిగాయి. 2020లో అత్యధిక సంఘటనలు జరిగాయి ఒక కుట్ర ఒక ఆలోచనతో అప్పటి ప్రభుత్వ సహకారంతో ఈ సంఘటనలు జరిగాయని అర్థమవుతుంది. నామమాత్రపు చర్యలు విచారణలతో నిజాలను కనుమరుగు చేశారు.జగన్మోహన్ రెడ్డి ఉద్దేశపూర్వకంగా హిందూ సమాజాన్ని హిందూ విశ్వాసాలను ఆలయాలను రథాలను



దేవత మూర్తులను నాశనం చేయాలని చేసిన కుట్ర పై సమగ్ర దర్యాప్తు చేయాలని భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. జరిగిన దాడుల పై హిందు సంస్కృతి మూలాలపై చేస్తున్న దాడులు వైసీపీ ప్రవర్తన పై ప్రత్యేక దర్యాప్తు చేయాలని ప్రజల ప్రజాస్వామ్యం ప్రభుత్వ పాలన పై విశ్వాసం కలిగించాలని జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తున్నది.

## బీహార్‌లో ఐజీ సునీల్ నాయక్ అరెస్ట్

●రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసులో నోటీసులు జారీ
●వాటిపై కనీసం స్పందించని సునీల్ నాయక్
●అరెస్టు అనంతరం పట్నా కోర్టులో హాజరు పరచిన ఏపీ పోలీసులు ● ట్రాన్సిట్ వారెంట్‌తో అమరావతికి తరలింపు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి బీహార్ సీనియర్ ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ను ఏపీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పాట్నాలోని నివాసంలో సునీల్ను పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరిచారు. అనంతరం ట్రాన్సిట్ వారెంట్పై గుంటూరుకు తీసుకు రానున్నారు. రఘురామపై కస్టోడియల్ టార్చర్ కేసులో సునీల్ నాయక్కూడా ఉన్నారు. ఆయనకు గతంలో పోలీసులు నోటీసులు జారీ చేశారు.. విచారణకు రావాలని పిలిచారు. ఆయన నోటీసులుపై స్పందించకపోవడంతో అదుపులోకి తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణరాజు 2019-2024 మధ్య నరసాపురం ఎంపీగా ఉన్న సమయంలో కస్టోడియల్ టార్చర్ కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసు మరో కీలక మలుపు తిరిగింది.. ఈ కేసులో ఏపీ పోలీసులు బీహార్ క్యాడర్కు చెందిన ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ను అదుపులోకి తీసుకున్నారు. రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసులో సునీల్ నాయక్ నిందితుడిగా ఉండటంతో ఏపీ పోలీసులు బీహార్ వెళ్లారు.. పాట్నాలో ఆయన్ను అదుపులోకి తీసుకుని.. కోర్టులో హాజరుపరిచి ట్రాన్సిట్ వారెంట్ కోరారు. కోర్టు అనుమతితో ట్రాన్సిట్ వారెంట్పై రాష్ట్రానికి తీసుకొస్తున్నారు. రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసులో విచారణకు హాజరు కావాలని ఏపీ పోలీసులు సునీల్ నాయక్కు నోటీసులు జారీ చేశారు. ఆయన నోటీసులకు స్పందించకపోవడంతో పోలీసులు బీహార్ వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. సునీల్ నాయక్ ప్రస్తుతం బీహార్లో ఐజీగా ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో నరసాపురం ఎంపీగా ఉన్న రఘురామకృష్ణ రాజుపై రాజద్రోహం కేసు నమోదైంది. ఆయన్ను హైదరాబాద్లో అరెస్ట్ చేసిన ఏపీ సీఐడీ పోలీసులు గుంటూరు తీసుకొచ్చారు. ఆయన్ను కస్టడీలోకి తీసుకోగా.. ఆ సమయంలో తనను చిత్రహింసలకు గురిచేశారని రఘురామ ఆరోపించారు. తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని.. కాళ్లపై దారుణంగా కొట్టారన్నారు. ఈ కస్టోడియల్ టార్చర్ అంశంపై గత ప్రభుత్వ హయాంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రఘురామ మరోసారి ఫిర్యాదు చేశారు. అయితే ఈ కేసులో సునీల్ నాయక్ పాత్ర కూడా ఉందని ఫిర్యాదు చేశారు. రఘురామ కస్టోడియల్ టార్చర్పై గుంటూరు నగరంపాలెం పోలీసుస్టేషన్లో కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఆ ఘటన జరిగిన సమయంలో సునీల్ నాయక్ ఏపీ సీఐడీ డీఐజీగా పనిచేశారు. అయితే సునీల్ నాయక్ గత ప్రభుత్వ హయాంలో బీహార్ కేడర్ నుంచి డిప్యుటేషన్పై తీసుకొచ్చి ఏపీ సీఐడీ డీఐజీగా నియమించారు. ఆయన మళ్లీ బీహార్ కేడర్కు వెళ్లిపోగా.. ఏపీ పోలీసులు రఘురామ కేసులో అరెస్ట్ చేశారు. ఐజీ స్థాయి అధికారిని ఏపీ పోలీసులు అరెస్ట్ చేయడం చర్చనీయాంశమైంది.




## ఇ - శ్రమ్ పోర్టల్‌లో 88.16 లక్షల కార్మికులు

●ఏపీ భవన నిర్మాణ సంక్షేమ మండలిలో 18.24 లక్షల మంది ●అసంఘటిత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
●1214 20 మెమోతో కార్మికుల వెన్ను విరిచిన జగన్ రెడ్డి ●గత వైసీపీ ప్రభుత్వంలో కేవలం 2 లక్షల మందే కార్మికులుగా నమోదు
● కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

ఏపీ స్టేట్ బ్యూరో,అమరావతి అసంఘటిత కార్మికుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు. అసంఘటిత కార్మిక రంగానికి సంబంధించి ఎమ్మెల్యే డా.వాల్మీకి పార్థ సారథి అడిగిన ప్రశ్నకు మంత్రి సుభాష్ సోమవారం అసెంబ్లీలో సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ., ఇ - శ్రమ్ పోర్టల్ లో మొత్తం 88,16,453 మంది అసంఘటిత కార్మికులు తమ సమాచారాన్ని నమోదు చేసుకున్నారని వివరించారు. ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి పోర్టల్ లో 18,24,221 మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారని చెప్పారు. వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్మికుల నమోదును వేగవంతం చేస్తున్నామన్నారు. కార్మికుల ఆర్థిక భద్రత, సామాజిక రక్షణ కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అసంఘటిత కార్మికులకు ఉచిత వైద్య సేవలతో పాటు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని కార్మిక శాఖ మంత్రి సుభాష్ స్పష్టం చేశారు. ప్రసూతి సహాయం కోసం రూ.20,000., వివాహ కానుక కింద రూ.40,000., సాధారణ మరణం సంభవిస్తే రూ.60,000., సహాయం చేయడంతో పాటు అంత్యక్రియల ఖర్చులకు తక్షణమే రూ.20,000., ఆర్థిక సహాయం చేస్తున్నామని మంత్రి వివరించారు. అదే విధంగా 1వ తరగతి నుంచి 12వ తరగతి చదివే నిర్మాణ కార్మికుల పిల్లలకు స్కాలర్ షిప్ పథకం కూడా అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు.రాష్ట్ర విభజన జరిగిన తరువాత 2014-19 మధ్య ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం కాలంలో 8 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులుగా నమోదు చేయించుకున్నారని మంత్రి సుభాష్ అసెంబ్లీలో వెల్లడించారు. ఆ తరువాత అధికారం చేపట్టిన జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని వైసీపీ ప్రభుత్వంలో కేవలం రెండు లక్షల మంది మాత్రమే కార్మికులుగా తమ పేర్లను నమోదు చేసుకున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో కార్మికుల డూప్లికేటింగ్ జరుగుతుందంటూ 1214ల20 మెమో తీసుకు వచ్చిన జగన్, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలన్నింటినీ నిలుపుదల చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత జగన్ ప్రభుత్వం సరైన ఇసుక విధానం తీసుకు రాకుండా, ఇసుక అందుబాటులో ఉంచకుండా నిర్మాణ రంగం కుదేలవ్వడానికి కారణమయ్యారని మంత్రి విమర్శించారు. ఇటువంటి అనేక చర్యలతో కార్మికుల వెన్ను విరిచారని మంత్రి సుభాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్మికులు కనబడకుండా పరదాలు కట్టించుకు తిరిగిన జగన్ రెడ్డికి ప్రజలే సరైన బుద్ధి చెప్పారని మంత్రి సుభాష్ తెలిపారు. కార్మికుల బాధలు, ఆవేదనలు ఫలితంగానే వైసీపీ 11 సీట్లకు మాత్రమే పరిమితం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత సీఎం చంద్రబాబు నిరంతరం ప్రజల్లో ఉంటూ సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ ను దేశానికే రోల్ మోడల్ గా నిలిపారని చెప్పారు. కార్మికులకు నైపుణ్య శిక్షణ ఇస్తూ వారిని విదేశాల్లోనూ ఉద్యోగాలు చేసే అవకాశం కల్పించి, వారి జీవన ప్రమాణాలు పెంచిన దార్శినికుడు చంద్రబాబు అని కొనియాడారు. భవన, ఇతర నిర్మాణ కార్మికుల నైపుణ్యాలను పెంపొందించి వారి ఉపాధి అవకాశాలను మెరుగు పరచడమే లక్ష్యంగా కార్మిక సంక్షేమ మండలి ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుందని మంత్రి సుభాష్ వెల్లడించారు. అదే విధంగా ప్రభుత్వ, ప్రైవేటు భవనాలతో సంబంధం లేకుండా భవన నిర్మాణ కార్మికులు వివిధ పనుల్లో నిమగ్నమై ఉండటంతో పూర్తి స్థాయి సమాచారాన్ని సేకరిస్తున్నామని చెప్పారు. అసంఘటిత కార్మికుల సంక్షేమంతో పాటు వారి కుటుంబాల భద్రతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సుభాష్ అసెంబ్లీలో స్పష్టం చేశారు.

## దుర్గగుడి సిబ్బంది పద్ధతి మార్చుకోవాలి

● భక్తుల పట్ల సిబ్బంది, కాంట్రాక్టర్ల అనుచిత ప్రవర్తన సరికాదు ● మౌలిక వసతులు లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు
● సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బంది భక్తులతో మర్యాదగా వ్యవహరించాలి
● అమ్మవారి ప్రసాదాల నాణ్యత మరింత పెంపొందించాలి
●విజయవాడ దుర్గగుడి ఈవో శీనా నాయక్



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి వచ్చే భక్తుల పట్ల క్షేత్రస్థాయి సిబ్బంది, కాంట్రాక్టర్ల అనుచిత ప్రవర్తన వల్ల ఆలయ ప్రతిష్ఠ మసకబారుతోందని ఈవో శీనా నాయక్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఆయన ఆలయ సిబ్బంది, సెక్యూరిటీ, వివిధ సేవల కాంట్రాక్టర్లతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, భక్తులతో సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బంది, వివిధ సేవల కాంట్రాక్టర్లు ప్రవర్తన వలన దేవస్థానంకు అపకీర్తి కలుగుతుందని,దేవస్థానం తరపున భక్తులకు అత్యుత్తమ దర్శనం, రుచికరమైన ప్రసాదం, క్యూ లైన్లలో మౌలిక వసతులు కల్పించడానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా భక్తులు సంతృప్తికి వివిధ సేవల కాంట్రాక్టర్లు గండి కొడుతున్నారని ఈవో తెలిపారు. దేవస్థానం కల్పిస్తున్న ఈ గొప్ప వసతులన్నింటినీ కొబ్బరికాయ కొట్టే చోట రుసుము వసూలు, క్లోక్ రూమ్ వద్ద, చెప్పుల స్టాండ్ వద్ద అదనపు రుసుము వసూళ్లు, పార్కింగ్ కాంట్రాక్టర్ల దురుసు ప్రవర్తన వలన నీరుగారుస్తోందని ఈవో పేర్కొన్నారు. "ఒక భక్తుడు దర్శనం ముగించుకుని సంతోషంగా బయటకు వచ్చినా.. చెప్పుల స్టాండ్ వద్దో, పార్కింగ్ వద్దో లేదా లగేజ్ కౌంటర్ వద్దో అక్కడి సిబ్బంది దురుసుగా మాట్లాడితే, ఆ భక్తుడు మొత్తం దేవస్థానంపైనే అసంతృప్తి పెంచుకుంటాడు" అని శీనా నాయక్ వివరించారు.దేవస్థానం ఎంత కష్టపడి భక్తుల కోసం ఏర్పాట్లు చేసినా, కొందరు కాంట్రాక్టర్ల ప్రవర్తన వల్ల 'దుర్గగుడిలో భక్తులకు గౌరవం లేదు' అనే చెడ్డ పేరు వస్తోందని, ఇది ఆలయ బ్రాండ్ ఇమేజ్ను తీవ్రంగా దెబ్బతీస్తోందని ఆయన వివరించారు.భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు మరియు వారి అసంతృప్తి ఆర్ టి జీ ఎస్ ద్వారా నేరుగా ప్రభుత్వం దృష్టికి వెళ్తోందని, దీనివల్ల రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల ర్యాంకింగ్లో ఇంద్రకీలాద్రి వెనుకబడిపోతోందని ఆయన గణాంకాలతో సహా వివరించారు.భక్తులు రద్దీ సమయంలో భక్తులు ఒత్తిడిలో ఉంటారు, వారిని గద్దించడం లేదా విసుక్కోవడం వంటివి చేయకూడదని, సెక్యూరిటీ, శానిటేషన్, ఆలయ సిబ్బంది కాంట్రాక్టర్లు తమను తాము యజమానులుగా భావించకుండా, అమ్మవారి సేవకులుగా భావించి భక్తులకు సహకరించాలని ఈవో సూచించారు.

భక్తులతో అమర్యాదిగా ప్రవర్తించే కాంట్రాక్టర్లపై చర్యలు

భక్తుల పట్ల ప్రవర్తన లో మార్పు రాకపోతే ఉపేక్షించేది లేదు...అని ఈవో స్పష్టం చేస్తూ, భక్తుల పట్ల అమర్యాదగా ప్రవర్తించే కాంట్రాక్టర్ల లైసెన్సును రద్దు చేయడంతో పాటు, వారి డిపాజిట్ మొత్తాన్ని పెనాల్టీగా జప్తు చేయాలని ఆదేశించారు.

## చట్టసభల సమయం సద్వినియోగం

● పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జనసేన శాసనసభలో సమావేశం ● రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి క్షేత్ర స్థాయి ప్రజా సమస్యలను మరింత బలంగా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేలా జనసేన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పనిచేయాలని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. శాసనసభ, మండలిలో జరుగుతున్న తీరు, పార్టీ ప్రజాప్రతినిధులు అడుగుతున్న ప్రశ్నలు, పాల్గొంటున్న చర్చలు, చట్టసభల్లో అనుసరించబోయే వ్యూహం గురించి సోమవారం అసెంబ్లీలోని జనసేన పార్టీ శాసనసభా పక్ష కార్యాలయంలో మనోహర్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో భేటీ అయ్యారు. సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని, ప్రసార మాధ్యమాల్లో మాట్లాడే సమయంలో పూర్తి పరిజ్ఞానంతో మాట్లాడాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రతి ఒక్కరికీ తెలియజేస్తూనే... వైసీపీ కులాల మధ్య పెడుతున్న చిచ్చుల కుట్రలను ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. విలువైన చట్టసభల సమయాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా ముందస్తు ప్రణాళికతో సభకు రావాలని చెప్పారు. ప్రజా సమస్యలను, ప్రాధాన్యత క్రమంలో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి, పరిష్కరించేలా చొరవ తీసుకోవాలన్నారు.




suryaeditpage@gmail.com

## ప్రధాని మోడీ దౌత్య ముద్ర

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డా సిల్వాతో జరిపిన కీలక చర్చలు, రానున్న ఫిబ్రవరి 25న ఆయన చేపట్టబోయే చారిత్రాత్మక ఇజ్రాయెల్ పర్యటన భారతదేశ విదేశాంగ విధానంలో అత్యంత కీలకమైన మైలురాళ్లుగా నిలవనున్నాయి. న్యూఢిల్లీలో జరిగిన ఉన్నత స్థాయి భేటీలో ప్రధాని మోదీ, బ్రెజిల్ అధ్యక్షుడు లూలా తమ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసుకున్నారు. ఇరు దేశాల మధ్య పరస్పర నమ్మకం, సహకారం ప్రాతిపదికన రాబోయే ఐదేళ్లలో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ఇరవై బిలియన్ డాలర్ల పైచిలుకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ముఖ్యంగా కృత్రిమ మేధ ప్రభావంపై జరిగిన సదస్సులో లూలా పాల్గొనడం, నైతికమైన, సమగ్రమైన సాంకేతిక అభివృద్ధి కోసం భారత్‌తో కలిసి పనిచేయాలని నిర్ణయించుకోవడం గమనార్హం. ఈ భేటీలో కుదిరిన అత్యంత ప్రధానమైన ఒప్పందం అరుదైన ఖనిజాలకు సంబంధించింది. ఎలక్ట్రిక్ వాహనాలు, సౌర ఫలకాల తయారీకి అవసరమైన ముడి పదార్థాల సరఫరా వ్యవస్థను బలోపేతం చేసుకోవడం ద్వారా ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని ఇరు దేశాలు తీర్మానించాయి. బ్రెజిల్‌తో కుదిరిన ఈ ఒప్పందాలు భారతదేశ ఇంధన భద్రతకు, పారిశ్రామిక వృద్ధికి కొత్త ఊపిరి పోయనున్నాయి. లిథియం, సెమీకండక్టర్ల రంగంలో సహకారంతో పాటు ఆర్థిక సహకారం, సుస్థిర అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యకలాపక దళాలను ఏర్పాటు చేయడానికి ఇరు దేశాలు అంగీకరించాయి. గ్లోబల్ సౌత్ దేశాల ఐక్యతను చాటుతూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణల కోసం భారత్, బ్రెజిల్ గట్టిగా గళం ఎత్తాయి. రక్షణ ఉత్పాదకత, వ్యవసాయ రంగాల్లో కూడా భాగస్వామ్యాన్ని పెంచుకుంటూ అంతర్జాతీయ వేదికపై తమ ప్రభావాన్ని చాటుకున్నాయి. జూలై 2025లో ప్రధాని మోదీ బ్రెజిల్ పర్యటనలో ఆ దేశ అత్యున్నత పురస్కారాన్ని అందుకోవడం ద్వారా మొదలైన ఈ స్నేహ బంధం, అధ్యక్షుడు లూలా తాజా పర్యటనతో మరింత గాఢమైంది.

మరోవైపు ఫిబ్రవరి 25న ప్రధాని మోదీ చేపట్టబోయే ఇజ్రాయెల్ పర్యటనపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. తొమ్మిదేళ్ల విరామం తర్వాత జరుగుతున్న ఈ రెండో పర్యటనను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఒక చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించారు. నమ్మకం, ఆవిష్కరణలు, శాంతి పట్ల నిబద్ధత ప్రాతిపదికన భారత్, ఇజ్రాయెల్ బంధం కొత్త శిఖరాలకు చేరుకోనుంది. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగించనున్నారు. రక్షణ, సైబర్ భద్రత, అంతరిక్ష పరిశోధన రంగాల్లో ఇరు దేశాలు తమ వ్యూహాత్మక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోనున్నాయి. ముఖ్యంగా క్షిపణి నిరోధక వ్యవస్థలు, అత్యాధునిక రక్షణ సాంకేతిక పరిజ్ఞాన మార్పిడిపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో ఇరు దేశాలు ఏకతాటిపై నిలబడాలని ఇప్పటికే సంకల్పించాయి. ఈ పర్యటన సందర్భంగా ఇరు దేశాల నేతలు ఇండియా–మిడిల్ ఈస్ట్–యూరోప్ ఎకనామిక్ కారిడార్ పురోగతిపై కూడా చర్చించనున్నారు. ఇది ప్రాంతీయ వాణిజ్యం, కనెక్టివిటీకి ఎంతో కీలకం కానుంది. జెరూసలేంలో జరిగే ఆవిష్కరణల సదస్సులో పాల్గొనడం, యాద్ వాషెమ్ సందర్శించడం వంటి కార్యక్రమాలు ప్రధాని పర్యటనలో భాగంగా ఉన్నాయి. బ్రెజిల్ నుండి వనరులు, ఇజ్రాయెల్ నుండి సాంకేతికతను పొందుతూ భారత్ తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకుంటోంది. అటు అభివృద్ధి చెందుతున్న దేశాలతోనూ, ఇటు అగ్రశ్రేణి సాంకేతిక దేశాలతోనూ సమతుల్యమైన సంబంధాలను కొనసాగిస్తూ భారత్ ఒక గ్లోబల్ పవర్‌గా ఎదుగుతోంది. ప్రధాని మోదీ చేపట్టిన ఈ దౌత్యపరమైన ముందడుగులు దేశ రక్షణ, ఆర్థిక వ్యవస్థను సరికొత్త దిశలో నడిపించనున్నాయి.

ఈ ద్వైపాక్షిక సంబంధాల విస్తరణ కేవలం ప్రభుత్వాల మధ్య ఒప్పందాలకే పరిమితం కాకుండా, ప్రైవేటు రంగంలో కూడా భారీ పెట్టుబడులకు మార్గం సుగమం చేస్తోంది. ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా కుదరబోయే రక్షణ ఒప్పందాలు భారతదేశంలోని తయారీ రంగాన్ని ప్రపంచ స్థాయికి చేర్చనున్నాయి. ముఖ్యంగా డ్రోన్ సాంకేతికత, కృత్రిమ మేధ ఆధారిత రక్షణ పరికరాల తయారీలో భారత్ ఒక గ్లోబల్ హబ్‌గా మారడానికి ఇజ్రాయెల్ సహకారం ఎంతో కీలకం కానుంది. అదే సమయంలో బ్రెజిల్‌తో కుదిరిన అరుదైన ఖనిజాల ఒప్పందం ద్వారా భారతదేశంలోని ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమకు ముడి పదార్థాల కొరత తీరనుంది. దీనివల్ల దేశీయంగా బ్యాటరీల తయారీ ఖర్చు తగ్గి, సామాన్యులకు పర్యావరణ హిత వాహనాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

అంతర్జాతీయ రాజకీయ యవనికపై భారతదేశం ఒక నమ్మకమైన భాగస్వామిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటోంది. బ్రెజిల్ అధ్యక్షుడు లూలాతో జరిపిన చర్చల్లో నిర్ణయించిన విధంగా, ఆర్థిక సహకారం కోసం ఏర్పాటు చేయబోయే ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌లు ఇరు దేశాల మధ్య ఉన్న వాణిజ్య అడ్డంకులను తొలగించనున్నాయి. కేవలం వస్తువుల మార్పిడి మాత్రమే కాకుండా, సేవా రంగంలో కూడా భారత్ తన నైపుణ్యాన్ని బ్రెజిల్‌కు అందించనుంది. ఇజ్రాయెల్‌తో జరగబోయే ఇన్నోవేషన్ సదస్సు ద్వారా భారతీయ యువతకు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు చేసే అవకాశాలు లభిస్తాయి. ఈ విధంగా అటు దక్షిణ అమెరికాలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థతోనూ, ఇటు పశ్చిమ ఆసియాలోని సాంకేతిక శక్తితోనూ భారత్ సాగిస్తున్న ప్రయాణం దేశ అభివృద్ధికి కొత్త రెక్కలు తొడుగుతోంది.

ఈ పరిణామాలన్నీ కలిసి భారతదేశాన్ని ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు వేగంగా నడిపిస్తున్నాయి. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించడం, ఇంధన అవసరాల కోసం అరుదైన ఖనిజాల నిల్వలను భద్రపరుచుకోవడం ద్వారా భారత్ తన భవిష్యత్ అవసరాలను ముందే సిద్ధం చేసుకుంటోంది. ప్రపంచ దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న సమయంలో కూడా భారత్ తన వ్యూహాత్మక స్వతంత్ర విధానంతో అన్ని దేశాలతో స్నేహపూర్వక సంబంధాలను కొనసాగిస్తోంది. ఈ ఫిబ్రవరి మాసపు దౌత్య విజయాలు భారత దేశపు కీర్తి ప్రతిష్ఠలను ప్రపంచ వ్యాప్తంగా ఇనుమడింపజేస్తూ, నవ భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించనున్నాయి.

ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా జరగబోయే చర్చలు కేవలం రక్షణ రంగానికే పరిమితం కాకుండా, వ్యవసాయం, నీటి నిర్వహణ వంటి రంగాల్లో విప్లవాత్మక మార్పులకు బాటలు వేయనున్నాయి. ఇజ్రాయెల్ వద్ద ఉన్న అత్యాధునిక సాగు నీటి పరిజ్ఞానం భారతదేశంలోని రైతులకు తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి సాధించేందుకు తోడ్పడనుంది. ఈ పర్యటనలో ఇరు దేశాల మధ్య కుదరబోయే నూతన ఒప్పందాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, ఆహార భద్రత విషయంలో భారత్‌ను మరింత శక్తివంతంగా మారుస్తాయి. దీనికి తోడు సైబర్ భద్రత రంగంలో ఇజ్రాయెల్‌తో చేతులు కలపడం వల్ల భారతదేశపు డిజిటల్ మౌలిక సదుపాయాలకు ఒక పటిష్టమైన రక్షణ కవచం లభించనుంది. బ్రెజిల్ అధ్యక్షుడితో కుదిరిన భాగస్వామ్యం కూడా ఇదే తరహాలో దీర్ఘకాలిక ప్రయోజనాలను అందిస్తోంది. వ్యవసాయ రంగంలో బ్రెజిల్ అనుభవం, భారత్ లోని స్థానిక సాగు పద్ధతులకు తోడైతే అంతర్జాతీయ వ్యవసాయ మార్కెట్‌లో ఈ రెండు దేశాలు తిరుగులేని శక్తులుగా ఎదుగుతాయి. ముఖ్యంగా ఇంధన రంగంలో బ్రెజిల్‌తో కుదిరిన ఇథనాల్ సహకారం, భారతదేశపు పెట్రోలియం దిగుమతుల భారాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది అటు పర్యావరణానికి, ఇటు దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. ఈ రెండు దేశాలతో భారత్ సాగిస్తున్న దౌత్య నీతి వల్ల స్వదేశీ పరిశ్రమలకు అంతర్జాతీయ మార్కెట్లు చేరువవ్వడమే కాకుండా, విదేశీ కంపెనీలు భారత్‌లో తమ ఉత్పాదక కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయి.

మొత్తంగా చూస్తే, ఈ పరిణామాలు భారతదేశాన్ని కేవలం ఒక వినియోగదారు దేశంగా కాకుండా, ప్రపంచానికి సాంకేతికతను, వనరులను అందించే ఉత్పత్తిదారుగా మారుస్తున్నాయి. ప్రధాని మోదీ దౌత్య దృక్పథం వల్ల భారత్ అగ్రరాజ్యాల మధ్య ఒక బలమైన అనుసంధానకర్తగా ఎదిగింది. ఇజ్రాయెల్ అందించే మేధో సంపత్తి, బ్రెజిల్ అందించే సహజ సంపద కలిపి భారతదేశాన్ని రాబోయే దశాబ్దాల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు చోదక శక్తిగా నిలబెట్టనున్నాయి. ఈ వ్యూహాత్మక అడుగులు దేశ యువతకు అపారమైన అవకాశాలను కల్పించడమే కాకుండా, ప్రపంచ వేదికపై భారత్ గౌరవాన్ని మరింత ఉన్నత స్థానానికి తీసుకెళ్తున్నాయి.

# విశ్వసనీయత కోల్పోతే విశ్వగురువు ఎలా అవుతాం?

■ స్వదేశీ ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ప్రతిష్టాత్మక వేదిక ఏర్పాటు ■ కానీ దీనిపైనే మేకిన్ ఇండియా అంటూ చైనా వాణిజ్య రోబో ఆవిష్కరణ ■ ఇది అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతిష్ఠను దెబ్బతీసే ధోరణి ■ రోబోను తయారు చేసినట్లు ఎక్కడా చెప్పలేదన్నా దక్కని ఫలితం ■ అంతర్జాతీయ మార్కెట్లో మేడ్ ఇన్ ఇండియా పై నమ్మకం సడలే అవకాశం




**తేజస్విని**
**హైదరాబాద్**

ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 లో గల్గోటియాస్ యూనివర్సిటీ ప్రదర్శించిన రోబో డాగ్ వివాదం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. స్వదేశీ ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఏర్పాటు చేసిన ఈ ప్రతిష్టాత్మక వేదికపై చైనాకు చెందిన ఒక వాణిజ్య రోబోను తమ సొంత ఆవిష్కరణగా ప్రదర్శించడం తీవ్ర విమర్శలకు దారితీసింది. ఈ సంఘటన కేవలం ఒక యూనివర్సిటీకి పరిమితమైన సమస్య కాదు, ఇది అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రమాదకరమైన ధోరణికి అద్దం పడుతోంది.

గల్గోటియాస్ యూనివర్సిటీ తమ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా 'ఓరియన్' అనే పేరుతో ఒక ఏఐ రోబో డాగ్‌ను అభివృద్ధి చేసినట్లు ఈ సమ్మిట్‌లో ప్రదర్శించింది. యూనివర్సిటీ ప్రతినిధి నేహా సింగ్ దీనిని మీడియాకు పరిచయం చేస్తూ, క్యాంపస్‌లో నిఘా, పర్యవేక్షణ కోసం దీనిని రూపొందించామని గర్వంగా చెప్పారు. అయితే టెక్నాలజీ నిపుణులు వెంటనే ఈ బండారాన్ని బయటపెట్టారు. ఇది యూనివర్సిటీ విద్యార్థులు లేదా ప్రొఫెసర్లు స్వయంగా తయారు చేసింది కాదు, చైనాకు చెందిన యూనిట్రీ రోబోటిక్స్ సంస్థ తయారు చేసిన యూనిట్రీ గో 2 అనే మోడల్ అని గుర్తించారు. మార్కెట్లో సులభంగా లభించే ఈ రోబో ధర సుమారు రెండున్నర లక్షల రూపాయలు మాత్రమే.

ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో యూనివర్సిటీ ఆ స్టాల్‌ను ఖాళీ చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత యూనివర్సిటీ యాజమాన్యం స్పందిస్తూ, తాము ఆ రోబోను తయారు చేసినట్లు ఎక్కడా చెప్పలేదని, విద్యార్థుల పరిశోధనల కోసం మాత్రమే దానిని కొనుగోలు చేశామని వివరణ ఇచ్చింది. చివరకు ఆ తప్పును కేవలం ప్రతినిధి ఉత్సాహం వల్ల జరిగిన పొరపాటుగా చెప్పి ప్రొఫెసర్ పై నెట్టే ప్రయత్నం చేసింది.

**భారతదేశ ఇమేజ్‌పై ప్రభావం:**

ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ అనేది అంతర్జాతీయ స్థాయిలో ఎంతో ప్రతిష్టాత్మకమైనది. ఇందులో 20 దేశాల అధినేతలు, 500 మందికి పైగా గ్లోబల్ ఏఐ లీడర్లు పాల్గొన్నారు. అలాంటి వేదికపై ఒక విద్యాసంస్థ చైనా వస్తువును తీసుకొచ్చి దానిపై మేక్ ఇన్ ఇండియా స్టిక్కర్ వేసి సొంత ఆవిష్కరణగా ప్రచారం చేసుకోవడం దేశ ప్రతిష్ఠను తీవ్రంగా దెబ్బతీస్తుంది.

ప్రపంచదేశాలు భారతదేశాన్ని ఒక అద్భుతమైన టెక్నాలజీ హబ్‌గా చూస్తున్నాయి. ఇలాంటి నకిలీ ఆవిష్కరణల వల్ల విదేశీ పెట్టుబడిదారులకు, గ్లోబల్ టెక్ సంస్థలకు మన దేశంలోని ఆవిష్కరణల పట్ల నమ్మకం సన్నగిల్లుతుంది. మనం నిజంగా సాధించిన అద్భుతమైన విజయాలను కూడా అనుమానించే పరిస్థితి ఏర్పడుతుంది.

**ఈ ధోరణి ఎందుకు ప్రమాదకరం?**

ఇన్నోవేషన్ పేరుతో కేవలం పబ్లిసిటీ కోసం పాకులాడే ఈ ట్రెండ్ దేశ సాంకేతిక ప్రగతికి గొడ్డలిపెట్టు లాంటిది. ఇది దీర్ఘకాలంలో మన సమాజాన్ని, విద్యా వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీస్తుంది.

**నిజమైన ప్రతిభకు అన్యాయం:**

నిజమైన ఆవిష్కర్తలు అహోరాత్రులు శ్రమించి, ఎన్నో ప్రయోగాలు చేసి, వైఫల్యాలను తట్టుకుని ఒక కొత్త పరిజ్ఞానాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తుంటారు. అలాంటి కష్టానికి తగిన గుర్తింపు లభించకుండా, కేవలం ప్రచార ఆర్భాటాలు చేసే సంస్థలు, వ్యక్తులు ఇట్టే పేరు ప్రఖ్యాతులు సంపాదించడం చూసినప్పుడు నిజమైన పరిశోధకులలో తీవ్ర నిరాశ అలుముకుంటుంది. తమ శ్రమకు విలువ లేదనే భావన వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుంది, కొత్తగా ఏదైనా సాధించాలనే తపనను చంపేస్తుంది.

ఇలాంటి పరిస్థితులు కొనసాగితే అపారమైన మేధస్సు ఉన్న యువత విదేశాల బాట పడతారు. తమ ప్రతిభకు సరైన గుర్తింపు, ప్రోత్సాహం లభించే దేశాలకు వలస వెళ్ళడం వల్ల మన దేశం ఎంతో నష్టపోతుంది. పరిశోధనల పట్ల ఆసక్తి ఉన్న యువత కూడా ఉత్సాహం కోల్పోయి సృజనాత్మకతకు దూరమవుతారు, ఇది దేశ భవిష్యత్తుకు తీరని లోటు. నిజమైన మేధావులను గుర్తించి సత్కరించకపోతే సమాజం ఎప్పటికీ ముందుకు సాగదు.

**టెక్నాలజీ రేసులో వెనుకబాటు:**

అగ్రరాజ్యాలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ లాంటి అత్యాధునిక రంగాలలో బిలియన్ల కొద్దీ నిధులు వెచ్చించి సొంతంగా మౌలిక సదు–పాయాలను నిర్మిస్తున్నాయి. వారు మూలాల నుండి సాంకేతికతను అభివృద్ధి చేస్తూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. మనం మాత్రం పక్క దేశాల వస్తువులను కొనుగోలు చేసి మనవిగా ప్రచారం చేసుకుంటే, ఈ అంతర్జాతీయ పోటీలో మనం శాశ్వతంగా ప్రేక్షకపాత్రకే పరిమితం కావాల్సి వస్తుం ది. కొత్త సాంకేతికతను సృష్టించే సత్తా ఉన్నప్పటికీ, కేవలం చౌకబారు ప్రదర్శనలకే పరిమితమైపోతాం. కేవలం వినియోగదారులుగా మిగిలిపోవడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ, భద్రత కూడా ప్రమాదంలో పడతాయి. భవిష్యత్తులో ప్రతి రంగాన్ని శాసించే ఇలాంటి కీలకమైన సాంకేతికతల కోసం మనం ఎప్పటికీ విదేశాలపైనే ఆధారపడాల్సి వస్తుంది. అత్యవసర పరిస్థితుల్లో ఇతర దేశాలు మనకు సాంకేతిక సహకారం నిలిపివేస్తే దేశం మొత్తం స్తంభించిపోయే అపాయం ఉంది. సొంతంగా టెక్నాలజీ డెవలప్ చేసుకోకపోతే గ్లోబల్ మార్కెట్లో మనం ఎప్పటికీ పరాధీనులగానే మిగిలిపోతాం.

**నకిలీ సంస్కృతి:**

వాస్తవంగా కష్టపడి ఒక సాంకేతికతను అభివృద్ధి చేయడం కంటే, మార్కెట్లో దొరికే వాటిని కొని రంగులు మార్చి గొప్పలు చెప్పుకునే షార్ట్‌కట్ సంస్కృతి యువతలో వేళ్లూనుకుంటుంది. నైతిక విలువలు నేర్పాల్సిన విద్యాసంస్థలే ఇలాంటి అడ్డదారులు తొక్కితే, విద్యార్థులు కూడా అదే సరైన మార్గం అని భ్రమపడతారు. దీనివల్ల చదువులలో, పరిశోధనలలో నిజాయితీ లోపించి కాపీ కొట్టే విధానాలు ప్రబలుతాయి, శ్రమించకుండానే ఫలితం దక్కించు కోవాలనే చెడు ఆలోచనలు పెరుగుతాయి. ఈ నకిలీ సంస్కృతి కేవలం కాలేజీలకే పరిమితం కాదు, ఈ విద్యార్థులు ఉద్యోగాల్లో చేరిన తర్వాత పరిశ్రమలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుంది. సొంతంగా ఆలోచించి సమస్యలను పరిష్కరించే నైపుణ్యం లేకపోవడం వల్ల ఉత్పత్తుల నాణ్యత దెబ్బతింటుంది. అంతర్జాతీయ మార్కెట్లో మేడ్ ఇన్ ఇండియా బ్రాండ్ మీద నమ్మకం పోతుంది, దేశంఅంటే నాసిరకం వస్తువులకు కేరాఫ్ అడ్రస్ అనే చెడ్డపేరు వస్తుంది. ఈ నకిలీ విధానాలు సమాజపు నైతిక పునాదులనే కదిలించే ప్రమాదం ఉంది.

**భారతదేశం విశ్వసనీయతను ఎలా పెంచుకోవాలి?**

ప్రపంచ ఏఐ రేసులో భారతదేశం కేవలం ఒక వినియోగదారు దేశంగా కాకుండా, ఒక సృష్టికర్తగా ఎదగాలంటే వ్యవస్థాగతమైన మార్పులు అవసరం. మాటల కంటే ఆచరణలో మనం చూపే నాణ్యతే మన విశ్వసనీయతకు కొలమానం.

**పరిశోధన, అభివృద్ధికి ప్రాధాన్యం :**

ప్రస్తుతం భారతదేశంలో పరిశోధనలకు కేటాయిస్తున్న నిధులు ఇతర అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే చాలా తక్కువ. ప్రభుత్వాలు, ప్రైవేటు కార్పొరేట్ సంస్థలు పరిశోధన, అభివృద్ధి కోసం భారీగా పెట్టుబడులు పెట్టాలి. కేవలం సాఫ్ట్‌వేర్ సర్వీసులకే పరిమితం కాకుండా, మౌలికమైన అల్గారిథమ్స్, సెమీకండక్టర్ డిజైన్, సరికొత్త ఏఐ మోడల్స్ తయారు చేయడానికి శాస్త్రవేత్తలకు పూర్తి స్వేచ్ఛను, ఆర్థిక వెసులుబాటును కల్పించాలి. దీర్ఘకాలిక ఫలితాలను ఇచ్చే ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వడం ద్వారానే అసలైన ఆవిష్కరణలు పుట్టుకొస్తాయి. విశ్వవిద్యాలయాల్లో కేవలం థియరీ పాఠాలకే పరిమితం కాకుండా, ప్రయోగాత్మక పరిశోధనలకు పెద్దపీట వేయాలి. పరిశ్రమలు, విద్యాసంస్థలు కలిసి పనిచేసేలా ఒక పటిష్టమైన వ్యవస్థను రూపొందించాలి. పరిశోధనల కోసం ఇచ్చే గ్రాంట్లు రాజకీయాలకు అతీతంగా, కేవలం ప్రతిభ ఆధారంగానే అందజేయాలి. ఒక దేశంఎంత ఎక్కువగా కొత్త విషయాలను కనిపెడుతుందో, అంత ఎక్కువగా ఆ దేశం పట్ల ప్రపంచానికి గౌరవం పెరుగుతుంది. సొంతంగా పేటెంట్లు సాధించినప్పుడే మనం ప్రపంచ వేదికపై గర్వంగా తల ఎత్తుకోగలం.

**పారదర్శకత :**

ఏదైనా ఒక ప్రాజెక్ట్ లేదా ఆవిష్కరణను ప్రపంచానికి పరిచయం చేసేటప్పుడు అందులో నిజాయితీ ఉండటం చాలా ముఖ్యం. మనం వాడిన సాంకేతికతలో ఎంత భాగం మనది, ఎంత భాగం ఇతర దేశాల నుంచి లేదా ఓపెన్ సోర్స్ నుండి తీసుకున్నాము అనే విషయాన్ని స్పష్టంగా వెల్లడించాలి. ఇలా చేయడం వల్ల మన గౌరవం తగ్గదు, సముచితమైన క్రెడిట్ ఇవ్వడం వల్ల మన వృత్తిపరమైన విలువలు పెరుగుతాయి. గల్గోటియాస్ ఉదంతం లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే, ప్రదర్శనలకు ముందే నిపుణుల కమిటీ చేత తనిఖీలు చేయించడం తప్పనిసరి చేయాలి.ఒకవేళ వేరే దేశపు హార్డ్‌వేర్ వాడినా, దానిపై మనం చేసిన సాఫ్ట్‌వేర్ మార్పులు లేదా అదనపు మెరుగుదలలు ఏమిటో కచ్చితంగా వివరించాలి. తప్పుడు క్లెయిమ్‌లు చేయడం వల్ల తాత్కాలికంగా పేరు రావచ్చు కానీ, అది బయట పడినప్పుడు దేశం మొ–త్తం తలదించుకోవాల్సి వస్తుంది. పారదర్శకత అనేది నమ్మకానికి పునాది. మనం చేసే పనుల్లో ఎంత నిజాయితీ ఉంటే, అంతర్జా తీయ సంస్థలు మన దేశంతో భాగస్వామ్యం కుదుర్చుకోవడానికి అంతగా ఆసక్తి చూపుతాయి. సత్యం వైపు నిలబడటమే ఒక దేశం యొక్క అసలైన బలం.

**మౌలిక సదుపాయాల కల్పన :**

భారతదేశం వద్ద అపారమైన మానవ వనరులు ఉన్నాయి, కానీ వారికి తగిన మౌలిక సదుపాయాలు లేకపోవడం ఒక పెద్ద లోటు. ఏఐ రంగంలో రాణించాలంటే భారీ స్థాయిలో డేటా సెంటర్లు, అత్యంత వేగవంతమైన సూపర్ కంప్యూటర్లు, క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అవసరం. ప్రస్తుతం మన స్టార్టప్‌లు చాలా వరకు విదేశీ క్లౌడ్ సర్వీసులపైనే ఆధారపడుతున్నాయి. దీనివల్ల డేటా భద్రతతో పాటు ఆర్థిక భారం కూడా పెరుగుతోంది. స్వదేశీ క్లౌడ్ వ్యవస్థలను, గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్ క్లస్టర్లను నిర్మించడం ద్వారా మన పరిశోధకులకు తక్కువ ఖర్చుతో కూడిన వనరులను అందించవచ్చు.కేవలం భౌతికమైన మౌలిక సదు–పాయాలే కాకుండా, ఒక బలమైన ఎకోసిస్టమ్‌ను కూడా నిర్మించాలి. ఇందులో చట్టపరమైన నిబంధనలు, డేటా ప్రైవసీ రూల్స్, మేధో సంపత్తి హక్కుల రక్షణ వంటివి ప్రధాన పాత్ర పోషిస్తాయి. ప్రభుత్వం ఇండియా ఏఐ మిషన్ వంటి పథకాల ద్వారా గ్రామ స్థాయి నుండి నగరం వరకు టెక్నాలజీ అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలి. లోతైన సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించే ఇంక్యుబేషన్ సెంటర్లను ఏర్పాటు చేయాలి. ఎప్పుడైతే ఒక విద్యార్థి తన ఆలోచనను ఆచరణలో పెట్టడానికి కావలసిన అన్ని సదుపాయాలు ఇక్కడే దొరుకుతాయని నమ్ముతాడో, అప్పుడే భారతదేశం నిజమైన విశ్వగురువుగా మారుతుంది.

**ప్రభుత్వ నియంత్రణ మరియు పర్యవేక్షణ**

విద్యాసంస్థలు లేదా పరిశోధనా కేంద్రాలు చేసే తప్పుడు ప్రకటనలు కేవలం ఆ సంస్థలకే కాకుండా, దేశ ప్రతిష్టకు భంగం కలిగిస్తాయి. అందుకే ప్రభుత్వ పర్యవేక్షణ అనేది కేవలం సూచనలకే పరిమితం కాకుండా, కఠినమైన చట్టపరమైన చట్రంలో ఉండాలి.

**కఠినమైన శిక్షలు మరియు జరిమానాలు:**

గల్గోటియాస్ వంటి సంఘటనలు వెలుగులోకి వచ్చినప్పుడు, ప్రభుత్వం కేవలం వివరణ కోరడం సరిపోదు. మేక్ ఇన్ ఇండియా లేదా ఆత్మనిర్భర్ భారత్ వంటి జాతీయ చిహ్నాలను వాడుతూ నకిలీ ఆవిష్కరణలను ప్రదర్శించడం దేశద్రోహంతో సమానమైన నేరంగా పరిగణించాలి. ఇటువంటి చర్యలకు పాల్పడే విద్యాసంస్థలపై భారీ ఆర్థిక జరిమానాలు విధించాలి, ఆయా విభాగాల గుర్తింపును రద్దు చేయాలి. ఆయా ప్రాజెక్టులకు నేతృత్వం వహించిన అధికారులపై లేదా ప్రొఫెసర్లపై వృత్తిపరమైన నిషేధం విధించాలి. ఇటువంటి కఠిన చర్యలు తీసుకున్నప్పుడే, ఇతర సంస్థలు ఇటువంటి మోసాలకు పాల్పడకుండా భయపడతాయి.

**జాతీయ టెక్నాలజీ ఆడిట్ వ్యవస్థ:**

ప్రభుత్వం ఒక స్వతంత్ర జాతీయ టెక్నాలజీ ధృవీకరణ సంస్థను ఏర్పాటు చేయాలి. ఏదైనా విద్యాసంస్థ లేదా స్టార్టప్ తాము ఒక కొత్త ఆవిష్కరణ చేశామని ప్రకటించినప్పుడు, ఈ సంస్థకు చెందిన నిపుణుల కమిటీ దానిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి. అది ప్రాథమిక స్థాయి నుండి ఇక్కడే తయారైందా లేదా బయటి నుండి తెచ్చిన వస్తువా అనేది శాస్త్రీయంగా నిర్ధారించాలి. ఒక వినూత్నమైన టెక్నాలజీ రేటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టి, నిజాయితీగా పరిశోధనలు చేసే సంస్థలకు ప్రోత్సాహకాలు అందించాలి. దీనివల్ల అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శించబడే ప్రతి ప్రాజెక్ట్ ఒక ప్రభుత్వ ముద్రతో కూడిన విశ్వసనీయతను కలిగి ఉంటుంది.

**భవిష్యత్తు కార్యాచరణ:**

భారతదేశం సాంకేతిక రంగంలో అగ్రగామిగా ఎదగాలంటే మన ఆలోచనా ధోరణిలో మౌలికమైన మార్పులు రావాలి. ప్రదర్శనల మీద పెట్టే శ్రద్ధను పరిశోధనల మీద పెట్టాలి.

**దేశీయ సమస్యల పరిష్కారమే లక్ష్యం:**

మనం అమెరికానో, చైనానో అనుకరించడం ఆపి, మన దేశ సమస్యలకు ఏఐ ద్వారా పరిష్కారాలను వెతకాలి. ఉదాహరణకు, భారతీయ రైతుల కోసం వాతావరణాన్ని అంచనా వేసే ప్రత్యేక ఏఐ మోడల్స్, మారుమూల గ్రామాల్లో రోగ నిర్ధారణ చేసే ఏఐ హెల్త్ కిట్స్ వంటి వాటిపై దృష్టి పెట్టాలి. మన దేశ భాషలు, సంస్కృతి, భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా సొంతంగా అల్గారిథమ్స్, హార్డ్‌వేర్ రూపొందించుకోవాలి. ఇలాంటి లోకల్ ఇన్నోవేషన్స్ ఎప్పుడైతే విజయవంతం అవుతాయో, అప్పుడు ప్రపంచం మొత్తం మన వైపు చూస్తుంది. అదే మనకు నిజమైన అంతర్జాతీయ గుర్తింపును తెచ్చిపెడుతుంది.

నైతికత, నైపుణ్యం కలిగిన విద్యా విధానం:

ప్రస్తుత విద్యా వ్యవస్థ కేవలం మార్కులు, ప్లేస్‌మెంట్‌ల చుట్టూ తిరుగుతోంది. దీనిని మార్చి, సృజనాత్మకతకు మరియు నైతికతకు పెద్దపీట వేయాలి. ప్రయోగం చేయడం ముఖ్యం, అది విఫలమైనా పర్వాలేదు కానీ, దానిని అబద్ధాలతో కప్పిపుచ్చకూడదు అనే సంస్కృతిని విద్యార్థుల్లో చిన్నప్పటి నుండే నాటాలి. యూనివర్సిటీలు కేవలం థియరీ క్లాసులకే పరిమితం కాకుండా, పరిశ్రమలతో నేరుగా అనుసంధానమై ఉండాలి. విద్యార్థులు నిజమైన సమస్యలపై పనిచేసేలా ప్రోత్సహించాలి. ఎప్పుడైతే సత్యం, పారదర్శకత, నిరంతర శ్రమ అనేవి మన విద్యా వ్యవస్థలో అంతర్భాగం అవుతాయో, అప్పుడే భారతదేశం మేధోపరంగా ప్రపంచాన్ని శాసించగలదు.

మొత్తం మీద చెప్పాలంటే, గల్గోటియాస్ యూనివర్సిటీ ఏఐ రోబో డాగ్ వివాదం కేవలం ఒక విద్యాసంస్థ చేసిన తప్పు మాత్రమే కాదు, ఇది మన దేశ గౌరవానికి సంబంధించిన అంశం. అబద్ధపు ప్రచారాలతో ఆకర్షించే షార్ట్‌కట్ పద్ధతుల వల్ల దేశ ప్రతిష్ఠ మసకబారడమే కాకుండా, మన యువతలో ఉన్న నిజమైన సృజనాత్మకత నిర్వీర్యమవుతుంది. భారతదేశం నిజంగా సాంకేతిక దిగ్గజంగా ఎదగాలంటే, మనం ప్రదర్శనల మీద పెట్టే శ్రద్ధను పరిశోధనల మీద పెట్టాలి. ప్రభుత్వాలు కఠినమైన పర్యవేక్షణను చేపట్టడం, విద్యాసంస్థలు నైతిక విలువలతో కూడిన విద్యను అందించడం నేటి తక్షణ అవసరం. సత్యం, పారదర్శకత, నిజాయితీ కలిగిన ఆవిష్కరణలే మన దేశాన్ని విశ్వగురువు స్థానంలో నిలబెడతాయి. లోతైన సాంకేతిక పరిజ్ఞానాన్ని సొంతంగా అభివృద్ధి చేసుకున్నప్పుడే, ప్రపంచ దేశాల ముందు మనం గర్వంగా తల ఎత్తుకోగలం.

# అపరిచితుల మధ్య చిగురించే ఆత్మీయ అనురాగాలు!

**తేజస్విని**
**హైదరాబాద్**

ప్రయాణం అనేది కేవలం ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి చేరుకోవడం మాత్రమే కాకుండా అపరిచితుల మధ్య అద్భుతమైన మానసిక బంధాలను పెనవేసే ఒక వేదికగా నిలుస్తుంది. విమానం లేదా రైలులో పక్కపక్కన కూర్చునే వ్యక్తులు అంతకుముందు ఒకరికొకరు తెలియకపోయినా ప్రయాణ సమయంలో కలిగే అనుభూతులు వారిని ఆత్మీయులుగా మారుస్తాయి. గమ్యం వైపు సాగే ప్రయాణంలో పంచుకునే చిన్న చిన్న మాటలు కాలక్రమేణా మధుర జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి. సామాజిక అంతరాలు హోదాలు పక్కన పెట్టి మానవత్వం పరిమళించేలా ఒకరికొకరు తోడుగా నిలబడటం ఈ ప్రయాణాల ప్రత్యేకత. క్లిష్ట పరిస్థితుల్లో కూడా అపరిచితులు చూపే ఆదరణ భవిష్యత్తుపై నమ్మకాన్ని కలిగిస్తుంది. కొత్త వ్యక్తులతో కలిగే పరిచయం మన ఆలోచనా దృక్పథాన్ని మార్చడమే కాకుండా ప్రపంచాన్ని కొత్త కోణంలో చూసేలా చేస్తుంది. నిరంతరం సాగే ఈ జీవన ప్రయాణంలో ఎదు–రయ్యే ప్రతి అపరిచిత ముఖం ఒక కొత్త పాఠాన్ని నేర్పుతుంది. ఈ అదృశ్య అనుబంధం అనేది మనుషుల మధ్య ఉండే సహజసిద్ధమైన సామాజిక అవసరానికి నిదర్శనంగా నిలుస్తోంది.

**హృదయాల కలయిక.. భావాల పంపిణీ:**

మనోవైజ్ఞానిక శాస్త్రవేత్తల పరిశోధనల ప్రకారం ప్రయాణ సమయాల్లో అపరిచితుల మధ్య సంభాషణలు మానసిక ఒత్తిడిని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. 2014 జూన్ 15న వెలువడిన ఒక ప్రముఖ నివేదిక ప్రకారం కొత్త వ్యక్తులతో మాట్లాడటం వల్ల మెదడులో సానుకూల తరంగాలు ఉద్భవిస్తాయి. రైలు ప్రయాణాల్లో కిటికీ పక్కన కూర్చుని పక్కవారితో కబుర్లు చెప్పడం వల్ల ఒంటరితనం మాయమై ప్రశాంతత లభిస్తుంది. అపరిచితుడు మన గురించి ఎటువంటి ముందస్తు తీర్పులు ఇవ్వడు కాబట్టి మనం మన మనసులోని భావాలను స్వేచ్ఛగా పంచుకునే అవకాశం ఉంటుంది. ఈ ప్రక్రియ వల్ల వ్యక్తుల్లో ఆత్మవిశ్వాసం పెరగడమే కాకుండా ఇతరుల పట్ల సానుభూతి పెరుగుతుంది. ఒకే గమ్యం వైపు ప్రయాణించే వారందరిలో కలిగే ఒక రకమైన ఐక్యతా భావం అపరిచితులను కూడా ఒక్కటి చేస్తుంది. ప్రయాణం ముగిసిన తర్వాత కూడా ఆ వ్యక్తులు మన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోవడానికి కారణం ఆ సమయంలో కలిగిన స్వచ్ఛమైన స్పందనే.

**న్యాయబద్ధమైన రక్షణ కవచాలు:**

ప్రయాణాల్లో అపరిచితుల మధ్య ఏర్పడే బంధం సురక్షితంగా ఉండటానికి చట్టపరమైన నిబంధనలు గట్టి పునాది వేస్తున్నాయి. భారతీయ రైల్వే చట్టం 1999 ప్రకారం ప్రతి ప్రయాణికుడి భద్రతకు రక్షణ కల్పించడమే కాకుండా తోటి ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించడాన్ని విధిగా పేర్కొన్నారు. విమాన ప్రయాణాల్లో అంతర్జాతీయ విమానయాన నిబంధనలు ప్రయాణికుల మధ్య ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ప్రోత్సహిస్తాయి. చట్టం కల్పించే రక్షణ వల్లనే అపరిచితులు ఒకరిపై ఒకరు నమ్మకం ఉంచి ప్రయాణాన్ని ఆస్వాదించగలుగుతున్నారు. ఏదైనా ఆపద కలిగినప్పుడు తోటి ప్రయాణికులు అందించే సహాయం చట్టబద్ధమైన సాక్ష్యంగా కూడా పరిగణించబడుతుంది. ప్రయాణికుల హక్కుల పట్ల అవగాహన పెరగడం వల్ల అపరిచితుల మధ్య పరస్పర గౌరవం పెరుగుతోంది. చట్టం పరిధిలో ఉండే సామాజిక నియమాలు ప్రయాణాలను మరింత సుఖమయం చేస్తున్నాయి.

**ప్రయాణ మార్గాల్లో మానవతా పరిమళం:**


ప్రమాదాలు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు అపరిచితులు ఒకరినొకరు కాపాడుకునే తీరు అద్భుతంగా ఉంటుంది. 2017 మార్చి 21 న జరిగిన ఒక రైలు ప్రమాద సమయంలో ప్రయాణికులు తమ ప్రాణాలకు తెగించి తోటి వారిని రక్షించిన సంఘటనలు మనకు కనిపిస్తాయి. రక్తసంబంధం లేకపోయినా భాష తెలియకపోయినా ఆ సమయంలో కలిగే ఆవేదన అందరినీ ఒకటి చేస్తుంది. విమానాల్లో అకస్మాత్తుగా అనారోగ్యానికి గురైన ప్రయాణికుడికి తోటి వారు అందించే ప్రథమ చికిత్స మానవత్వానికి నిలువుటద్దం. స్వార్థం లేని సహాయం వల్ల ఎంతో మంది ప్రాణాలు కాపాడబడ్డాయి. కష్టాల్లో ఉన్నప్పుడు తోడుగా నిలిచే అపరిచితుడే నిజమైన బంధువు అని ఇటువంటి సంఘటనలు రుజువు చేస్తున్నాయి. విపత్తులు మనుషుల్లోని మంచితనాన్ని బయటకు తీసి శాశ్వత అనుబంధాలకు బాటలు వేస్తాయి.

**సరిహద్దుల చెరిపివేతతో లోక కల్యాణం:**

వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఒకే చోట చేరినప్పుడు వారి మధ్య సంస్కృతుల మార్పిడి జరుగుతుంది. ఒకే రైలు పెట్టెలో ప్రయాణించే వివిధ రాష్ట్రాల ప్రజలు తమ ఆహారపు అలవాట్లు ఆచారాల గురించి చర్చించుకోవడం వల్ల ఐక్యత పెరుగుతుంది. భాషా సమస్య ఉన్నప్పటికీ కళ్లలోని భావం చేతి సైగలతో ఒకరికొకరు సహాయం చేసుకోవడం గొప్ప విషయం. 2022 అక్టోబర్ 15న ఒక అంతర్జాతీయ విమానంలో జరిగిన చర్చలు భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబించాయి. కొత్త రుచులను పంచుకోవడం ఒకరి భాషలోని పదాలను మరొకరు నేర్చుకోవడం వంటి చర్యలు ప్రయాణాన్ని విజ్ఞానదాయకంగా మారుస్తాయి. అపరిచితుల మధ్య ఏర్పడే సాంస్కృతిక బంధం జాతీయ సమగ్రతకు దోహదపడుతుంది. మనుషుల మధ్య ఉండే సరిహద్దులను చెరిపివేయడంలో ప్రయాణాలకు మించిన సాధనం మరొకటి లేదు.

**అంతర్జాల యుగంలో అనుబంధాలు:**

ఆధునిక కాలంలో సాంకేతిక పరికరాలు అందుబాటులోకి వచ్చినప్పటికీ ప్రయాణాల్లో ప్రత్యక్ష పరిచయాలకు ఉండే విలువ తగ్గలేదు. స్మార్ట్ ఫోన్లలో మునిగిపోకుండా పక్కవారితో మాట్లాడే వారు నేటికీ సమాజంలో ఎంతో మంది కనిపిస్తారు. 2025 మే 12న వెలువడిన ఒక సామాజిక సర్వే ప్రకారం ప్రయాణాల్లో పరిచయమైన వ్యక్తులు భవిష్యత్తులో మంచి స్నేహితులుగా మారిన సందర్భాలు ఎక్కువగా ఉన్నాయి. సామాజిక మాధ్యమాల ద్వారా పరిచయాలను కొనసాగించడం వల్ల అపరిచితుల బంధం మరింత బలపడుతోంది. ఒకప్పుడు రైలులో కలిసిన వ్యక్తి ఈరోజు ఒక వ్యాపార భాగస్వామిగా లేదా ఆపద్బాంధవుడిగా ఉండటం విశేషం. సాంకేతికత కేవలం వారధిగా మాత్రమే పనిచేస్తుండగా అసలైన అనుబంధం మాత్రం ప్రత్యక్ష సంభాషణల ద్వారానే మొదలవుతోంది.



**సంస్కారవంతమైన మానవతా విలువలు:**

అపరిచితుల పట్ల ఆదరణ చూపడం అనే లక్షణం రేపటి తరం పిల్లలకు ఎంతో అవసరం. ప్రయాణాల్లో పెద్దలు తోటి వారితో ప్రవర్తించే తీరును గమనించి పిల్లలు సామాజిక విలువలను నేర్చుకుంటారు. ఇతరులకు సీటు కేటాయించడం లేదా లగేజీ సర్దడంలో సహాయం చేయడం వంటి చిన్న పనులు గొప్ప సంస్కారాన్ని ప్రతిబింబిస్తాయి. 2026–27 నాటికి అందుతున్న సమాచారం ప్రకారం విద్యాసంస్థలు కూడా ప్రయాణ అనుభవాలను పాఠ్యాంశాలుగా చేర్చుతున్నాయి. అపరిచితుడిని శత్రువుగా కాకుండా ఒక సహ ప్రయాణికుడిగా చూడటం వల్ల సమాజంలో శాంతి నెలకొంటుంది. ప్రయాణాలు కేవలం వినోదం కోసం మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడాలి. మనుషుల మధ్య అదృశ్యంగా ఉండే మానసిక బంధం భవిష్యత్తులో మరింత దృఢంగా మారుతుందని ఆశించవచ్చు. ప్రతి ప్రయాణం ఒక కొత్త పాఠమై మనల్ని ఉత్తమ వ్యక్తులుగా తీర్చిదిద్దుతుంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బంగాల్‌ను 'సోనార్ బంగ్లా' చేస్తా



**ఇందుకు బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలి-త్వరలో బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు**

**ఈ నేపథ్యంలో బంగాల్ ప్రజలకు ప్రధాని మోదీ లేఖ**

న్యూఢిల్లీ : మరికొద్ది నెలల్లో బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలని (ప్రభుత్వాన్ని మార్చాలని) ప్రజలను కోరారు. బంగాల్‌ను 'సోనార్ బంగ్లా'గా మారుస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు బంగాల్ ప్రజలకు నరేంద్ర మోదీ సోమవారం లేఖ రాశారు. ఈ లెటర్లను బీజేపీ కార్యకర్తలు రాష్ట్ర ప్రజలకు అందించనున్నారు.

"మరికొద్ది నెలల్లో బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయిస్తాయి. రానున్న తరం భవిష్యత్తు మీరు బాగా ఆలోచించి తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. నేడు 'సోనార్ బంగ్లా' గురించి కలలు కనే ప్రతి యువకుడు, వృద్ధుడు, మహిళలు చాలా బాధలో ఉన్నారు. వారి బాధ నా హృదయాన్ని తాకింది. అందువల్ల నేను నా గుండె లోతుల్లో నుంచి ఒక తీర్మానం చేస్తున్నాను. బంగాల్‌ను వికసిత్ (అభివృద్ధి చెందిన), సంపన్నమైన రాష్ట్రంగా మార్చాలనేది నా సంకల్పం" అని మోదీ లేఖలో పేర్కొన్నారు.

టీఎంసీపై విమర్శలు

గత 11 ఏళ్లుగా దేశ ప్రజల ఆశీర్వాద బలంతో తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రైతుల సంక్షేమం నుంచి యువత కలలను నెరవేర్చడం వరకు, మహిళలను సాధికారపరచడం నుంచి సమాజంలోని ప్రతి వర్గాన్ని చేరుకోవడం వరకు తమ ప్రభుత్వ విధానాలు, నిరంతర ప్రయత్నాల సానుకూల ఫలితాలు నేడు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. ఈ క్రమంలో బంగాల్‌లో అధికారంలో ఉన్న టీఎంసీ సర్కార్‌పై మోదీ మండిపడ్డారు.

"బంగాల్ ప్రభుత్వం నుంచి సరైన సహకారం లేకపోయినా రాష్ట్రంలో దాదాపు 5 కోట్ల మంది ప్రజల చేత 'జన్ ధన్ యోజన' ఖాతాలు ఓపెన్ చేయించాం. 'స్వచ్ఛ భారత్ అభియాన్' కింద రాష్ట్రంలో 85 లక్షల మరుగుదొడ్లు నిర్మించాం. బంగాల్‌ను పాలిస్తున్న టీఎంసీ సర్కార్ పేదల జీవనోపాధిని లాక్కుంటోంది. మేము మాత్రం చిరు వ్యాపారులు, వ్యవస్థాపకులకు రూ.2.82 లక్షల కోట్ల విలువైన రుణాలు అందించాం. 'అటల్ పెన్షన్ యోజన' కింద 56 లక్షల మంది సీనియర్ సిటిజెన్స్‌కు ఊరట కల్పించాం. 'ఉజ్వల యోజన' ద్వారా కోటి కుటుంబాలకు ఎల్‌పీజీ కనెక్షన్‌లను అందించాం. తద్వారా మాతృమూర్తులు, సోదరీమణులను పొగ నుంచి విముక్తి కల్పించాం."

– నరేంద్ర మోదీ, భారత ప్రధాని

అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు నింపాం!


బంగాల్ రైతులు దేశం మొత్తానికి ఆహారం సరఫరా చేస్తున్నారని, కానీ తమ కుటుంబాలను పోషించడానికి వారు కష్టపడుతున్నారని మోదీ అన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో 'కిసాన్ సమ్మాన్ నిధి' ద్వారా 52 లక్షల మంది రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం చేస్తున్నామని అన్నారు. తద్వారా అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు నింపడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.

"బంగాల్ దేశ ఆర్థిక వ్యవస్థ దిశను నిర్ణయించేది. పారిశ్రామిక అభివృద్ధిలో అగ్రగామిగా ఉండేది. కానీ నేడు ఈ అద్భుతమైన రాష్ట్రం దీనావస్థను చూసి నా మనసు బాధపడుతోంది. 6 దశాబ్దాల బుజ్జగింపు రాజకీయాల కారణంగా బంగాల్‌కు జరిగిన కోలుకోలేని నష్టాన్ని మాటల్లో వ్యక్తపరచలేం. ఓ వైపు యువత ఉపాధి లేకపోవడం వల్ల ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తుంది. మరోవైపు రాష్ట్రంలోని మహిళలు తమకు భద్రత లేదని భావిస్తున్నారు. స్వామి వివేకానంద, రిషి అరబిందో కలలు కన్న బంగాల్ నేడు ఓటు బ్యాంకు రాజకీయాలు, హింస, అరాచకత్వంతో నిండిపోయింది" అని మోదీ పేర్కొన్నారు.

అక్రమ చొరబాట్లు, మహిళలపై హింసతో బంగాల్ మునిగిపోయిందని మోదీ ఆరోపించారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో నేడు జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని, పేదల ముఖాల్లో చిరునవ్వులు వికసించాయని అన్నారు. బంగాల్‌లో కూడా ఈ అభివృద్ధి, పురోగతిని తాను తీసుకొస్తానని తెలిపారు. భరతమాత ముద్దుబిడ్డలు కలలు గన్న బంగాల్‌ను పునర్నిర్మిద్దామని పిలుపునిచ్చారు. 2026 నాటికి రాష్ట్రాన్ని వికసిత్ బంగాల్‌గా మారుస్తామని ప్రమాణం చేద్దామని అన్నారు.

"మీకు సేవ చేసే అవకాశం నాకు లభిస్తే ప్రతి క్షణాన్ని మీ ముఖంలో చిరునవ్వు తీసుకురావడానికి ప్రయత్నిస్తాను. అవినీతి నుంచి ప్రజలను విముక్తి చేస్తాను. మహిళల భద్రత కోసం పాటుపడతాను. మన పిల్లలు (బంగాల్ యువత) ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. మత హింసకు గురైన మన శరణార్థ సోదర సోదరీమణులు సీఏఏ ద్వారా పౌరసత్వం పొందుతారు" అని మోదీ స్పష్టం చేశారు.

# 'భారత్ ట్యాక్సీ'తో కనీస ఆదాయం'




**క్యాబ్ డ్రైవర్లకు గుడ్‌న్యూస్ చెప్పిన అమిత్ షా**

**ప్రతి కిలోమీటర్‌కు కనీస బేస్ రేట్ నిర్ణయం- లాభాల్లో 80% డ్రైవర్లకే కమిషన్ లేకుండా సేవలు- మహిళల కోసం సారథి దీదీ ప్రత్యేక ఫీచర్- మూడు సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా విస్తరణ లక్ష్యం**

న్యూఢిల్లీ : యాప్ ఆధారిత క్యాబ్ సేవల్లో డ్రైవర్లు తక్కువ ఆదాయం, ఎక్కువ కమిషన్ భారంతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సహకార క్యాబ్ సర్వీస్ భారత్ ట్యాక్సీ వారికి భరోసా కల్పించనుంది. డ్రైవర్లకు కనీస ఆదాయం ఉండేలా ప్రతి కిలోమీటర్‌కు బేస్ రేట్ ఖరారు చేస్తామని కేంద్ర సహకార మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు.

**దానికి మించిన లాభం మళ్లీ మీకే రావాలి: షా**

దిల్లీ–ఎన్‌సీఆర్, గుజరాత్ ప్రాంతాలకు చెందిన క్యాబ్, ఆటో డ్రైవర్లతో జరిగిన టౌన్ హాల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత ప్రైవేట్ యాప్ కంపెనీలు తమ లాభాల కోసం డ్రైవర్ల కనీస రేటును నిర్ణయించకుండా ఉంచాయని విమర్శించారు. "మీరు ఎంత పని చేసినా కనీసంగా సంపాదించే రేటు ఉండాలి. దాని మించిన లాభం మళ్లీ మీకే రావాలి" అని చెప్పారు.

**అమూల్ మాదిరి సహకార మోడల్**

భారత్ ట్యాక్సీని దేశంలో విజయవంతమైన సహకార సంస్థ అమూల్ నమూనాలో తీసుకొస్తున్నామని షా వివరించారు. రైతులు కలిసి అమూల్‌ను భారీ సంస్థగా తీర్చిదిద్దినట్లే, డ్రైవర్లు కలిసి ఈ ప్లాట్‌ఫామ్‌ను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ సంస్థల్లో లాభాలు యజమానులకు వెళ్లిపోతే, ఇక్కడ మాత్రం సభ్యులకే తిరిగి చేరుతాయని అన్నారు.

**డ్రైవర్లే భాగస్వాములు**

కేవలం రూ.500తో షేర్ కొనుగోలు చేసి డ్రైవర్లు కంపెనీలో భాగస్వాములవుతారు. లాభాల్లో 80 శాతం డ్రైవర్లకు కిలోమీటర్ల ఆధారంగా పంపిణీ చేస్తారు. మిగిలిన 20 శాతం సంస్థ అభివృద్ధి కోసం నిల్వ ఉంచుతారు. కంపెనీ బోర్డులో కూడా డ్రైవర్లకు ప్రాతినిధ్యం ఉంటుందని తెలిపారు. వారి సమస్యలు నేరుగా పాలన స్థాయిలో వినిపించేలా వ్యవస్థ రూపొందించామని చెప్పారు.

**మూడు సంవత్సరాల్లో దేశవ్యాప్త సేవలు**

ప్రస్తుతం దిల్లీ–ఎన్‌సీఆర్, రాజ్‌కోట్‌లలో సేవలు ప్రారంభమైన ఈ ప్లాట్‌ఫామ్‌ను మూడు సంవత్సరాల్లో దేశంలోని ప్రతి ప్రధాన నగరానికి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రారంభ దశలో కొంత సమయం పట్టినా, తర్వాత డ్రైవర్లకు లాభాలు స్పష్టంగా కనిపిస్తాయని షా తెలిపారు. మొదటి మూడు సంవత్సరాలు సహనం పాటించాలని కోరారు.

**మహిళలకు 'సారథి దీదీ'**

మహిళా ప్రయాణికుల భద్రత దృష్ట్యా యాప్‌లో సారథి దీదీ అనే ఫీచర్ తీసుకురానున్నారు. ఒంటరిగా ప్రయాణించే మహిళలు మహిళా డ్రైవర్లను ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. దీని ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రయాణం కూడా సురక్షితంగా మారుతుందని చెప్పారు.

**ఫిర్యాదు వ్యవస్థ, రుణాలు**

డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం ఆన్‌లైన్, కాల్ సెంటర్, ప్రత్యక్ష కేంద్రాల ద్వారా మూడు స్థాయిల ఫిర్యాదు వ్యవస్థ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వాహన రుణాలు సహకార బ్యాంకుల ద్వారా సులభంగా అందిస్తారు. బీమా సేవలను ఇఫ్కో టోకియో జనరల్ ఇన్సూరెన్స్‌తో భాగస్వామ్యంగా తక్కువ ప్రీమియంతో అందించనున్నారు.

**కమిషన్ లేకుండా సేవలు**

ప్రస్తుతం మార్కెట్లో ఉన్న ఓలా, ఉబెర్, రాపిడో వంటి సంస్థలు డ్రైవర్ల ఆదాయంలో 25--30 శాతం వరకు కమిషన్ తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. అయితే భారత్ ట్యాక్సీ మాత్రం డ్రైవర్ల నుంచి ఎలాంటి కమిషన్ తీసుకోదని స్పష్టం చేశారు. డ్రైవర్లు తమను తాము డ్రైవర్గా కాకుండా సారథిగా భావించాలని షా సూచించారు.

**ఏదైనా గౌరవప్రదమే: అమిత్ షా**

కష్టపడి చేసే పని ఏదైనా గౌరవప్రదమేనని చెప్పారు. మొత్తంగా డ్రైవర్ల ఆదాయం, భద్రత, గౌరవం అనే మూడు అంశాలను కేంద్రంగా చేసుకుని భారత్ ట్యాక్సీ రూపుదిద్దుకుంది. ప్రైవేట్ యాప్‌లకు ప్రత్యామ్నాయంగా ఈ సహకార మోడల్ ఎంతవరకు విజయవంతమవుతుందో రాబోయే రోజుల్లో తేలనుంది.

# 'లంచం, అవినీతే సీఎం అసలైన స్నేహితులు'



**స్టాలిన్‌పై టీవీకే అధినేత విజయ్ ఫైర్-అధికార డీఎంకే ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు- స్టాలిన్ తప్పుడు హామీలతో మోసం చేస్తున్నారని ఆరోపణ- టీవీకే, డీఎంకే మధ్యే అసలు రాజకీయ పోరాటమని స్పష్టం- విజిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు పిలుపు**

చెన్నై : తమిళనాడు రాజకీయాల్లో ఎన్నికల వేడి పెరుగుతున్న వేళ, నటుడిగా స్టార్‌డమ్ సాధించి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విజయ్ అధికార పార్టీ డీఎంకేను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌పై తీవ్ర ఆరోపణలు గుప్పిస్తూ, ఆయన అసలైన స్నేహితులు లంచం, అవినీతి, స్వార్థ రాజకీయాలేనని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు.

మార్పు ఎక్కడుంది?

వెల్లూరులో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన విజయ్, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రచారం పూర్తిగా నాటకమని అన్నారు. "రాష్ట్రాన్ని సూపర్‌స్టార్ స్టేట్ చేశామని చెబుతున్నారు. కానీ ప్రజల జీవన స్థాయిలో మార్పు ఎక్కడుంది?" అంటూ ప్రశ్నించారు. తమిళనాడు గతంలో నిజమైన అభివృద్ధిని చూసిందంటే అది కామరాజ్, అన్నాదురై, ఎంజీఆర్ వంటి మహానేతల కాలంలోనేనని గుర్తుచేశారు.

చరిత్రాత్మక ఎన్నికలుగా నిలుస్తాయంటూ!

ఆ రోజుల్లో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగేదని, ఇప్పుడు మాత్రం ప్రచారం, రాజకీయ లాభాలే ముఖ్యమైపోయాయని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వాన్ని ఉల్టా మోడల్ గవర్నమెంట్, స్టాండ్‌అప్ కామెడీ ప్రభుత్వం అంటూ ఎద్దేవా చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు సాధారణ ఎన్నికలు కావని, చరిత్రాత్మక ఎన్నికలుగా నిలుస్తాయని విజయ్ పేర్కొన్నారు. "ఈసారి అందరూ కలిసి నన్నే లక్ష్యంగా చేసుకున్నారు. అయినా ప్రజలే నా బలం" అన్నారు. అసలు పోరు తన పార్టీ తమిళగ వెట్రి కళగం (టీవీకే) డీఎంకే మధ్యేనని స్పష్టం చేశారు.

ప్రజల హక్కును ఎవరూ లాక్కోలేరు!

"తమిళనాడు అంటే విజయ్– విజయ్ అంటే తమిళనాడు" అంటూ భావోద్వేగ వ్యాఖ్యలు చేసిన ఆయన, ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని తీసుకురావడమే తన లక్ష్యమని చెప్పారు.

స్టాలిన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ కాగితాలకే పరిమితమయ్యాయని, పేదల సమస్యలు అలాగే ఉన్నాయని ఆరోపించారు. టీవీకే అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు వెళ్లి ప్రజలను స్వయంగా కలుస్తానని హామీ ఇచ్చారు. ప్రతి పౌరుడి సమస్యను వినిపించి పరిష్కారం చూపుతానన్నారు. ప్రజల ఓటు హక్కు పవిత్రమని, ఎవరూ దాన్ని లాక్కోలేరని స్పష్టం చేశారు. తమ పార్టీ ఎన్నికల గుర్తు విజల్కు ఓటు వేయాలని కార్యకర్తలు, అభిమానులను కోరారు. "మా ఓటు, మా హక్కు" అంటూ నినాదాలు చేశారు.

రాజకీయాల్లో ఆసక్తి

ఇదిలా ఉండగా, రాష్ట్ర రాజకీయాల్లో ప్రధానంగా అధికార డీఎంకే కూటమి, ప్రతిపక్ష అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం (ఏఐఏడీఎంకే) ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమి మధ్య పోటీ నెలకొంది. ఎన్డీఏలో భారతీయ జనతా పార్టీ కీలక పాత్ర పోషిస్తోంది. ఇక డీఎంకే కూటమిలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సహా పలు పార్టీలు భాగస్వాములుగా ఉన్నాయి. ఈ రాజకీయ సమీకరణాల మధ్య విజయ్ పార్టీ టీవీకే కొత్త శక్తిగా రంగప్రవేశం చేయడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

సినీ కెరీర్‌కు గుడ్‌బై చెప్పి పూర్తిస్థాయిలో రాజకీయాలపై దృష్టి పెట్టిన విజయ్, యువత మరియు అభిమానుల మద్దతుతో ముందుకు సాగుతున్నారు. ఆయన సభలకు భారీగా జనసందోహం తరలివస్తుండటం రాజకీయ వర్గాల్లో ఇపప్పు చర్చనీయాంశమవుతోంది. అధికార పార్టీపై నేరుగా దాడి చేస్తూ, ప్రజలతో భావోద్వేగ అనుబంధం పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. మొత్తానికి, విజయ్ వ్యాఖ్యలతో తమిళనాడు రాజకీయాల్లో వేడి మరింత పెరిగింది. డీఎంకే ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు చేస్తూ, ప్రత్యామ్నాయ నాయకత్వంగా తనను ప్రజలకు పరిచయం చేసుకుంటున్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ వ్యాఖ్యలు ఎంత మేర ప్రభావం చూపుతాయో, టీవీకే ఎంత వరకు ప్రభావం చూపగలదో ఎన్నికల ఫలితాలే తేల్చనున్నాయి.

# నేటి నుంచి టారిఫ్ హాల్ట్



**ట్రంప్ అధిక సుంకాల వసూలును ఆపనున్న అమెరికా-అమల్లోకి రానున్న అమెరికా సుప్రీంకోర్టు తీర్పు -15 శాతం సుంకాన్ని వసూలు చేయనున్న అగ్రరాజ్యం- అమెరికా కస్టమ్స్, సరిహద్దు భద్రతా విభాగం వెల్లడి - ఐఈఈపీఏ ప్రకారం విధించిన సుంకాలకే ఈ సడలింపు**

వాషింగ్టన్ : ప్రపంచ దేశాలపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల బాదుడు చట్టవ్యతిరేకమంటూ అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మంగళవారం నుంచి అమల్లోకి రానుంది. ప్రెసిడెంట్ ట్రంప్ విధించిన అధిక సుంకాల వసూలు ఫిబ్రవరి 24న ఉదయం 10.30 గంటల నుంచి ఆగిపోనుంది. ఈమేరకు అమెరికా కస్టమ్స్, సరిహద్దు భద్రతా విభాగం సోమవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనామిక్ పవర్స్ యాక్ట్ (ఐఈఈపీఏ)– 1977 ప్రకారం ట్రంప్ పెంచిన సుంకాల వసూలును ఇక ఆపేస్తామని తెలిపింది. దిగుమతి సుంకాలను పెంచుతూ గతంలో ప్రెసిడెంట్ ట్రంప్ జారీచేసిన మార్గదర్శకాలన్నీ డియాక్టివేట్ అవుతాయని వెల్లడించింది.

సడలింపు కేవలం ఈ సుంకాలకే

సుంకాల బాదుడును ఆపమంటూ గత శుక్రవారమే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ ఆదేశాలు వెలువడిన మూడు రోజుల తర్వాత తీర్పు అమలు దిశగా ట్రంప్ సర్కారు ప్రకటన చేసింది. ఈ వ్యవధిలో (ఫిబ్రవరి 20 – 23 వరకు) అమెరికాకు వస్తు, సేవలను ఎగుమతి చేసిన ప్రపంచ దేశాల నుంచి పాత లెక్క ప్రకారమే అధిక సుంకాలను వసూలు చేశారు. ఈ మూడు రోజుల్లో అదనంగా వసూలు చేసిన సుంకాన్ని ఆయా దేశాలకు రీఫండ్ చేస్తారా, చేయరా అనే దానిపై అమెరికా కస్టమ్స్ విభాగం ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. ఐఈఈపీఏ–1977 ప్రకారం ప్రపంచ దేశాలపై ట్రంప్ విధించిన సుంకాలకు మాత్రమే ఈ సడలింపు వర్తిస్తుందని స్పష్టం చేసింది. సెక్షన్ 232 జాతీయ భద్రతా అధికారాలు, సెక్షన్ 301 అన్ ఫెయిర్ ట్రేడ్ స్టాట్యూట్స్ ప్రకారం ట్రంప్ పెంచిన సుంకాలకు ఈ సడలింపు వర్తించదని తేల్చి చెప్పింది.

15 శాతం సుంకం : చట్టపరమైన సవాళ్లు

గత శుక్రవారం సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన వెంటనే అధ్యక్షుడు ట్రంప్ సంచలన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను జారీ చేశారు. ప్రపంచ దేశాలపై విధించే దిగుమతి సుంకాన్ని 10 శాతం చేస్తానని అందులో వెల్లడించారు. అయితే శనివారం ఉదయం ట్రంప్ మళ్లీ మాట మార్చారు. దిగుమతి సుంకాన్ని 15 శాతానికి పెంచుతానని తెలిపారు. ట్రేడ్ యాక్ట్ – 1974లోని సెక్షన్ 122 ప్రకారం అమెరికా వాణిజ్య లోటును పూడ్చుకునేందుకు ఈ సుంకం వసూలును అమలు చేస్తానన్నారు. 150 రోజుల పాటు ఈ కొత్త సుంకం రేటు అమల్లో ఉంటుందని అమెరికా అధ్యక్షుడు చెప్పారు. సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ఈవిధంగా సుంకాలను ఎడాపెడా పెంచితే చట్టపరమైన సవాళ్లను, న్యాయపరమైన చిక్కులను ఎదుర్కోవాల్సి వస్తుందని ట్రంప్‌కు తెలుసు. అయినప్పటికీ ఆయన ఏ మాత్రం సంకోచించకుండా సుంకాన్ని 15 శాతానికి పెంచడం గమనార్హం.

రూ.15.88 లక్షల కోట్ల రీఫండ్ గండం

సుప్రీం కోర్టు తీర్పు ఎఫెక్ట్ అమెరికా ఖజానాపైనా పడే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. ప్రపంచ దేశాలపై అధిక సుంకాల బాదుడుతో ట్రంప్ సర్కారు ఆర్జించిన ఆదాయంలో రూ.15.88 లక్షల కోట్లను రీఫండ్ చేయాల్సి రావచ్చని పలువురు నిపుణులు అంటున్నారు. అధిక దిగుమతి సుంకాల విధింపు వల్ల ప్రస్తుతానికి ప్రతిరోజు రూ.4,538 కోట్లు చొప్పున అమెరికా ఖజానాలోకి చేరుతున్నాయని వారు గుర్తు చేస్తున్నారు. 15 శాతం సుంకాల కొత్త లెక్క అమల్లోకి వస్తే, ప్రతిరోజూ అమెరికాకు వస్తున్న ఆదాయం చాలావరకు తగ్గిపోతుందని చెబుతున్నారు. గతంలో అమెరికా అధ్యక్షులుగా వ్యవహరించిన ఏ ఒక్కరు కూడా సెక్షన్ 122ను ప్రయోగించలేదు. చట్టపరమైన సవాళ్లు ఎదురవుతాయనే ఆందోళన వల్లే ఆ సెక్షన్‌ను అమలు చేసేందుకు గత దేశాధ్యక్షులు సంకోచించి ఉంటారనే అభిప్రాయం పరిశీలకుల్లో వ్యక్తమవుతోంది. మొత్తం మీద అమెరికా సుప్రీంకోర్టు తీర్పు వల్ల చైనా, భారత్, జపాన్, దక్షిణ కొరియా, తైవాన్ లాంటి కీలకమైన ఆసియా దేశాలకు భారీ ఊరట లభించింది. వాటిపై ట్రంప్ పెంచిన సుంకాలు చెల్లుబాటు కాని పరిస్థితి ఏర్పడింది.




## వరుస ప్రమాదాల బారిన తేజస్ ఫైటర్ జెట్లు

**ఇప్పటివరకు మూడు ప్రమాదాలు-ముందు జాగ్రత్తగా 30 సింగిల్ సీట్ విమానాలు తాత్కాలికంగా నిలిపివేత-ఇటీవల రన్‌వే దాటిన తేజస్ జెట్, ఫైలట్ సురక్షితం- డెలివరీల ఆలస్యం మధ్య హెచ్‌ఏఎల్‌పై ఒత్తిడి**



న్యూఢిల్లీ : స్వదేశీ యుద్ధవిమానం తేజస్ మళ్లీ ప్రమాద వార్తల్లో నిలిచింది. ఫిబ్రవరి 7వ తేదీన సరిహద్దు ప్రాంతానికి సమీపంలోని వాయుసేన ఎయిర్‌బేస్‌లో ల్యాండింగ్ సమయంలో తేజస్ ఫైటర్ జెట్ రన్‌వేను దాటి వెళ్లడంతో విమానం నిర్మాణ భాగాలకు నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఆ ఘటనలో ఫైలట్ ముందస్తు జాగ్రత్త పడడంతో సురక్షితంగా బయటపడ్డాడు.

**తేజస్ ఫైటర్ జెట్లను భారత్ పక్కన పెట్టిందా?**

బ్రేక్ వ్యవస్థలో లోపం కారణంగానే ఆ ప్రమాదం జరిగి ఉండొచ్చని వర్గాలు చెబుతున్నాయి. ఆ ఘటనపై అధికారిక ప్రకటన విడుదల చేయకపోయినా, భారత వాయుసేన ముందు జాగ్రత్త చర్యగా తమ వద్ద ఉన్న దాదాపు 30 సింగిల్‌సీట్ తేజస్ విమానాలను తాత్కాలికంగా పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. ప్రతి విమానాన్ని సాంకేతికంగా పూర్తిగా తనిఖీ చేసి భద్రతా ప్రమాణాలు పరిశీలిస్తున్నట్లు సమాచారం.

**తేజస్ అంటే ఏమిటి?**

హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తయారు చేసిన ఎల్‌సీఏ తేజస్ ఒక సింగిల్ ఇంజిన్, మల్టీ రోల్ ఫైటర్ జెట్. దీన్ని ఏరానాటికల్ డెవలప్మెంట్ ఏజన్సీ అభివృద్ధి చేసింది. గగనతల రక్షణ, సముద్ర పర్యవేక్షణ, కచ్చితమైన దాడులు వంటి అనేక మిషన్లకు అనువుగా ఆ విమానాన్ని రూపొందించారు. 2003లో అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయూ దీనికి తేజస్ అనే పేరు పెట్టారు. సంస్కృతంలో తేజస్ అంటే కాంతి, శక్తి అనే అర్థం.

**ఇప్పటివరకు ఎన్ని ప్రమాదాలు జరిగాయంటే?**

తేజస్ విమానాలు 2016 నుంచి వాయుసేనలో సేవలు అందిస్తున్నాయి. ఇప్పటివరకు మూడు ప్రధాన ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. మొదటి ఘటన 2024 మార్చిలో రాజస్థాన్లోని జైసల్మేర్ సమీపంలో జరిగింది. ఆపరేషనల్ ట్రైనింగ్ సమయంలో తేజస్ విమానం కూలిపోయింది. అయితే పైలట్ సురక్షితంగా బయటపడ్డాడు. ఆ ఘటనపై విచారణ కమిటీని నియమించారు.

**రెండో ప్రమాదం ఎక్కడ జరిగిందంటే?**

రెండో ప్రమాదం 2025 నవంబర్‌లో దుబాయ్ ఎయిర్షోలో జరిగింది. ఎయిర్ డెమోన్స్ట్రేషన్ సమయంలో విన్యాసాలు చేస్తుండగా విమానం అదుపు తప్పి నేలమీద పడిపోయింది. ఈ ఘటనలో పైలట్ ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. దీనిపై కూడా విచారణ చేపట్టారు. ఇప్పుడు తాజా ఘటన మూడోది. అయితే ఇది క్రాష్ కాకపోయినా, రన్‌వే దాటడం వల్ల విమానం దెబ్బతినడం ఆందోళన కలిగిస్తోంది.

**తేజస్ విమానాల డెలివరీలపై ప్రభావం?**

ఇప్పటికే తేజస్ తయారీ, సరఫరా విషయంలో ఆలస్యం జరుగుతోంది. 2021లో రక్షణ మంత్రిత్వ శాఖ 83 తేజస్ ఎం కె -1కె జెట్ల కొనుగోలుకు భారీ ఒప్పందం కుదుర్చుకుంది. తర్వాత మరిన్ని 97 విమానాలకు మరో ఒప్పందం జరిగింది. కానీ ఇంజిన్ల సరఫరాలో జాప్యం కారణంగా ఉత్పత్తి షెడ్యూల్ వెనుకబడింది. ముఖ్యంగా జీఈ ఎయిర్స్పేస్ ఇంజిన్ల డెలివరీల్లో ఆలస్యం కావడం ప్రధాన కారణమని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజా ప్రమాదం తేజస్పై మరింత ఒత్తిడి తీసుకువచ్చే అవకాశముంది.

**సాంకేతిక తనిఖీలు పూర్తయిన తర్వాత మళ్లీ**

అయినప్పటికీ, వాయుసేన వర్గాలు తేజస్‌పై పూర్తి విశ్వాసమే ఉందని, భద్రతా ప్రమాణాలను మరింత కఠినంగా అమలు చేస్తామని చెబుతున్నాయి. తేజస్ జెట్లను పూర్తిగా పక్కన పెట్టినట్లు ప్రచారం జరుగుతున్నా, అది తాత్కాలిక జాగ్రత్త చర్య మాత్రమేనని స్పష్టం చేస్తున్నాయి. సాంకేతిక తనిఖీలు పూర్తయిన తర్వాత మళ్లీ సేవల్లోకి తీసుకొస్తారు. స్వదేశీ యుద్ధవిమానంగా దేశ గర్వంగా నిలిచిన తేజస్ ప్రాజెక్ట్‌కు ఘటనలు సవాళ్లుగా మారినా, లోపాలను సరిదిద్దుతూ మరింత మెరుగైన భద్రతతో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా వాయుసేన కృషి చేస్తోంది.

## ఇప్పటికే మూడో ప్రపంచ యుద్ధాన్ని ప్రారంభించిన పుతిన్

**నేటితో రష్యా- ఉక్రెయిన్ యుద్ధానికి నాలుగేళ్లు పూర్తి**

**ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ కీలక వ్యాఖ్యలు**




న్యూఢిల్లీ : నాలుగేళ్లుగా సాగుతున్న రష్యా- ఉక్రెయిన్ యుద్ధంపై అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇప్పటికే మూడో ప్రపంచ యుద్ధాన్ని ప్రారంభించినట్లు తాను భావిస్తున్నానని వెల్లడించారు. కానీ ఈ వివాదం పెరగకుండా ఉండేందుకు తాము ఎంతో కృషి చేస్తున్నామని వివరించారు. 2022 ఫిబ్రవరి 24న ప్రారంభమైన ఉక్రెయిన్‌పై రష్యా పూర్తి స్థాయి దండయాత్రకు నాలుగు సంవత్సరాలు పూర్తి కానున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్–రష్యా యుద్ధంపై చాలా మందికి భిన్నమైన అభిప్రాయాలు ఉన్నాయని, కానీ తన దృష్టిలో ఈ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందన్నారు.

"మూడో ప్రపంచ యుద్ధంపై అందరికీ భిన్నమైన అభిప్రాయాలు ఉన్నాయి. అయితే, పుతిన్ ఇప్పటికే ప్రారంభించాడని నేను నమ్ముతున్నాను. ఇప్పటివరకు ఆయన ఎంత భూభాగాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆయన్ని ఎలా నిలవరించాలి? అనేదే ప్రస్తుతం మన ముందు ఉన్న ప్రశ్న. అయితే, ఇక్కడ మనం రష్యాను గెలవకుండా నిరోధించడానికి కాదు. రష్యా ప్రజల జీవితాలను మార్చి తన స్వంత ప్రపంచాన్ని సృష్టించాలని అనుకుంటుంది. అందుకే పుతిన్ ఈ యుద్ధాన్ని ఇప్పటికే ప్రారంభించాడని నేను నమ్ముతున్నాను. దీనిని పూర్తి స్థాయి మూడో ప్రపంచ యుద్ధంగా మార్చకుండా మేము ఆయన్ని అడ్డుకుంటాము. ఇప్పుడు మనం పుతిన్‌ను ఆపినా, ఉక్రెయిన్‌ను ఆక్రమించకుండా నిరోధించినా మొత్తం ప్రపంచం విజయం సాధించనట్లే అని నేను నమ్ముతున్నాను. ఎందుకంటే పుతిన్ కేవలం ఉక్రెయిన్‌తో ఆగడు." అని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్ స్కీ, అన్నారు.

అంతర్జాతీయ భాగస్వాముల పట్ల జెలెన్ స్కీ నిరాశ

ఉక్రెయిన్ వైమానిక, రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడం తమ అత్యంత ముఖ్యమైన సవాళ్లలో ఒకటిగా ఉందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్ స్కీ వెల్లడించారు. అయితే, ఉక్రెయిన్ దేశీయంగా అధునాతన వాయు, రక్షణ వ్యవస్థలను ఉత్పత్తి చేయడానికి అనుమతించే లైసెన్స్‌లను అంతర్జాతీయ భాగస్వాములు ఇంకా మంజూరు చేయకపోవడం పట్ల ఆయన నిరాశ వ్యక్తం చేశారు. రష్యా దాడులకు వ్యతిరేకంగా ఉక్రెయిన్ తన రక్షణను బలోపేతం చేయడంలో కొనసాగుతున్న సవాళ్లను జెలెన్ స్కీ వివరించారు.

"ప్రస్తుతం వైమానిక రక్షణ అత్యంత సవాలుతో కూడిన సమస్యగా మారింది. దురదృష్టవశాత్తు మా భాగస్వాములు ఇంకా ఈ వ్యవస్థలను మనమే ఉత్పత్తి చేసుకోవడానికి లేదా కనీసం మన వద్ద ఉన్న వ్యవస్థల కోసం క్షిపణులను తయారు చేయడానికి అనుమతించే లైసెన్స్‌లను మంజూరు చేయలేదు. ఇప్పటివరకు మేము ఆ విషయంలో విజయం సాధించలేదు. ఈ యుద్ధంలో ఉక్రెయిన్‌ను ఎలా బలోపేతం చేయగలం? గగనతలాన్ని మూసివేసి పౌరులను రక్షిస్తే మన దేశం సురక్షితంగా ఉంటుంది. మన ప్రజలు పని చేస్తున్నారు. పిల్లలు పాఠశాల్లో ఉన్నారు, ఆర్థిక వ్యవస్థ నడుస్తోంది. మన వద్ద పన్నుల ద్వార వచ్చిన డబ్బు ఉంది. వాటితో సైన్యాన్ని బలోపేతం చేస్తాము. అయితే, కనీసం క్షిపణులకైనా మాకు లైసెన్స్‌లు అవసరం. కానీ, దురదృష్టవశాత్తు ఇది ఇంకా జరగలేదు." అని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్ స్కీ అన్నారు.

## మోస్ట్ వాంటెడ్ డ్రగ్ మాఫియా డాన్ హతం


వాషింగ్టన్ : మోస్ట్ వాంటెడ్ డ్రగ్ మాఫియా డాన్ నెమెసియో ఒసెగుయెరా అలియాస్ 'ఎల్ మెంచో' హతమయ్యాడు. ఆదివారం జరిగిన ఆపరేషన్‌లో అతడిని మట్టుబెట్టినట్లు మెక్సికో ఆర్మీ వెల్లడించింది. దీంతో ఆ దేశంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగాయి. 59 ఏళ్ల ఎల్ మెంచోను పట్టుకోవడం కోసం మెక్సికో సైన్యం నిన్న ఆపరేషన్ చేపట్టింది. అమెరికా నిఘా వర్గాల సమాచారంతో జాలిస్కో రాష్ట్రంలోని తపాల్ప పట్టణంలో అతడు నక్కిన ప్రాంతాన్ని చుట్టుముట్టి సోదాలు చేపట్టింది. ఈ క్రమంలోనే మెంచో అనుచరులు కాల్పులు జరపగా.. సైన్యం ఎదురుదాడి చేసింది. ఈ భీకర ఆపరేషన్‌లో మెంచో తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని పట్టుకుని ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందినట్లు మెక్సికో సైన్యం వెల్లడించింది.

ఎల్ మెంచోతో పాటు అతడి ముఠాకు చెందిన మరో ఆరుగురు ఈ ఆపరేషన్‌లో మరణించినట్లు అక్కడి సైన్యం తెలిపింది. ఈ ఘటనతో మెక్సికోలోని పలు రాష్ట్రాల్లో హింసాత్మక ఆందోళనలు చెలరేగాయి. మాఫియా డాన్ అనుచరులు పలు ప్రాంతాల్లో వాహనాలను తగలబెట్టారు. రహదారులను దిగ్బంధించారు. సూపర్ మార్కెట్లు, బ్యాంకులను తగలబెట్టారు.

ఎల్ మెంచో 2009లో జాలిస్కో న్యూజనరేషన్ కార్టెల్ స్పానిష్‌లో అనే మాదకద్రవ్యాల ముఠాను ఏర్పాటు చేశాడు. గత దశాబ్ద కాలంలో మెక్సికోలో అత్యంత శక్తిమంతమైన నేర సిండికేట్‌గా మారాడు. అమెరికాకు ప్రధాన డ్రగ్స్ అక్రమ రవాణాదారుగా ఎదిగాడు. జాలిస్కో కార్టెల్‌ను అగ్రరాజ్యం ఉగ్ర సంస్థగా పరిగణించింది. మెంచో తలపై 15 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.136 కోట్లు) రివార్డు ప్రకటించింది. తాజా పరిణామాలపై వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ స్పందించారు. "ఎల్ మెంచోను పట్టుకోవడం కోసం మెక్సికో ప్రభుత్వానికి అమెరికా ఇంటెలిజెన్స్ సహకారం అందించింది. అతడు మా దేశానికి ఫెంటనిల్‌ను అక్రమంగా



తరలిస్తున్నాడు. ఇలాంటి నార్కో టెర్రరిస్ట్‌లను అగ్రరాజ్యం ఎన్నటికీ సహించబోదు" అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.







## జగన్‌కూ టికెట్ కొంటా

● క్రికెట్ మ్యాచ్ చూస్తానంటే రమ్మనండి
● అసెంబ్లీ లాబీలో మీడియాతో లోకేశ్ చిట్ చాట్



అమరావతి: వైకాపా హయాంలో సాక్షి, భారతి సిమెంట్స్ రూ.1000 కోట్లు లబ్ధి పొందాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో ఆయన చిట్చాట్గా మాట్లాడారు.“ హెరిటేజ్ ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుంచి లబ్ధి పొందలేదు. కిలో నెయ్యి రూ.360కి ఎక్కడ దొరికినా అది కల్తీయే. మార్కెట్లో రూ.1000పైన ఉంటే.. రూ.360కి ఇచ్చేది కల్తీ కాక మరేంటి? ఇందాపూర్ డెయిరీ.. హెరిటేజ్కు కో కంపెనీ అనడం విడ్డూరంగా ఉంది. కో కంపెనీ అనేది ఉండదనే విషయం బొత్సకు తెలియదా? ఆధారాలు లేకున్నా..హెరిటేజ్పై సెబీకి ఫిర్యాదు చేశారు.మ్యాచ్ చూడడానికి స్టేడియంకు వెళ్లాలా అని జగన్ అంటున్నారు. టీ20 ప్రపంచకప్లో ఇండియా ఫైనల్కు చేరితే తప్పనిసరిగా వెళ్తా. మ్యాచ్ చూసేందుకు వస్తానంటే పులివెందుల ఎమ్మెల్యేకూ టికెట్ తీసుకుంటా” అని నారా లోకేశ్ అన్నారు. బడ్జెట్లో చర్చ కావాలని మండలిలో వైకాపా సభ్యులు అనడం హాస్యాస్పదంగా ఉందని, చర్చ కోరుకున్న వాళ్లు 4 రోజులు సభను ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు.

## రాజమండ్రి ఘటనపై వైయస్ జగన్ దిగ్భ్రాంతి



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి ఇప్పటికే నలుగురు మృతి చెందగా, మరికొందరు తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న ఘటనపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆహార భద్రతపై నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలకు ముప్పు తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి అత్యుత్తమ వైద్యసేవలు అందేలా చూడాలని, వారి ఆరోగ్య పరిస్థితిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని జగన్ కోరారు. వైద్య ఆరోగ్యశాఖ ఈ ఘటనపై వెంటనే దృష్టి సారించి బాధితులకు సమగ్ర వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే నిపుణుల బృందాలను నియమించి పూర్తి స్థాయి వైద్య సేవలు కల్పించాలని ఆయన అన్నారు.ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే వారిపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఆహార భద్రతా ప్రమాణాల అమలులో మరింత కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని జగన్ స్పష్టం చేశారు.

## కల్తీ పాలు బాధితులకు న్యాయం చేయాలి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం సృష్టించిన రాజమండ్రిలో కల్తీ పాలు కల్తీ పాల బాధితులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. విషపూరిత పాల సరఫరాతో ప్రజలు మృతి చెందిన ఘటన ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించిందని ఆమె అన్నారు. విషపూరిత పాలు సేవించి రెండు రోజుల వ్యవధిలో నలుగురు మృతి చెందడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. కిడ్నీ సమస్యలతో పరిస్థితి విషమించి ఎనిమిది మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని, వారి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని తెలిపారు.మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని షర్మిలా రెడ్డి చెప్పారు. ఆసుపత్రుల్లో ప్రాణాలతో పోరాడుతున్న వారికి తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అవసరమైతే ప్రత్యేక వైద్య బృందాలను నియమించి పూర్తి స్థాయి చికిత్స కల్పించాలని సూచించారు.చనిపోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, తక్షణ ఆర్థిక సహాయం ప్రకటించాలని ఆమె కోరారు. కల్తీ పాలు సరఫరా వెనుక ఉన్న అసలు కారణాలను బయటపెట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉన్నత స్థాయి కమిటీని నియమించి సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఆమె అన్నారు.

ఇలాంటి ఘటనల్లో బాధితుల సంఖ్య పెరగకుండా తక్షణమే మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి, అనుమానిత ప్రాంతాల్లో వైద్య పరీక్షలు నిర్వహించాలని షర్మిలా రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు.

## మండలి ఛైర్మన్ ఛాంబర్ ముందు వైసీపీ ధర్నా

### వీడియో వివాదంపై కూటమి ప్రభుత్వాన్ని నిలదీసిన వైయస్ ఆర్ సీపీ ఎమ్మెల్సీలు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి శాసన మండలిలో వీడియో వివాదం మరింత ముదిరింది. మండలి ఛైర్మన్ ఛాంబర్ ముందు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ధర్నాకు దిగారు. శుక్రవారం జరిగిన మండలి సమావేశానికి సంబంధించిన ఎడిటింగ్ వీడియోను టీడీపీ నేతలు విడుదల చేయడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, పూర్తి ఫుటేజ్ను విడుదల చేయాలని వైయస్ఆర్సీపీ ఎమ్మెల్సీలు డిమాండ్ చేశారు.ఈ అంశంపై మండలి ఛైర్మన్కు వైయస్ఆర్సీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ఫిర్యాదు చేశారు. అనంతరం ఇతర ఎమ్మెల్సీలు కూడా ఛైర్మన్ను కలిసి మొత్తం వీడియో ఫుటేజ్ను బయటపెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో ఛైర్మన్ అసెంబ్లీ అధికారులను పూర్తి ఫుటేజ్ సమర్పించాలని ఆదేశించినట్లు సమాచారం. అయితే సంబంధిత అధికారులు “ఫుటేజ్ అందుబాటులో లేదు” అంటూ సమాధానం ఇవ్వడం వివాదానికి తావిచ్చింది.

ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అడ్డంగా బుక్కైందని వైయస్ఆర్సీపీ సభ్యులు ఆరోపించారు. శాసనమండలిలో వైయస్ఆర్సీపీ ఎమ్మెల్సీలు పాదరక్షలు విడిచి శ్రీవారి చిత్రపటాలను చేతులతో పట్టుకున్న దృశ్యాలు బయటకు వస్తాయనే భయంతోనే పూర్తి ఫుటేజ్ను దాచిపెడుతున్నారా? అంటూ వారు ప్రశ్నించారు.

ఈ ఘటనపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మండలి వ్యవహారాల పారదర్శకతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పూర్తి వీడియో విడుదల చేసి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని వైయస్ఆర్సీపీ ఎమ్మెల్సీలు డిమాండ్ చేస్తున్నారు.

### శ్రీవారి లడ్డూ కల్తీపై

# అసెంబ్లీలోఆధారాలతో నిజాలు బయటపెడతాం

● శ్రీవారి లడ్డూ కల్తీ పై పూర్తి వివరాలను అసెంబ్లీలో వెల్లడిస్తాం
● వాస్తవాలను అసెంబ్లీ వేదికగా బయటపెడతాం
● రాజకీయలబ్ధి కోసం దేవుడిని రోడ్డు మీదకు తెచ్చారు ● విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో జరిగిన అపచారానికి సంబంధించి కీలక వాస్తవాలను అసెంబ్లీ వేదికగా బహిర్గతం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. సోమవారం ప్రారంభమైన బడ్జెట్ సమావేశాల ఎనిమిదవ రోజు అసెంబ్లీ లాబీల్లో మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో కలియుగ దైవానికి జరిగిన మహాపచారంపై పూర్తి వివరాలను మంగళవారం సభ ముందుంచుతామని స్పష్టం చేశారు.“శ్రీవారి లడ్డూ కల్తీ వ్యవహారంలో దోషులెవరో, కల్తీ నెయ్యి వినియోగం వెనుక ఉన్న అసలు వాస్తవాలేమిటో ఆధారాలతో సహా బయటపెడతాం. ప్రజల విశ్వాసాలకు భంగం కలిగేలా జరిగిన ఘటనపై ఎలాంటి సందేహాలు మిగలకుండా పూర్తి వివరాలు వెల్లడిస్తాం” అని లోకేశ్ పేర్కొన్నారు.తిరుమలలోని తిరుమల తిరుపతి దేవస్థానాలు ఆధ్వర్యంలో తయారయ్యే శ్రీవారి లడ్డూ ప్రసాదం ప్రపంచవ్యాప్తంగా కోట్లాది భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక. అలాంటి ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడారన్న ఆరోపణలు గతంలో దేశవ్యాప్తంగా సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్) తన విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించినట్లు సమాచారం.

అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా వైసీపీ ఎమ్మెల్యేలు తప్పించుకుంటున్నారని మంత్రి లోకేశ్ తీవ్రంగా విమర్శించారు. “చట్టసభకు రావడం, ప్రజా సమస్యలపై చర్చించడం శాసనసభ్యుల ప్రాథమిక బాధ్యత. అసెంబ్లీకి రమ్మని ఎవరూ బొట్టుపెట్టి పిలవరు. సభను బహిష్కరించడం ద్వారా ప్రజలకు ఏ సందేశం ఇస్తున్నారు?” అని ప్రశ్నించారు.కేవలం రాజకీయ లబ్ధి కోసం దేవుడిని సైతం రోడ్డు మీదకు తీసుకురావడం బాధాకరమని, దేవుడి ఫొటోలతో చట్టసభల ప్రాంగణంలో ర్యాలీలు నిర్వహించడం అత్యంత అభ్యంతరకరమని వ్యాఖ్యానించారు. దేవాలయాలపై రాజకీయాలు చేయడం తగదని, భక్తుల భావోద్వేగాలను గౌరవించాలని సూచించారు.ఇదిలా ఉంటే, తమ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వైసీపీ నేతలు వాదిస్తున్నారు. గతవై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఎలాంటి తప్పు జరగలేదని వారు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే నివేదికపై రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. శ్రీవారి లడ్డూ వంటి అత్యంత పవిత్రమైన ప్రసాదంపై వచ్చిన ఆరోపణలు భక్తుల్లో ఆందోళన కలిగించాయి. అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం వెల్లడించబోయే వాస్తవాలు ఈ వివాదానికి తెరదించగలవా? లేదా రాజకీయంగా మరింత మంట రాజేస్తాయా? అన్నది ఆసక్తికరంగా మారింది.



# దళిత ద్రోహి జగన్

● అతని ఐదేళ్ల పాలనలో దళితుల ఊచకోత ● దళితుని హత్య చేసిన అనంతబాబును కాపాడేందుకు అనేక ప్రయత్నాలు చేశాడు.● తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి దళిత ద్రోహి జగన్ – అతని ఐదేళ్ల పాలనలో దళితుల ఊచకోత కోసారని పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. సోమవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “జగన్ రెడ్డి ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించాడు. ఆయన ఐదేళ్ల పాలనలో దళిత వ్యతిరేకిగా ముద్ర పడ్డాడు. దళిత ద్రోహిగా తనని తానే రుజువు చేసుకున్నాడు. దళితులు మాకు మేనమామలు.. మాకు బంధుత్వం ఉందని చెప్పి.. పదేపదే చెప్తు ఉంటాడు. అదంతా కూడా అబద్ధమే. ఆయన బంధువుల అభివృద్ధికి ఎప్పుడూ కూడా కాంక్షించలేదు.. దళితులను ఊచకోత కోసిన వ్యక్తి జగన్ రెడ్డి. జగన్ రెడ్డి పాలనలో దళితులు అనేక ఇబ్బందులకు గురై చాలా బాధలు పడ్డారు. అనంతబాబు ఒక దళితుడిని చంపి.. శవాన్ని డోర్ డెలివరి చేసిన కేసులో ఖాకీ -- ఖద్దర్ రెండు కుమ్మక్కైయ్యాయని నిన్న కాక మొన్న సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. దీని వల్ల దళితులకు అన్యాయం జరిగింది. కేసు సజావుగా సాగలేదు. కేసు దర్యాప్తు నానా విధాలుగా నడిచింది. బాధ్యుల మీద చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. సుప్రీం కోర్టు వ్యాఖ్యలు చూసిన తరువాత దళితులు మీకు ఎలా బంధువులు జగన్ రెడ్డి గారు..? దళితులు ఏ రకంగా మేనమామలు జగన్ రెడ్డి గారు..? జగన్ రెడ్డి దళితులను అసహించుకున్నారు. దళితులను వేటాడి.. వెంటాడి.. బలి తీసుకున్నారు. అనంతబాబు దళితుడిని చంపి.. డోర్ డెలివరీ చేసి.. “బతికి ఉంటే ఆసుపత్రికి తీసుకువెళ్లండి.. చస్తే స్మశానానికి తీసుకువెళ్లండి” అని అహంకారంలో మాట్లాడాడు. దీనికి కారణం జగన్ రెడ్డి వత్తాసు, మద్దతే కారణం. సుప్రీం కోర్టు ఆదేశించిన నేపథ్యంలో దళితుల అభివృద్ధిని కోరుకునే సీఎం చంద్రబాబు నాయుడు గారు ఇప్పటికే నాలుగురు పోలీసు అధికారులను సస్పెండ్ చేశారు. దానితో సరిపోలేదు.. అసలు పోలీసు అధికారి అనాటి ఎస్పీ రవీంద్రనాథ్ బాబు. అనంతబాబు తన చుట్టం అయినట్లు, తన తమ్ముడే ఈ హత్య చేసి రక్షించినట్లుగా వ్యవహరించాడు. ముద్దాయి కూడా అనంతబాబు గారు అని వ్యాఖ్యానించడం.. అతను ఏ రకంగా ఈ కేసులో అనంతబాబు రక్షించడానికి తాపత్రయపడ్డాడో అర్థమైంది. దళితులందరూ కూడా ఆ ఎస్పీపై కోపంగా ఉన్నాయి. ఎస్పీ తీరుతో మేమంతా రోడ్ల మీదకు వచ్చి అందోళనలు చేశాం. అనాడు ఐజీగా ఉన్న వ్యక్తి ఈ కేసును పర్యవేక్షించాడు. అనాడు డీజీపీగా వ్యక్తి డీజీపీగా ఉండే అర్హత ఉందా...? అని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఇప్పటికే సంబంధిత నలుగురు పోలీసు అధికారులను సస్పెండ్ చేసినందుకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాం. ఎస్పీ రిటైర్ అయ్యాడు. అక్కడి రేంజ్ ఐజీ కూడా ముద్దాయికే మద్దతు పలికాడు. అసలు ఎవరినీ కూడా వదలటానికి వీల్లేదు.. రాష్ట్రానికి డీజీపీగా ఉండి.. కేసును నీరుగార్చారు. వీరందరిపై కూడా చర్యలు తీసుకోవాలి. అంతేకాకుండా జగన్ రెడ్డి అధికార దాహనికి గురైన దళిత బాధితులు చాలా మంది ఉన్నారు. వారందరి కేసులను కూడా పున:సమీక్షించాలని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని కోరుతున్నాం. అవసరమైతే ఒక కమీషన్ వేయండి.. ఒక కమిటీ వేయండి.. ఒక సిట్ వేయండి.. అనాడు డాక్టర్ సుధాకర్ కావొచ్చు.. శిరోముండనానికి గురైన వరప్రసాద్ కావొచ్చు. రాజమండ్రిలో పోలీసు స్టేషన్ వెనుకే ఉన్న ఒక గదిలో మానభంగానికి గురైన దళిత మహిళ కావొచ్చు. మాస్క్ పెట్టుకోలేదని చావకొట్టిన కిరణ్ కుమార్ కావొచ్చు.. మద్యం రేట్లు పెరిగాయి.. కల్తీ మద్యం అని వ్యాఖ్యానించి చనిపోయిన ఓం ప్రతాప్ కావొచ్చు.. జగన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన పులివెందులలో మానభంగానికి గురై, హత్యకు గురైన నాగమణి కావొచ్చు.. ఇటువంటి కేసుల మీద సిట్ ను ఏర్పాటు చేసి దళితులకు న్యాయం చేయాలి. జగన్ రెడ్డి పాలనలో దళితుల చాలా అన్యాయానికి గురైయ్యారు. సీఎంగా ఉన్న జగన్ రెడ్డే దళిత వ్యతిరేకి. కనుక, ఆయన పాలనలో కాలంలో కొన్ని కేసులను బయటకు తీసి సిట్ వేసి సమీక్షించి ఏ రకంగా పోలీసు అధికారుల మీద చర్యలు తీసుకున్నారో.. ఏ రకంగా అ కేసులను నీరుగార్చి సరైన రీతిలో దర్యాప్తు చేయకుండా.. ఖాకీ -- ఖద్దర్ ఏ రకంగా దళితులకు అన్యాయం చేశారో.. సమీక్షించి సిట్ చేసి దర్యాప్తు చేయాలని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని కోరుతున్నాం. జగన్ రెడ్డి పాలనలో ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని నీరుగార్చారు. జగన్ రెడ్డి దళిత వ్యతిరేకి.. దళితుల అభ్యున్నతి పట్ల జగన్ రెడ్డి ఏ మాత్రం కూడా చిత్తశుద్ధి లేదు. అనాడు జగన్ రెడ్డి అదేశించాడు.. కాకినాడ ఎస్పీ పాటించాడు.. ఫలితం కేసు నీరుగారిపోయింది. ముద్దాయి డిఫాల్ట్ బెయిల్ మీద బయటకు వచ్చాడు. జగన్ రెడ్డి పాలనలో ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు సరిగ్గా సాగాలేదు. జగన్ రెడ్డి సీఎం అయిన తరువాత చంద్రబాబు నాయుడు పాలనలో దళితుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకువచ్చిన 27 పథకాలను రద్దు చేశాడు. ఎస్సీ కార్పొరేషన్ను నిర్వీర్యం చేశారు. జగన్ రెడ్డి పాలనలో దళితుల మీద దాడులు పెరిగాయని రాజ్యసభలో అనాటి కేంద్ర మంత్రి చెప్పారు. కేంద్ర మంత్రే ఈ రకంగా చెప్తే జగన్ రెడ్డి దళిత ద్రోహి కాదా..? దళిత వ్యతిరేకి కాదా..? దళితులను ఊచకోత కోయించిన వ్యక్తి కాదా..? అని అడుగుతున్నా. జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో 56,981 మంది దళితుల మీద దాడులు జరిగాయి. 192 మంది దారుణంగా హత్యకు గురైయ్యారు. కాదని చెప్పే ధైర్యం జగన్ రెడ్డికి ఉందా..? అనంతబాబు మీద జగన్ రెడ్డి చూపించిన ప్రేమ దళితులకు ఎంత ద్రోహం చేసిందనే విషయాన్ని ఆలోచన చేసుకోవాలి. అత్మపరిశీలన చేసుకోవాలి. హత్య కేసులో ముద్దాయిగా ఉన్న వ్యక్తి జైలు నుంచి బెయిల్ మీద బయటకు వస్తే మీరు చేసిన హంగామా ఎంత వరకు సబబు జగన్ రెడ్డి..? దళితులు ఎవరూ కూడా జగన్ రెడ్డి మాటలు నమ్మి మోసపోవద్దు.. ఛార్జిషిట్ లో ఏ1గా అనంతబాబు, ఏ2గా అనంత లక్ష్మీ దుర్గ అలీయస్ రోజా (అనంతబాబు భార్య)గా పేర్కొన్నారు. దర్యాప్తు చాలా బాగా చేశారు. సాక్ష్యాదారాలను బాగా సేకరించారు. ఈ కేసులో అనంతబాబు, అతని భార్య ఎట్టిపరిస్థితుల్లో కూడా తప్పించుకోలేరు” అని అన్నారు.

# తిరుమల లడ్డూ కల్తీ కేసు

● సుప్రీంకోర్టు తీర్పుతో కూటమికి బలం... ● అసెంబ్లీ వేదికగా రాజకీయ పోరు
● అనూహ్యంగా మడమ తిప్పిన వైసీపీ ● రెండు రోజుల పులివెందుల పర్యటనకు వైఎస్ జగన్
నేడు అసెంబ్లీలో చర్చ



ఎం.గణేశ్, సూర్య ప్రధాన ప్రతినిధి తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ వివాదం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అపూర్వమైన వేడి రేపుతోంది. ధార్మిక భావోద్వేగాలు, పరిపాలనా బాధ్యత, నాణ్యతా ప్రమాణాలు, రాజకీయ ప్రతిష్ట అన్నీ కలిసిపోయిన ఈ అంశం ఇప్పుడు కూటమి ప్రభుత్వం--వైసీపీ మధ్య ప్రతిష్ఠాత్మక పోరాటంగా మారింది. తాజా పరిణామాలు కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా మారుతున్నాయనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభం నుంచే తిరుమల లడ్డూ తయారీలో ఉపయోగించిన నెయ్యి నాణ్యతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. భక్తుల విశ్వాసాన్ని కాపాడటం ప్రభుత్వ ధర్మమని స్పష్టం చేస్తూ, నాణ్యతా ప్రమాణాల్లో ఎలాంటి రాజీ ఉండదని హెచ్చరించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ ఈ అంశాన్ని మరింత భావోద్వేగ స్థాయికి తీసుకెళ్లారు. హిందూ ధర్మ పవిత్రతను కాపాడాల్సిన అవసరాన్ని ప్రస్తావిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. తిరుమల వంటి మహాక్షేత్రంలో జరిగే ప్రతి చర్య విశ్వాసంతో ముడిపడి ఉందని, అందువల్ల బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని ప్రకటించారు. టీటీడీ అధికారులు, నిఘా సంస్థలు సమర్పించిన నివేదికల్లో లడ్డూ తయారీలో వినియోగించిన నెయ్యి సరఫరా, టెండర్ ప్రక్రియ, ప్రయోగశాల పరీక్షల అంశాలు ప్రస్తావనకు వచ్చినట్లు ప్రభుత్వం అసెంబ్లీలో వెల్లడించింది. ఈ క్రమంలో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ కాలంలో తీసుకున్న పరిపాలనా నిర్ణయాలపై కూడా ప్రశ్నలు లేవనెత్తింది. నాణ్యత నియంత్రణ వ్యవస్థ సక్రమంగా పనిచేసిందా? సరఫరాదారుల ఎంపికలో ప్రమాణాలు పాటించబడాయా? అన్న అంశాలపై అధికార పక్షం సందేహాలు వ్యక్తం చేసింది.

దీనికి ప్రతిగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. లడ్డూ తయారీ ప్రక్రియ పర్యవేక్షణ కఠినంగా ఉంటుందని, రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆరోపించింది. ఒక దశలో అధికార--ప్రతిపక్ష నేతల ప్రకటనలు పరస్పరం విరుద్ధంగా ఉండటంతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. ఏది నిజం? ఏది రాజకీయ విమర్శ? అన్న సందేహాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏకసభ్య కమిటీని నియమించింది. కమిటీకి లడ్డూ నెయ్యి సరఫరా ఒప్పందాలు, ల్యాబ్ పరీక్షలు, బాధ్యుల నిర్ధారణ వంటి అంశాలపై సమగ్ర దర్యాప్తు చేసే బాధ్యత అప్పగించింది. కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించింది. ఇదే సమయంలో బీజేపీ సీనియర్ నేత సుబ్రమణ్య స్వామి ఈ కమిటీ నియామకాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కమిటీ ఏర్పాటు చట్టబద్ధత, అధికార పరిధిపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. రణ అనంతరం కమిటీ నియామకాన్ని తక్షణం రద్దు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ తీర్పు వెలువడడంతో కూటమి ప్రభుత్వ వాదనకు చట్టపరమైన బలం లభించినట్లైంది. రాజకీయంగా ఇది అధికార పక్షానికి మానసిక ఆధిక్యం కలిగించిన అంశంగా భావిస్తున్నారు. ఇక అసెంబ్లీ రాజకీయాల దృష్ట్యా కూడా ఈ వివాదం కీలకమైంది. లడ్డూ కల్తీ అంశంపై చర్చించేందుకు గతంలో సమావేశాలకు హాజరుకాని జగన్ మంగళవారం అసెంబ్లీకి రావాలని తొలుత నిర్ణయించుకున్నారు. అధికార పక్షం దీనిని స్వాగతిస్తూ చర్చలో పాల్గొనాలని సవాల్ విసిరింది. అయితే సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన అనంతరం జగన్ తన నిర్ణయాన్ని మార్చుకుని పులివెందుల పర్యటనకు వెళ్లడం మరోసారి రాజకీయ చర్చకు దారి తీసింది. అధికార పక్షం దీనిని ‘తప్పించుకోవడం’గా విమర్శిస్తుండగా, వైసీపీ మాత్రం ప్రజా కార్యక్రమాలు ముందే నిర్ణయించబడినవేనని స్పష్టం చేసింది.మొత్తంగా చూస్తే, తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ కేసు సాధారణ పరిపాలనా అంశాన్ని మించి రాజకీయ--ధార్మిక ప్రతిష్ఠ సమస్యగా మారింది. ఒకవైపు భక్తుల విశ్వాసం, మరోవైపు పరిపాలనా పారదర్శకత, మరోవైపు రాజకీయ పోటీ---ఈ మూడు అంచుల్లో ఈ వివాదం నడుస్తోంది. కమిటీ దర్యాప్తు నివేదిక ఏమి చెబుతుందన్నదే ఇప్పుడు ప్రధాన ఆసక్తిగా మారింది. నివేదికలో బాధ్యులపై స్పష్టమైన నిర్ధారణలు వస్తే రాజకీయ ప్రభావం మరింత పెరిగే అవకాశముంది. అసెంబ్లీ చర్చలు, చట్టపరమైన పరిణామాలు, ప్రజాభిప్రాయం అన్నీ కలిపి ఈ వివాదానికి తుది రూపు ఇవ్వనున్నాయి.

# విద్యార్థులకు సోషల్ మీడియా నిషేదం ?

● ఏపీలో కఠిన చట్టానికి సన్నాహాలు...
● వయోపరిమితి ఆంక్షలపై కేబినెట్ సబ్ కమిటీ పరిశీలన

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి:ఆంధ్రప్రదేశ్లో సోషల్ మీడియా వినియోగంపై కట్టుదిట్టమైన నిబంధనలు తీసుకురావడానికి ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులను సోషల్ మీడియా ప్రభావం నుంచి దూరం పెట్టేందుకు ప్రత్యేక చట్టాన్ని రూపొందించే దిశగా యోచిస్తున్నట్లు రాష్ట్ర హోంమంత్రి అనిత శాసనసభలో వెల్లడించారు.సోషల్ మీడియా నియంత్రణ, తప్పుడు ప్రచారం కట్టడికి చర్యలపై సూచనలు ఇవ్వేందుకు ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇప్పటికే రెండుసార్లు సమావేశమై వివిధ అంశాలపై చర్చించింది. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను సమీక్షించి, రాష్ట్రానికి అనుకూలంగా ఉండే చర్యలపై చర్చించినట్లు మంత్రి తెలిపారు.విద్వేషపూరిత పోస్టులపై కఠిన చర్యలు రాష్ట్రంలో విద్వేషపూరిత, అసభ్యకర పోస్టులపై ఇప్పటికే 1,384 కేసులు నమోదు చేసి, 1,067 మందిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు మంత్రి అనిత సభకు తెలియజేశారు. సోషల్ మీడియా దుర్వినియోగాన్ని సహించబోమని ప్రభుత్వం స్పష్టం చేసింది.

వయసుకు తగిన వాడకంపై ప్రత్యేక దృష్టి బీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా “వయసుకు తగిన సోషల్ మీడియా వాడకం” కోసం చట్టపరమైన ఫ్రేమ్వర్కను అధ్యయనం చేస్తున్నామని గతంలో ప్రకటించారు. పిల్లలు సోషల్ మీడియాలో కూరుకుపోయి చదువుపై ఏకాగ్రత కోల్పోతున్నారని, మహిళలు ఆన్లైన్ వేధింపులకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 16 ఏళ్లలోపు పిల్లలకు కొన్ని సోషల్ మీడియా ప్లాట్ఫారమ్లపై ఆంక్షలు విధించే అవకాశాన్ని కమిటీ పరిశీలిస్తోంది. మెటా, ఎక్స్, గూగుల్, షేర్చాట్ వంటి ప్రధాన సోషల్ మీడియా సంస్థలను మంత్రుల బృందం సమావేశానికి ఆహ్వానించినట్లు సమాచారం.

జాతీయ విధానం కోరుతూ కేంద్రానికి వినతిఈ అంశాన్ని జాతీయ స్థాయిలో కూడా తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణ దేవరాయలు, కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి పిల్లల కోసం వయోపరిమితితో కూడిన సోషల్ మీడియా నియంత్రణ విధానం తీసుకురావాలని వినతిపత్రం సమర్పించారు. నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి సమగ్ర జాతీయ విధానం రూపొందించాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలోని ఎన్డీయే ప్రభుత్వం పిల్లల ఆన్లైన్ భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, త్వరలోనే పటిష్టమైన చట్టానికి రూపకల్పన చేసే అవకాశముందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. సోషల్ మీడియా స్వేచ్ఛకు భంగం కలగకుండా, అదే సమయంలో పిల్లల భద్రతను కాపాడేలా ప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయాలు ఎలా ఉండబోతాయన్నది ఆసక్తికరంగా మారింది.

## హీరో అల్లు శిరీష్ పెళ్లి పనుల్లో సందడి

### మెగా కుటుంబానికి స్వయంగా ఆహ్వానం

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ చిన్న కుమారుడు, హీరో అల్లు శిరీష్ పెళ్లి పనుల్లో బిజీగా ఉన్నారు. మార్చి 6న జరగనున్న తన వివాహానికి మెగా కుటుంబ సభ్యులను స్వయంగా ఆహ్వానిస్తూ శిరీష్ ప్రత్యేకంగా కలుసుకుంటున్నారు.ఈ క్రమంలో, తన తల్లిదండ్రులు అల్లు అరవింద్, నిర్మలతో కలిసి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నివాసానికి వెళ్లి పెళ్లి శుభలేఖను అందజేశారు. పవన్ కళ్యాణ్, ఆయన సతీమణి అన్నా లెజ్నేవాతో కాసేపు ముచ్చటించి ఆశీస్సులు పొందారు. అదే విధంగా మెగా బ్రదర్, జనసేన ఎమ్మెల్సీ నాగబాబు, ఆయన భార్య పద్మజ కొనిదెలను కలిసి వివాహ వేడుకలకు రావాలని కోరారు. ఈ ఆహ్వానాలకు సంబంధించిన ఫోటోలను శిరీష్ సోషల్ మీడియాలో పంచుకోవడంతో అవి నెట్టింట వైరల్ అవుతున్నాయి.“నేను, మా అమ్మానాన్న కలిసి పవన్ కళ్యాణ్ని, లెజ్నేవాని మా పెళ్లికి ఆహ్వానించాం. అలాగే నాగబాబుని, పద్మజని కూడా మా వివాహ వేడుకలకు పిలిచాం. వారంతా నా పెళ్లి జరుగుతుండడం పట్ల చాలా సంతోషించారు” అని శిరీష్ తన పోస్టులో పేర్కొన్నారు.అల్లు శిరీష్ తన ప్రియురాలు నయనికా రెడ్డిన్ మార్చి 6న వివాహం చేసుకోనున్నారు. హైదరాబాద్లో ఈ వివాహం సంప్రదాయబద్ధంగా జరగనుంది. విశేషమేమిటంటే, ఇదే తేదీన శిరీష్ అన్న, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు ఆయన సతీమణి స్నేహా రెడ్డి 2011లో వివాహ బంధంతో ఒక్కటయ్యారు.గత ఏడాది అక్టోబర్ 31న శిరీష్–నయనికా రెడ్డిల నిశ్చితార్థం ఘనంగా జరగగా, దుబాయ్, హైదరాబాద్లలో గ్రాండ్గా ప్రీ–వెడ్డింగ్ వేడుకలు నిర్వహించారు.



# స్వీట్ మమ్మీ
# స్వీట్ డాడీ


## నగరాలకు విస్తరిస్తున్న కల్చర్
## ఫ్రెండ్లీ రిలేషన్ కాస్త విపరీతాలవైపు దారి
## పరస్పర గౌరవం -ప్రేమ లకు మంగళం

**పూర్తిగా మ్యూచువల్ బెనిఫిట్ రిలేషన్‌షిప్. కొందరు సాధారణంగా ధనికులు, వయసులో పెద్దవాళ్లు ఉంటారు. కానీ వారికి శారీరక అవసరాలుంటాయి. పెద్ద పెద్ద కంపెనీ సీఈవోలు ఉంటారు, వారికి అమ్మాయిలు కావాలి, అమ్మాయిలకు కెరీర్, ఫైనాన్షియల్ గ్రోత్ కావాలి. ఇద్దరూ మ్యూచువల్ బెనిఫిట్ రిలేషన్‌షిప్ పెట్టుకుంటారు. వీరి అవసరాలు వారు తీర్చుకుంటారు, వారి అవసరాలు వీరు తీర్చుకుంటారు. డబ్బు, కెరియర్, ఆస్తుల సంపాదన వ్యవహారాలు మనిషిని ఊపిరి తీసుకోకుండా చేస్తున్న నేపథ్యంలో చాలామంది 30 సంవత్సరాలు దాటేవరకు కూడా పెళ్లి చేసుకోవడం లేదు. గతంలో ఈ జాబితాలో పురుషులు ఉండేవారు. ఇప్పుడు మహిళలు కూడా చేరిపోయారు. ఇదే ఇప్పుడు షుగర్ డాడీ-షుగర్ మమ్మీ, షుగర్ బాయ్స్-షుగర్ గర్ల్స్ కాన్సెప్ట్ ఇందుకు సంబంధించిన వివరాలలోకి వెళితే..**

పాశ్చాత్య దేశాలకే పరిమితమైన ఈ వింత పోకడ ఇప్పుడు హైదరాబాద్‌లోనూ వేగంగా విస్తరిస్తోంది. డేటింగ్, లివిన్ రిలేషన్‌షిప్ వంటి పేర్లతో ఇప్పటికే మారుతున్న నగర జీవనశైలిలో.. తాజాగా షుగర్ డాడీ, షుగర్ మమ్మీ కల్చర్ వచ్చి చేరింది. నగరంలో వేల సంఖ్యలో షుగర్ డాడీలు ఉన్నట్లు వస్తున్న వార్తలు ఇప్పుడు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ వ్యవహారమంతా పూర్తిగా పరస్పర ఒప్పందం మీద ఆధారపడి ఉంటుంది. ఇందులో ప్రేమ, ఆప్యాయతల కంటే అవసరాలే ప్రధానం. షుగర్ డాడీ ఆ యువతికి ఆర్థిక భద్రత కల్పిస్తూ, ఆమె ఖర్చులను భరిస్తాడు. ఇందుకు ప్రతిఫలంగా ఆమె నుంచి స్నేహం, సాన్నిహిత్యం, ఎమోషనల్ లేదా ఫిజికల్ సంతృప్తిని పొందుతాడు. నాగరికత పేరుతో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న ఈ వ్యవహారం వల్ల మానవ సంబంధాలు, సామాజిక విలువలు రోజురోజుకీ దిగజారిపోతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సోషల్ మీడియా ప్రభావంతో ఈ కల్చర్ మరింత వేగంగా యువతను ఆకర్షిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక మనిషి ప్రకృతి సిద్ధంగా నడుచుకుంటే అన్ని బాగానే ఉంటాయి. విధానాలపరంగా వ్యవహరిస్తే ఇబ్బందులు అనేవి తలెత్తకుండా ఉంటాయి. అదే మనిషి డబ్బు మాయలో పడి.. స్టేటస్ సింబల్ మాయలో పడి ప్రకృతికి విరుద్ధంగా నడుచుకుంటే.. ఆ తర్వాత అన్ని ప్రతికూల ఫలితాలు వస్తుంటాయి. దాహం వేస్తే నీళ్లు తాగుతాం. ఆకలి వేస్తే ఆహారం తింటాం. నిద్ర వస్తే పడుకుంటాం. దేహంలో సెగలు రగిలితే.. వాటిని తగ్గించుకునే ప్రయత్నం చేస్తాం. ఇందులో నీతికి.. ఇతర సిద్ధాంతాలకు తావులేదు. షుగర్ డాడి అనేది వెస్ట్రన్ కల్చర్. షుగర్ మమ్మి కూడా అదే బాపతు. కాకపోతే ఈ కల్చర్ మన హైదరాబాద్ నగరంలో విస్తృతంగా ఇప్పుడు కనిపిస్తోంది. వీటికోసం కొన్ని సంస్థలు కూడా పనిచేస్తున్నాయి. కాకపోతే అవి బయటపడవు. షుగర్ డాడిల కంటే షుగర్ మమ్మిలే భారీగా ఖర్చు పెడతారట. ఇదేదో మేం చెబుతున్న మాట కాదు.. ఈ వ్యవహారం సాగిస్తున్న కొన్ని సంస్థలు చెబుతున్న నగ్న సత్యాలు. ఇంకా లోతుగా ఈ సబ్జెక్టు గురించి చెప్పొచ్చు. కాకపోతే అదంతా సెన్సార్ లో ఉంటుంది.

### షుగర్ డాడీ..

ఈ పదం చాలా మందికి కొత్తగా అనిపించవచ్చు. కానీ, సంపన్న వర్గాల్లో.. మరీ ముఖ్యంగా వ్యాపార రంగంలో, పలు కంపెనీలలో ఉన్నత స్థాయిలో ఉన్న ఉద్యోగుల నడుమ వాడుకలో ఉన్న పదమే. పైన పేర్కొన్న రెండు సందర్భాల్లోని ఎండీ, సీఈవో.. ఇద్దరూ షుగర్ డాడీలే! వారి వద్ద ఉన్నది.. సామాజిక స్థాయి, డబ్బు. ఆ అమ్మాయిలకు కావా ల్సింది కెరీర్‌లో ఎదగడం, జీవనశైలి అవసరాలు తీర్చుకోవడం. నీకది.. నాకిది కాన్సెప్టులో సాగిపోయే వ్యవహారమిది! విశ్వసనీయ సమాచారం ప్రకారం.. నగరంలో పలువురు బడా వ్యాపారవేత్తలు, ప్రముఖ కంపె నీల సీఈ వోలు, ఎండీలు ఈ జాబితాలో ఉన్నట్లు తెలుస్తోం ది. ఆర్థికంగా అత్యంత బలమైన స్థితిలో ఉండి, 40 లేదా 50 వయసు పైబడిన వ్యక్తులు.. తమకంటే వయసులో చాలా చిన్నవారైన యువతులతో రొమాంటిక్ బంధాన్ని కొనసాగించడమే ఈ షుగర్ డాడీ కల్చర్. లగ్జరీ లైఫ్ కోరుకునే యువతను వాడుకోవడం, మరోవైపు కొంత మంది యువతలో కష్టపడి పైకి రావడం కంటే.. సులభంగా విలాసవం తమైన జీవితాన్ని అనుభవించాలనే కోరిక బలంగా మారుతున్నట్లు తెలుస్తోంది. కెరీర్‌లో త్వరగా ఎదగాలన్నా, ఖరీదైన బహుమతులు పొందా లన్నా, ఆర్థిక ఇబ్బందులు లేకుండా బతకాలన్నా.. ఇలాంటి షుగర్ డాడీలు, మమ్మీలను ఆశ్రయించడమే మార్గమని భావిస్తున్నట్లు తెలుస్తోంది.



### స్వీట్ డాడీ

పురుషులలో రిచ్ డాడిస్ అనేవారు విపరీతమైన కరువులో ఉంటారు. సో కాల్డ్ రిచ్ షుగర్ డాడీస్ 40 నుంచి 50 సంవత్సరాలు వచ్చేదాకా పనిచేస్తూనే ఉంటారు. కెరియర్ కోసం కష్టపడుతూనే ఉంటారు. ఎప్పుడో వారి వయసులో 15 సంవత్సరాల ప్రాయం ఉన్నప్పుడు కోరికలు మొదలవుతాయి. కనీసం 30 సంవత్సరాలు వచ్చేదాకా పెళ్లి కూడా చేసుకునే అవకాశం ఉండదు. వివాహం తర్వాత కోరికలు తీసుకోవ డానికి సమయం ఉండదు. జుట్టు తెల్లగా అయ్యేవరకు సంపాదనలోనే అసలు కాలం కాస్త పూర్తవుతుంది. అప్పటికి వయసు అయిపోతుంది. శరీరానికి షుగర్ అనేది తగిలిన తర్వాత.. ఆ డాడి లకు షుగర్ బిడ్డలు తగులుతుంటారు. అందుకే షుగర్ కావాలని శరీరం కోరుతూ ఉంటుంది. వివాహం చేసుకొని డాడీలు అవ్వకుండా.. వయసు పెరిగిన తర్వాత షుగర్ కోసం తాపత్రయపడుతుంటారు. ఇక్కడ ఈ షుగర్ దాడిలతో వ్యవహారం సాగించేవారు కూడా అదే సమస్యతో ఉంటారు.

### స్వీట్ మమ్మీ

షుగర్ డాడి ల గురించి తెలుసుకున్నాం కదా.. ఇప్పుడు షుగర్ మమ్మిల గురించి కూడా మాట్లాడుకోవాలి. పైన చెప్పిందే వీరికి కూడా వర్తిస్తుంది. ఎందుకంటే నేటి కాలంలో ఆకాశంలో సగం.. అన్నిట్లోనూ సగం అని మహిళలు గట్టి నినాదంతో ముందుకు వెళ్తున్నారు. కెరియర్లో స్థిరపడిన తర్వాత అన్నీ అనుకుంటున్నారు. కానీ అప్పటికే సగం వయసు దాటిపోతుంది. ఇక అప్పుడు పెళ్లి చేసుకోవాలనే కోరిక కూడా చాలామందిలో చచ్చిపోతోంది. ఫలితంగా వారు షుగర్ మమ్మీలుగా మారిపోతున్నారు. దేహం పోరు పెట్టినప్పుడు.. తప్పదు కాబట్టి వారు అదేదారిలో వెళ్తున్నారు. ఇది నైతికమా? అనైతికమా? అనే ప్రశ్నలకు ఆస్కారం లేని వ్యవహారం.

### సామాజిక మాధ్యమాలలో ఫిల్టర్ల మాటున..

హైఫై క్లబ్బులు, పబ్బుల మసక చీకట్లలో.. ఈ షుగర్ డాడీ, షుగర్ మమ్మీల సంస్కృతి బాగా పెరుగుతోంది. వారిని ఉపయోగించుకుని కెరీర్‌లో ఎదగాలనుకునే, విలాసవంతమైన జీవితం గడపాలనుకునే అమ్మాయిలు, అబ్బాయిలను షుగర్ బేబీస్ అంటారు! కాలేజీ అమ్మాయిలు/అబ్బాయిలు, ఉద్యోగాల కోసం నగరానికి వచ్చినవారు, హాస్టళ్లలో ఒంటరిగా ఉంటూ ఉద్యోగాలు చేసుకునేవారు షుగర్ బేబీలుగా మారుతుంటే.. ఉద్యోగ/వృత్తి జీవితంలో, వ్యాపారంలో ఉన్నత స్థానాలకు ఎదిగి ఐదు పదుల వయసుకు దగ్గర్లో ఉన్న స్త్రీ, పురుషులు షుగర్ డాడీలు, షుగర్ మమ్మీలుగా చలామణి అవుతున్నారు. వీరిలో ఒకరిది కోరిక అయితే.. మరొకరిది అవసరం. యవ్వనంలో ఉన్న అమ్మాయిలు/అబ్బాయిలకు ఆర్థిక భరోసా, అవసరమైన మెంటార్‌షిప్ అందిస్తూనే సాహచర్యం, లేదంటే రొమాన్స్‌ను ఆశించే షుగర్ డాడీ/మమ్మీల కాన్సెప్ట్.. నిజానికి విదేశాల్లో చాలాకాలం నుంచే ఉంది. మన దేశంలో మాత్రం ఇటీవలి కాలంలో చాలామంది నిజమైన సంబంధాల కంటే ఆర్థిక భద్రతకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తుండటంతో ఆ సంస్కృతి ఇక్కడా వేగంగా వ్యాపిస్తోందని సోషియాలజిస్టులు చెబుతున్నారు.

### హైదరాబాద్‌కూ వచ్చేస్తోన్న కల్చర్

ఈ కల్చర్ 2000వ సంవత్సరంలోనే అమెరికా, యూరప్ దేశాల్లోని డేటింగ్ సైట్ల ద్వారా బాగా ఫేమస్ అయింది. అయితే మన దేశంలోకి ఇది సుమారు పదేళ్ల క్రితంమెట్రో నగరాల ద్వారా ప్రవేశించినా,ఈ రెండు మూడేళ్లలోనే హైదరాబాద్ వంటి గ్లోబల్ సిటీలో లైఫ్ స్టైల్ చాలా వేగంగా మారిపోతుంది. దీనిలో భాగంగానే పాశ్చాత్య దేశాల నుంచి దిగుమతైన షుగర్ డేటింగ్ కల్చర్ ఇప్పుడు నగర యువతపై ఎఫెక్ట్ చూపిస్తోంది . గతంలో ముంబై వంటి ప్రాంతాల్లో, ఎప్పుడో వినిపించిన ఈ పదాలు, ఇప్పుడు డేటింగ్ యాప్స్ ద్వారా ఓపెన్‌గానే చర్చకు వస్తున్నాయి. అసలు ఈ కల్చర్ ఏంటి? ఎక్కడి నుంచి వచ్చింది? దీని వల్లకలిగే లాభనష్టాలేంటని చాలామంది ఆరా తీస్తున్నారు .

### యువతలో వ్యామోహం

యువతలో విలాసవంతమైన జీవితం పట్ల వ్యామోహం పెరగడమే దీనికి ప్రధాన కారణం. కష్టపడకుండానే బ్రాండెడ్ వస్తువులు, ఐఫోన్లు, ఖరీదైన కార్లలో తిరగాలనే కోరికతో చాలా మంది విద్యార్థులు,చిరు ఉద్యోగులు ఈ మార్గాన్ని ఎంచుకుంటున్నారు. మరోవైపు, ఒంటరితనంతో బాధపడే ధనవంతులు తమకు తోడు కావాలని ఇలాంటి సంబంధాలను ప్రోత్సహిస్తున్నారు.



### షుగర్ కోటెడ్ బంధాలు



వ్యభిచారం అని ఓపెన్ గా రాచావుక దానికి దిక్కుమాలిన పేర్లు ఏంటి షుగర్ కోటెడ్ బంధాలు అంటే రాజధానిలో 11 వేల మందికి పైగా షుగర్ డాడీలు ఉన్నారు ఈజీగా అర్థమయ్యే భాషలు వీళ్ళు ఏదేదో భాందిగా భాష రాసుకొచ్చారు కానీ ఆ ఇదివరకటి రోజుల నుంచి ఉన్నదే ఏది డబ్బు ఉన్నటువంటి అంకుల్స్ ని అమ్మాయిలు ఇష్టపడటం కాదు అవసరాల కోసం అమ్మాయిలు వాళ్ళతో లైంగిక సంబంధాలు పెట్టుకోవడం అదే సందర్భంలో డబ్బుఉన్న ఆంటీలు వాళ్ళ భర్తలతో సంతృప్తి చెందనప్పుడు డబ్బులు పెట్టి యువతి, యువ అబ్బాయిల్ని వాడుకోవడం అన్నటువంటిది ఇక్కడ వీళ్ళకి ప్రేమలు ఏమీ ఉండవు కేవలం లైంగిక బంధమే ఉంటుంది. వీళ్ళకి కావలసిన చదువులక అయ్యే డబ్బులు లేకపోతే గనుక ఉద్యోగాలు ఇప్పించడం ఉపాధి ఇప్పించడం దానికి కావలసినటువంటి ఖర్చులు వాళ్ళు పెట్టుకుంటారు దానికి తగ్గట్టుగా వాళ్ళు ఎలా కోరితే అట్లాంటి ఆ లైంగిక సుఖాలను ఇచ్చేటటువంటి పని వీళ్ళు చేస్తుంటారు. షుగర్ డాడీలు అమ్మాయిల అర్హతను బట్టి నెలకు రూ.20 వేల నుంచి లక్ష వరకు ఇస్తున్నారని సమాచారం. ఇవి కాక కొందరు విదేశీ ట్రిప్పులు, విలువైన బహుమతులు ఇస్తున్నారు. హైదరాబాద్‌లో పెద్ద పెద్ద పార్టీలు అయితే కంపెనీ సీఈవోలు వీళ్ల స్టేటస్‌కు తగ్గట్లు అందమైన అమ్మాయిలను తీసుకొస్తున్నారు. వారితో కలిసి ఎంజాయ్ చేస్తున్నారు. . యువతులు కూడా తమ కెరీర్ కోసం, ఫైనాన్షియల్ అవసరాల కోసం, వారు

### నష్టపోయే అవకాశం

యువత ఆర్థిక ఇబ్బందులు తీరడం, విలాసవంతమైన జీవితం లభించడం వంటివి దీనిలో బయటకు లాభాలుగా కనిపిస్తాయి.కానీ లోతుగా చూస్తూ ఇందులో ఉండేది నిజమైన ప్రేమ కాదు, కేవలం ఒక 'బిజినెస్ డీల్' వంటిది. దీనివల్ల యువతలో ముఖ్యంగా అమ్మాయిలలో భావోద్వేగ స్థిరత్వం దెబ్బతింటుంది. నిజమైన బంధాల పట్ల గౌరవం పోతుంది. ఆన్‌లైన్ డేటింగ్ యాప్స్ ద్వారా పరిచయమయ్యే ఈ వ్యక్తులు ఎవరనేది తెలియదు. దీనివల్ల బ్లాక్ మెయిలింగ్, శారీరక వేధింపులు మరియు సైబర్ నేరాలకు గురయ్యే ప్రమాదం చాలా ఎక్కువ. చదువుకోవాల్సిన వయసులో లేదా జీవితంలో స్థిరపడాల్సిన వయసులో యువత ఇలాంటి అడ్డదారులకు అలవాటు పడితే, కెరీర్ పట్ల ఆసక్తి తగ్గుతుంది. ఒక్కసారి ఈ విలాసాలకు అలవాటు పడితే తిరిగి సాధారణ జీవితం గడపడం కష్టమవుతుంది.

### నైతిక విలువల పతనానికి దారి

ఈ కల్చర్ సమాజంలోని నైతిక విలువల పతనానికి దారి తీస్తుంది. ఇది కేవలం ఒక వ్యక్తిగత విషయంలా కనిపించినా, కుటుంబ వ్యవస్థను దెబ్బతీస్తుంది. యువత తమ ప్రతిభను నమ్ముకోకుండా, దొడ్డిదారిన డబ్బు సంపాదించే పద్ధతులకు బానిసలవుతారు. చివరికి ఇది డ్రగ్స్, సెక్స్ రాకెట్లు వంటి చీకటి కోణాలకు కూడా దారి తీసే అవకాశం ఉంది. ఈ రిలేషన్‌షిప్‌లు ఎక్కువ కాలం ఉండవని మానసిక నిపుణులు చెప్తున్నారు. కొందరు ఇదే అదునుగా భావించి రహస్య వీడియోలు తీసి బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉందని, అప్పుడు సమాజంలో తమకున్న హోదా, డబ్బు, గౌరవం పోతుందని చెప్తున్నారు. అందుకు ఉదాహరణ జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌ను చూపిస్తున్నారు. ఇద్దరూ మంచిగా ఉన్నప్పుడు ఎంజాయ్ చేశారని, తర్వాత విభేదాలు రావడంతో వీడియోలు వరుసుగా విడుదలవుతున్నాయని, ఇది ఎమ్మెల్యే శ్రీధర్ కెరీర్‌కే మాయని మచ్చగా మారిందని చెప్తున్నారు.

**వెంకటేశ్వరదాస్**
**సూర్య కల్చరల్ రిపోర్టర్ – విశాఖపట్నం**
**99892 65111**



### డబ్బు కోసం "మనీ"షిగా

డబ్బు చుట్టూ పరిభ్రమించడం మొదలైతే ఆ తర్వాత మనిషి తన ఆకృతిని.. తన అలవాట్లను.. తన వ్యవహారాలను పూర్తిగా మార్చుకోవాల్సి ఉంటుంది. డబ్బు కోసం "మనీ"షిగా మారాల్సి ఉంటుంది. డబ్బు అనేది మనిషిని ఆడించిన తర్వాత.. మనిషి చాలా వాటికి దూరమవుతూ ఉంటాడు. అందులో సంసార జీవితం కూడా ఉంటుంది. డబ్బు అనేది మనిషిని ఆడిస్తూ ఉంటుంది. అవసరాలనేవి మనిషివిని మరోవైపు నడిచేలా చేస్తాయి. డబ్బు లేకుండా మనిషి జీవించలేడు. అవసరాలు తీరకుండా మనుగడ సాగించలేడు. డబ్బు అనేది కొంతమందికి ప్రాధాన్యమైన అవసరమైతే.. మరికొందరికి జీవితం. ప్రాధాన్యమైన అవసరం లాగా డబ్బులు భావించేవారు జీవితాన్ని సుఖవంతంగా సాగిస్తుంటారు. కానీ జీవితమే అనుకునే వారు మాత్రం డబ్బు చుట్టూ పరిభ్రమిస్తుంటారు.

# అక్షర్‌ను కచ్చితంగా ఆడించి ఉండాల్సింది




టీ20 వరల్డ్‌కప్ 2026 గ్రూప్ స్టేజిలో వరుసగా నాలుగు మ్యాచుల్లో విజయాలతో దూసుకుపోయిన టీమ్‌ఇండియాకు బ్రేక్ పడింది! అహ్మదాబాద్ వేదికగా సూపర్ 8లో భాగంగా దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో 76 పరుగుల తేడాతో ఘోర ఓటమిని చవిచూసింది. దీంతో సెమీస్ అవకాశాలను కాస్త సంక్లిష్టం చేసుకుంది. అలాగే ఈ మ్యాచ్‌లో వైస్ కెప్టెన్ అక్షర్‌పటేల్‌ను కాదని, వాషింగ్టన్ సుందర్‌ను తుదిజట్టులోకి తీసుకోవడం అభిమానులను ఆశ్చర్యపరిచింది. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ ఈ నిర్ణయాన్ని తప్పుబట్టాడు. అక్షర్‌పటేల్‌ను కచ్చితంగా ఆడించి ఉండాల్సిందన్నాడు. అలాగే.. అతడు గత టీ20 ప్రపంచకప్ ఫైనల్లో విరాట్ కోహ్లీతో కలిసి నిర్మించిన భాగస్వామ్యాన్ని ప్రస్తావించాడు.

'ఐపీఎల్‌లో జట్లలో మార్పులు చేర్పులు చేయొచ్చు. 14 మ్యాచ్‌లు ఆడాల్సి వస్తుంది కాబట్టి తప్పదు. కానీ ఐసీసీ టోర్నమెంట్లలో జట్టును ఎంత స్థిరంగా కొనసాగిస్తే అంత మంచిది. ఎడమచేతి వాటం బ్యాటర్లను ఎదుర్కొనేందుకు వాషింగ్టన్ సుందర్‌ను తుదిజట్టులోకి తీసుకోవడాన్ని నేను 100 శాతం అంగీకరిస్తాను. కానీ అక్షర్ పటేల్ టీ20 ఫార్మాట్లో అత్యంత కీలకమైన ఆటగాడు' అని రవిచంద్రన్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానల్‌లో అన్నాడు. అలాగే అక్షర్ పటేల్ టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్‌లో ఎలాంటి ఇన్నింగ్స్ ఆడాడో కూడా.. అశ్విన్ గుర్తు చేశాడు. అహ్మదాబాద్ వేదికగా దక్షిణాఫ్రికాతో టీమ్‌ఇండియాతో జరిగిన మ్యాచ్‌లోనూ అక్షర్ పటేల్ ఆడి ఉంటే.. గత పొట్టిప్రపంచకప్ ఫైనల్‌లో ప్రదర్శననే పునరావృతం చేసి ఉండేవాడని అభిప్రాయపడ్డాడు. 'గత టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై ఇలాంటి పరిస్థితులే ఎదురయ్యాయి. అప్పుడు క్రీజులోకి వచ్చిన అక్షర్‌పటేల్.. విరాట్ కోహ్లీతో కలిసి 72 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. దీంతో టీమ్‌ఇండియా 170 పరుగుల మార్క్‌ను దాటింది' అని రవిచంద్రన్ అశ్విన్ గుర్తు చేశాడు. అలాగే రింకు సింగ్‌ను నం.8లో ఆడించడాన్ని అతడు తప్పుబట్టాడు. 'రింకు సింగ్‌తో నం.8లో బ్యాటింగ్ చేయించడం ఏంటి? జట్టులో 8 మంది బ్యాటర్లున్నారు. అలాంటప్పుడు అతడిని అంత దిగువన ఆడించకుండా ఉండాల్సింది. వాషింగ్టన్ సుందర్‌ను అగౌరవ పరచడం లేదు. అతడి బ్యాటింగ్ నైపుణ్యాలు మనందరికీ తెలుసు. దక్షిణాఫ్రికాతో ఓటమి టీమ్‌ఇండియాకు ఒక గుణపాఠం. సరైన సన్నద్ధత లేకుండా మ్యాచ్‌లు ఆడేందుకు రావొద్దు' అని అశ్విన్ తన అభిప్రాయాన్ని వెల్లడించాడు.

గత టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో ఏం జరిగిందంటే..

పొట్టి ప్రపంచకప్ 2024లో టీమ్‌ఇండియా 4.3 ఓవర్లలో 34 పరుగులకే మూడు వికెట్లను కోల్పోయి, పీకల్లోతు కష్టాల్లో కనిపించింది. రోహిత్ శర్మ (9), రిషభ్ పంత్ (0), సూర్యకుమార్ యాదవ్ (3) త్వరత్వరగా ఔటయ్యారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన అక్షర్ పటేల్ (47; 32, 1 ఫోర్, 4 సిక్సులు), విరాట్ కోహ్లీతో (76; 59 బంతుల్లో, 6 ఫోర్లు, 2 సిక్సులు) కలిసి 54 బంతుల్లో 72 పరుగులు జత చేశాడు. దీంతో టీమ్‌ఇండియా ఆ మ్యాచ్‌లో నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు నష్టపోయి 176 పరుగులు చేయగలిగింది. దక్షిణాఫ్రికా 169 పరుగులకే పరిమితమైంది. దీంతో 7 పరుగుల తేడాతో టీమ్‌ఇండియా గెలిచి వరల్డ్‌కప్‌ను కైవసం చేసుకుంది.

# వైభవ్‌కి కారుగిఫ్ట్..




బీహార్‌కు చెందిన యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ అద్భుత ప్రదర్శనతో క్రికెట్ ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు పొందాడు. ముఖ్యంగా 2025 సీజన్ లో అత్యధిక స్ట్రైక్‌రేట్ నమోదు చేసి "కర్వ్ సూపర్ స్ట్రైకర్ ఆఫ్ ది సీజన్" అవార్డును గెలుచుకున్నాడు. దీనితో ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ టాటా మోటార్స్ అతనికి ప్రత్యేక బహుమతిగా కొత్త టాటా కర్వ్ కారును అందించింది.

వైభవ్ తన కుటుంబ సభ్యులతో కలిసి పాట్నాలో జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి హాజరయ్యాడు. అక్కడ కొత్త షోరూమ్ ప్రారంభోత్సవం అనంతరం టాటా కర్వ్ కారును అధికారికంగా స్వీకరించాడు. ఈ సందర్భంగా వైభవ్ ఆనందం వ్యక్తం చేశాడు. టాటా కర్వ్ శ్రేణి ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర సుమారు రూ. 9.66 లక్షల నుంచి ప్రారంభమై రూ. 18.85 లక్షల వరకు ఉంటుంది. ఇది పెట్రోల్, డీజిల్, ఎలక్ట్రిక్ వేరియంట్లలో అందుబాటులో ఉంది. టాటా కర్వ్ ధరలు రూ. 17.49 లక్షల నుంచి రూ. 22.24 లక్షల వరకు ఉంటాయి. ఈ స్మార్ట్, ప్యూర్, క్రియేటివ్, అకంప్లిషెడ్ వంటి పలు వేరియంట్లలో లభిస్తుంది. టాటా కర్వ్‌లో 1.2 లీటర్ రేవోట్రాన్ పెట్రోల్, 1.2 లీటర్ హైపీరియన్ టర్బో పెట్రోల్, 1.5 లీటర్ క్రయోజెట్ డీజిల్ ఇంజిన్ ఆప్షన్లు ఉన్నాయి. ఎలక్ట్రిక్ మోడల్‌లో 45 , 55 బ్యాటరీ ప్యాక్ ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. ఇందులో 12.3 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 10.25 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, పానోరమిక్ సన్‌రూఫ్, వెంటిలేటెడ్ సీట్లు, వైర్‌లెస్ ఛార్జింగ్, 360-డిగ్రీ కెమెరా మరియు లెవల్-2 వంటి ఫీచర్లు ఉన్నాయి. భద్రత పరంగా కూడా 5-స్టార్ సేఫ్టీ రేటింగ్ సాధించింది.

## జింబాబ్వే చేతిలో విండీస్ ఓడితే భారత్‌కు పండగే!




టీ20 వరల్డ్ కప్ 2026 సూపర్-8లో దక్షిణాఫ్రికా చేతిలో ఎదురైన ఓటమి టీమిండియాను ఆత్మ రక్షణలో పడేసింది. ఈ పరాజయం వల్ల పాయింట్లే కాకుండా నెట్ రన్ రేట్ కూడా భారీగా దెబ్బతింది. అయితే నేడు ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరుగుతున్న వెస్టిండీస్, జింబాబ్వే మ్యాచ్ రిజల్ట్ భారత్ క్వాలిఫికేషన్ అవకాశాలను పూర్తిగా మార్చేయగలదు. ఒకానొక వింత సమీకరణం ప్రకారం, భారత్ తన తదుపరి రెండు మ్యాచ్‌లలో కేవలం ఒక దాంట్లో గెలిచినా సెమీస్ చేరే అవకాశం ఉండటం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుత పరిస్థితుల్లో జింబాబ్వే జట్టు వెస్టిండీస్‌పై విజయం సాధిస్తే భారత్‌కు సెమీస్ దారి సులభతరం అవుతుంది. ఒకవేళ వెస్టిండీస్ ఈ మ్యాచ్‌లో గెలిస్తే వారికి 2 పాయింట్లు వస్తాయి. అప్పుడు భారత్ తన తదుపరి రెండు మ్యాచ్‌ల్లో (జింబాబ్వే, వెస్టిండీస్) ఖచ్చితంగా గెలవాల్సి ఉంటుంది. వెస్టిండీస్‌తో జరిగే మ్యాచ్‌లో భారత్ పొరపాటున ఓడిపోతే మాత్రం నేరుగా టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. కానీ జింబాబ్వే గెలిస్తే మాత్రం గ్రూపులో పోటీ మూడు జట్ల (భారత్, విండీస్, జింబాబ్వే) మధ్య సమానంగా మారుతుంది. ఇది భారత్‌కు కలిసొచ్చే అంశం.

చాలామందికి ఆశ్చర్యం కలిగించినా, కేవలం ఒక్క గెలుపుతో భారత్ సెమీస్ చేరే అవకాశం సాంకేతికంగా ఉంది. దీనికోసం మొదట నేటి మ్యాచ్‌లో జింబాబ్వే జట్టు వెస్టిండీస్‌పై గెలవాలి. ఆ తర్వాత భారత్ తన తదుపరి మ్యాచ్‌లో జింబాబ్వేపై భారీ తేడాతో విజయం సాధించి పాయింట్లు, నెట్ రన్ రేట్ మెరుగుపరుచుకోవాలి. అదే సమయంలో దక్షిణాఫ్రికా తన అప్రతిహత విజయాపరంపరను కొనసాగిస్తూ తన తదుపరి రెండు మ్యాచ్‌ల్లో వెస్టిండీస్, జింబాబ్వేలను భారీ తేడాతో ఓడించాల్సి ఉంటుంది.

## నరేంద్ర మోదీ స్టేడియం..

# భారత్‌కు శాపమా?






ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియంగా లక్షలాది మంది ఫ్యాన్స్ కోలాహలానికి వేదికగా నిలిచే అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం ఇప్పుడు భారత జట్టుకు ఓ అంతుచిక్కని సవాలుగా మారింది. అత్యాధునిక సౌకర్యాలు, ప్రపంచస్థాయి ప్రమాణాలు ఉన్నప్పటికీ.. అత్యంత కీలకమైన ఐసీసీ టోర్నీలలో ఈ మైదానం భారత్ కు కలిసి రావడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. సొంతగడ్డపై, లక్ష మందికి పైగా అభిమానుల మద్దతు మధ్య ఆడుతున్నా, నిర్ణయాత్మక పోరాటాల్లో టీమిండియా ఈ స్టేడియంలో తడబడుతుండటం గమనార్హం. కేవలం ఆటగాళ్ల వైఫల్యమే కాకుండా ఇక్కడి పిచ్ స్వభావం, వాతావరణం కూడా జట్టును ఇబ్బంది పెడుతున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

**అప్పట్లో కూడా.. ఫైనల్లో..**

భారత క్రికెట్ చరిత్రలో ఎప్పటికీ మరుపురాని విషాదంగా మిగిలిపోయిన 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ ఈ మైదానంలోనే జరిగింది. ఆ టోర్నీలో వరుసగా 10 మ్యాచ్‌లు గెలిచి అజేయంగా నిలిచిన రోహిత్ సేన.. ఫైనల్‌లో మాత్రం ఆస్ట్రేలియా చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూసింది. సుమారు 1.30 లక్షల మంది నీలిరంగు జెర్సీలతో భారత్‌కు మద్దతు తెలుపుతున్నా, ఆస్ట్రేలియా విజయం సాధించినప్పుడు స్టేడియంలో నెలకొన్న నిశ్శబ్దం భారత ఆటగాళ్లను తీవ్రంగా కలచివేసింది. పిచ్ మందకొడిగా ఉండటం, బ్యాటర్లు పరుగుల కోసం ఇబ్బంది పడటం ఆనాడు ప్రపంచ కప్‌ను భారత్‌కు దూరం చేశాయి.

**పిచ్ అంచనా వేయడం కష్టమే..**

నరేంద్ర మోదీ స్టేడియంలోని పిచ్ స్వభావం అంచనా వేయడం టీమిండియాకు కష్టతరంగా మారుతోంది. ఇక్కడ ఎరుపు, నలుపు మట్టితో కూడిన పిచ్‌లు ఉన్నాయి. బౌన్స్ నిలకడగా లేకపోవడం, బంతి మందకొడిగా బ్యాటు మీదకు రావడం వల్ల బ్యాటర్లు షాట్లు ఆడటంలో ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా స్పిన్నర్లకు అనుకూలించే సమయంలో బ్యాటింగ్ చేయడం క్లిష్టంగా మారుతోంది. ఆస్ట్రేలియా వంటి జట్లు ఈ పిచ్ పరిస్థితులను ముందే అంచనా వేసి వ్యూహాత్మకంగా పైచేయి సాధించగలుగుతున్నాయి. కేవలం వన్డేలే కాకుండా, ఇక్కడ జరిగిన కీలక టీ20 సిరీస్‌లలో కూడా భారత్ పలుమార్లు పరాజయాలను మూటగట్టుకుంది.

**ఫలితాన్ని శాసిస్తున్న టాస్**

మరోవైపు టాస్ కూడా ఇక్కడ ఫలితాన్ని శాసిస్తోంది. ఐపీఎల్ వంటి భారీ టోర్నీల ఫైనల్స్ ఇక్కడ జరిగినప్పుడు కూడా టాస్ గెలిచిన జట్లకే విజయావకాశాలు మెండుగా ఉండటం గమనార్హం. సాయంత్రం వేళల్లో కురిసే మంచు ప్రభావం ఆటను పూర్తిగా మార్చేస్తోంది. రెండోసారి బౌలింగ్ చేసే జట్టుకు బంతిపై పట్టు చిక్కకపోవడం ప్రత్యర్థి జట్లకు వరంగా మారుతోంది. 2026 టీ20 ప్రపంచకప్ సూపర్-8 దశలో దక్షిణాఫ్రికా చేతిలో ఎదురైన ఘోర పరాజయం కూడా ఇక్కడి పరిస్థితులను భారత్ సరిగ్గా అంచనా వేయలేకపోయిందనే విషయాన్ని స్పష్టం చేస్తోంది. మొత్తానికి నరేంద్ర మోదీ స్టేడియం భారత్‌కు ఒక 'దురదృష్టకర మైదానం'గా ముద్ర వేయించుకుంటోంది. ఎంతటి అత్యాధునిక మైదానమైనా, విజయాలు లేని చోట అభిమానుల ఉత్సాహం నీరుగారిపోతోంది. రాబోయే రోజుల్లో ఈ పిచ్ స్వభావాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి, ఇక్కడి వాతావరణానికి అనుగుణంగా సరైన వ్యూహాలతో బరిలోకి దిగితే తప్ప అహ్మదాబాద్ 'శాపం' నుంచి భారత్ విముక్తి పొందడం సాధ్యం కాదు.

# దక్షిణాఫ్రికా చేతిలో ఇండియా ఓటమికి కారణం?

## • 2011 సీన్ రిపీట్ అవుతుందా!




ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా ఆదివారం అహ్మదాబాద్‌లో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో టీమిండియా ఘోర పరాజయాన్ని చవిచూసింది. దక్షిణాఫ్రికా చేతిలో 76 పరుగుల భారీ తేడాతో ఓడిపోవడం భారత అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఈ పరాజయం వల్ల జట్టు నెట్ రన్ రేట్ గణనీయంగా పడిపోవడమే కాకుండా సెమీఫైనల్ అవకాశాలు కూడా సంక్లిష్టంగా మారాయి. అయితే ఈ ఓటమి భారత క్రికెట్ చరిత్రలో ఓ అద్భుతమైన సెంటిమెంట్‌ను గుర్తుచేస్తోంది. ఈ పరాజయం వెనుక 2011 ప్రపంచకప్ విజయాన్ని పోలిన అరుదైన పోలికలు ఉండటం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

భారత క్రికెట్ చరిత్రలో 2011 వన్డే ప్రపంచకప్ విజయం ఓ చిరస్మరణీయ ఘట్టం. ఆ టోర్నీలో భారత్ ఛాంపియన్‌గా నిలవడానికి ముందు ఎదుర్కొన్న పరిస్థితులు, ఇప్పుడు 2026 టీ20 ప్రపంచ కప్‌లో ఎదురవుతున్న పరిస్థితులు దాదాపు ఒకేలా ఉండటం విశేషం. 2011 ప్రపంచ కప్‌లో గ్రూప్ దశలో అజేయంగా దూసుకుపోతున్న భారత్.. కేవలం ఒక్క మ్యాచ్‌లోనే ఓటమి పాలైంది. ఆ ఓటమి కూడా దక్షిణాఫ్రికా చేతిలోనే(3 వికెట్ల తేడాతో) ఎదురైంది. ప్రస్తుతం 2026 టీ20 ప్రపంచ కప్‌లో కూడా టీమిండియా తన మొదటి ఓటమిని దక్షిణాఫ్రికా జట్టు చేతిలోనే చవిచూడటం అభిమానుల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది.

మరో ప్రధానమైన పోలిక ఏమిటంటే..

ఆనాడు 2011లో భారత్ ఆతిథ్య దేశంగా ఉంది. ఇప్పుడు 2026లో కూడా టీ20 ప్రపంచకప్ భారత్ వేదికగానే జరుగుతోంది. సొంత గడ్డపై దక్షిణాఫ్రికా చేతిలో ఓడిపోవడం అనేది అరిష్టంగా కాకుండా, కప్పు గెలవడానికి ఓ సంకేతంగా విశ్లేషకులు భావిస్తున్నారు. 2011లో ఆ ఓటమి తర్వాత భారత్ మరింత కసిగా ఆడి వరుస విజయాలతో ఫైనల్ చేరి, చివరకు శ్రీలంకను ఓడించి ట్రోఫీని కైవసం చేసుకుంది. అదే సెంటిమెంట్ ఇప్పుడు కూడా వర్తిస్తే భారత్ మళ్లీ విశ్వవిజేతగా నిలవడం ఖాయమని అభిమానులు నమ్ముతున్నారు.

మ్యాచ్ వివరాల్లోకి వెళ్తే..

అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 187 పరుగుల భారీ స్కోరు సాధించింది. లక్ష్య ఛేదనలో టీమిండియా బ్యాటర్లు ప్రోటీస్ బౌలర్ల ధాటికి పేకమేడలా కూలిపోయారు. 18.5 ఓవర్లలో కేవలం 111 పరుగులకే ఆలౌట్ కావడంతో 76 పరుగుల దారుణ పరాభవం తప్పలేదు. అయితే ఈ భారీ ఓటమి నేర్పిన పాఠాలతో భారత్ తన వ్యూహాలను మార్చుకోవాల్సిన అవసరం ఉందని మాజీ క్రికెటర్లు సూచిస్తున్నారు. సెంటిమెంట్లు మానసిక ధైర్యాన్ని ఇచ్చినప్పటికీ.. భారత్ ముందున్న అసలు సవాలు సెమీఫైనల్ చేరడం. సూపర్-8 రేసులో నిలవాలంటే జింబాబ్వే, వెస్టిండీస్‌తో జరిగే తదుపరి రెండు మ్యాచ్‌ల్లో భారత్ తప్పనిసరిగా గెలవాలి. కేవలం గెలవడమే కాకుండా నెట్ రన్ రేట్‌ను మెరుగుపరుచుకోవడానికి భారీ తేడాతో విజయం సాధించడం అనివార్యం. 2011 నాటి మ్యాజిక్ మళ్లీ పునరావృతమై సూర్యకుమార్ సేన ప్రపంచకప్ ట్రోఫీని ముద్దాడుతుందో లేదో వేచి చూడాలి!

# ఒత్తిడిలో చిక్కుకున్న కాటేరమ్మ కొడుకు!



టీ20 ప్రపంచ కప్ 2026లో టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఫామ్ ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది. దక్షిణాఫ్రికాతో జరిగిన కీలక సూపర్-8 మ్యాచ్‌లో కూడా అభిషేక్ శర్మ(12 బంతుల్లో 15 పరుగులు) తక్కువ స్కోరుకే వెనుదిరగడంపై భారత దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ స్పందించారు. టోర్నీకి ముందు అద్భుతమైన ఫామ్‌లో ఉన్న అభిషేక్ శర్మ.. ప్రపంచ కప్ వంటి మెగా ఈవెంట్లో ఎందుకు తడబడుతున్నారో గవాస్కర్ విశ్లేషించారు.

ఆ ఒత్తిడి ఆటగాడిని స్తంభింపజేస్తుంది!

స్టార్ స్పోర్ట్స్‌తో సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయిలో ఆడుతున్నప్పుడు ఉండే ఒత్తిడి ఆటగాడి సహజసిద్ధమైన శైలిని ఎలా దెబ్బతీస్తుందో వివరించారు. "నెట్స్‌లో ప్రాక్టీస్ చేసేటప్పుడు ఔట్ అయినా మళ్లీ బంతిని ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. కానీ మ్యాచ్‌లో అలా కాదు, ఒక్క వికెట్ పడితే అంతా అయిపోతుంది. ఆ ఒత్తిడి కారణంగా ఆటగాడి కాళ్లు, చేతులు ఒక్కోసారి స్తంభిస్తాయి . అందుకే అభిషేక్ తన ఫ్రీడమ్‌ను కోల్పోయి ఆడుతున్నాడు" అని గవాస్కర్ అభిప్రాయపడ్డారు.

దక్షిణాఫ్రికా పక్కా ప్లాన్..

దక్షిణాఫ్రికా బౌలర్లు అభిషేక్ శర్మను కట్టడి చేయడానికి పక్కా వ్యూహంతో బరిలోకి దిగారని గవాస్కర్ పేర్కొన్నారు. "అభిషేక్ సాధారణంగా రూమ్ చేసుకుని ఆఫ్ సైడ్ షాట్లు ఆడటానికి ఇష్టపడతాడు. అందుకే రబాడ వంటి బౌలర్లు అతనికి ఏమాత్రం గ్యాప్ ఇవ్వకుండా పదేపదే ప్యాడ్లను లక్ష్యంగా చేసుకుని బంతులు వేశారు. ఒక సిక్స్ కొట్టినప్పటికీ.. దక్షిణాఫ్రికా బౌలర్లు తమ ప్లాన్ మార్చుకోకుండా తెలివిగా బౌలింగ్ చేసి అతడిని ఇబ్బంది పెట్టారు" అని చెప్పుకొచ్చారు.

బ్యాటర్లపై గవాస్కర్ ఆగ్రహం

కేవలం అభిషేక్ శర్మ మాత్రమే కాదు.. మిగిలిన భారత బ్యాటర్ల ప్రదర్శనపై కూడా సునీల్ గవాస్కర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఈ పిచ్‌పై బంతి బ్యాటు మీదకు అంత సులభంగా రావడం లేదు. కానీ దక్షిణాఫ్రికా బ్యాటర్లు డేవిడ్ మిల్లర్, డెవాల్డ్ బ్రెవిస్ పిచ్ పరిస్థితులను అర్థం చేసుకుని జాగ్రత్తగా ఆడారు. భారత బ్యాటర్లు మాత్రం సరైన షాట్ సెలక్షన్ లేకుండా వికెట్లు పారేసుకున్నారు" అని సునీల్ గవాస్కర్ విమర్శించారు.

సెమీస్ చేరాలంటే ఏం చేయాలి?

భారత్ ఈ మ్యాచ్‌లో 76 పరుగుల భారీ తేడాతో ఓడిపోవడం వల్ల సెమీఫైనల్ రేసు క్లిష్టంగా మారింది. భారత్ తన తదుపరి రెండు మ్యాచ్‌ల్లో జింబాబ్వే, వెస్టిండీస్‌లను ఓడించాల్సి ఉంటుంది. ఒకవేళ దక్షిణాఫ్రికా తన తదుపరి మ్యాచ్‌ల్లో కూడా అజేయంగా నిలిస్తే, భారత్ దక్షిణాఫ్రికా వరుసగా 4, 6 పాయింట్లతో సెమీస్‌కు చేరుకోవడానికి అవకాశం ఉంటుంది.

# భారత అభిమానులకు 'రెండో ఇష్టమైన జట్టు'గా కివీస్




టీమ్‌ఇండియా తర్వాత.. భారత క్రికెట్ ఫ్యాన్స్ ఎక్కువగా న్యూజిలాండ్ జట్టును అభిమానిస్తుంటారు. ఆ జట్టు ఏ టోర్నీలో ఆడినా మద్దతుగా నిలుస్తుంటారు. అందుకే, తమ జట్టును భారత్‌లో రెండో ఫేవరెట్ టీమ్‌గా పిలుస్తారని న్యూజిలాండ్ ఆటగాడు డారిల్ మిచెల్ అన్నాడు. టీ20 ప్రపంచ కప్‌లోనూ టీమ్‌ఇండియా ఫ్యాన్స్ తమకు మద్దతు నిలుస్తున్నారని చెప్పాడు. ఒకవేళ తమ జట్టు భారత్‌తో ఆడుతున్నా సరే.. కొందరు అభిమానులు బ్లాక్ జెర్సీలను ధరిస్తారని పేర్కొన్నాడు.

"భారత అభిమానులకు మేం రెండో ఫేవరెట్ జట్టు అని భావిస్తున్నాం. ఇక్కడి అభిమానుల మద్దతు దక్కడం అద్భుతం. టీ20 ప్రపంచ కప్‌లో భారత్‌తో మ్యాచ్ తలపడాల్సి వచ్చినప్పుడు మా టీమ్‌కూ కొందరు సపోర్ట్‌గా బ్లాక్ జెర్సీలను ధరిస్తారు. అందుకే, భారత్ వేదికగా మ్యాచులు ఆడటమంటే మాకు చాలా ఇష్టం" అని మిచెల్ వెల్లడించాడు. లీగ్ స్టేజ్‌లో కివీస్ ఆడిన మ్యాచులకు భారత్ వేదికగా నిలిచింది. ఇప్పుడు సూపర్-8లో కొలంబోలోనే మ్యాచులను ఆడాల్సి ఉంది. పాక్‌తో మ్యాచ్ వర్షం కారణంగా రద్దైన సంగతి తెలిసిందే.

మా దగ్గర పిచ్‌లే వేరు..

"న్యూజిలాండ్‌లో మేం పేస్, బౌన్సీ, పచ్చికతో కూడిన పిచ్‌లపై ఆడుతూ పెరిగాం. అయితే, ప్రపంచవ్యాప్తంగా ఆడిన అనుభవంతో ఇక్కడ పరిస్థితులు కొత్తగా ఏమీ అనిపించడం లేదు. నాణ్యమైన క్రికెట్ ఆడి టీ20 ప్రపంచ కప్‌ను గెలిచేందుకు ప్రయత్నిస్తాం. అయితే, భవిష్యత్తు కంటే వర్తమానంలో ఉండి పరిస్థితులకు తగినట్టుగా ఆడతాం. ఫిన్ అలెన్, టిమ్ సీఫెర్ట్ జోడీ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నారు. మా జట్టు సమతూకంగా ఉంది. టీమ్‌ఇండియాతో సిరీస్ సమయంలోనే కూర్పును సెట్ చేసుకోగలిగాం. టీ20ల్లో పవర్‌ప్లే చాలా కీలకం. మిడిల్ ఓవర్లలోనూ దూకుడుగా ఆడటం ముఖ్యమే. స్పిన్‌ను ఎదుర్కొని పరుగులు చేయాల్సిన అవసరం ఉంది. 10 ఓవర్ల తర్వాత నుంచి నేను ఫినిషర్ పాత్రను తీసుకొనేందుకు ఇష్టపడతా" అని మిచెల్ వెల్లడించాడు.

# అక్షర్‌ను పక్కన పెట్టాల్సి వచ్చింది

## టీమ్‌ఇండియా అసిస్టెంట్ కోచ్



సూపర్ 8 పోరులో భారత్.. దక్షిణాఫ్రికా చేతిలో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో టీ20 జట్టు వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్‌ను కాదని వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకున్నారు. అటు బౌలింగ్, ఇటు బ్యాటింగ్‌లోనూ సుందర్ తన ప్రభావం చూపలేదు. రెండు ఓవర్లు బౌలింగ్ వేసిన అతడు 17 పరుగులిచ్చి వికెట్లేమీ తీసుకోలేదు. జట్టును ఆదుకోవాల్సిన కీలకమైన సమయంలో కేవలం 11 పరుగులు (11 బంతుల్లో) చేసి పెవిలియన్‌కు చేరాడు. దీంతో అక్షర్ పటేల్‌ను ఆడించి ఉంటే.. ఫలితం మరోలా ఉండేదని టీమ్‌ఇండియా అభిమానులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

అక్షర్‌పటేల్‌ను కాదని వాషింగ్టన్ సుందర్‌ను తుదిజట్టులోకి తీసుకున్న అంశంపై టీమ్‌ఇండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ స్పందించాడు. జట్టు కూర్పు కోసమే ఆ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని వివరించాడు. 'మేం ప్లేయింగ్ ఎలెవన్ గురించి కొన్ని రోజులుగా తీవ్రంగా చర్చించుకున్నాం. జట్టు కూర్పులో వైవిధ్యం కోసం వాషింగ్టన్ సుందర్‌ను తీసుకున్నాం. బ్యాటింగ్ డెప్త్ కోసం రింకుసింగ్‌ను కొనసాగించాం. అయితే అంతమాత్రాన అక్షర్ పటేల్ ప్రాధాన్యం తగ్గించినట్లు కాదు. అతడు జట్టులో కీలకమైన ఆటగాడు' అని ర్యాన్ టెన్ అన్నాడు.

అలాగే జట్టు ఎంపిక కష్టంగా ఉంటోందని వివరించాడు. 'మేం 15 మంది ఆటగాళ్ల నుంచి 11 మందిని ఎంపిక చేయడానికి ఇబ్బంది పడుతున్నాం. ఈ విషయాన్ని ఆటగాళ్లు అర్థం చేసుకుంటారనుకుంటున్నా. అక్షర్ పటేల్ సైతం ఇదే స్ఫూర్తితో దాన్ని తీసుకుంటాడని నేను ఆశిస్తున్నా' అని ర్యాన్ టెన్ పేర్కొన్నాడు.

టీమ్‌ఇండియా సెమీస్ చేరాలంటే.. 'ఆట'ట్యూడ్ మారాల్సిందే!

సంజు శాంసన్ తిరిగి జట్టులోకి వస్తాడా..!

సంజు శాంసన్ తిరిగి జట్టులోకి వచ్చే అవకాశాలున్నాయని దక్షిణాఫ్రికాతో మ్యాచ్ అనంతరం టీమ్‌ఇండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్.. హింట్ ఇచ్చాడు. 'ప్రస్తుతం భారత జట్టులో చక్కటి ఆటగాళ్లున్నారు. అయితే వారికి పెద్దగా అనుభవం లేదు. సంజుశాంసన్ అద్భుతమైన ఆటగాడు. టాప్ ఆర్డర్‌లో కుడిచేతి వాటం బ్యాటర్‌గా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తాడు. కీలకమైన మ్యాచ్‌ల నేపథ్యంలో రాబోయే కొన్ని రోజుల్లో ఇది చర్చనీయాంశంగా ఉంటుందని భావిస్తున్నా' అని ర్యాన్ టెన్ పేర్కొన్నాడు. ఈ వ్యాఖ్యల ద్వారా అతడు రాబోయే మ్యాచుల్లో సంజుశాంసన్‌కు తుది జట్టులో చోటు దక్కే అవకాశమున్నట్లు చెప్పినట్లైంది.



# సినిమా

# లాజికల్‌గా వెంకీ ఆలోచనలు



టాలీవుడ్‌లో రీమేక్‌ల ట్రెండ్‌ను ఒకప్పుడు సేఫ్ జోన్‌గా భావించేవారు. హిట్ అయిన సినిమా కథను తీసుకుని దాన్ని ఇక్కడి నటీనటులతో తెరకెక్కిస్తే మినిమమ్ గ్యారెంటీ అనే నమ్మక ముండేది. కానీ గత రెండు మూడేళ్లుగా ఆ ఈక్వే షన్ మారిపోయింది. ఈ నేపథ్యంలోనే విక్టరీ వెంకటేష్ గతంలో తీసుకున్న తన నిర్ణయాన్ని మార్చు కుంటున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే దృశ్యం సిరీస్ నుంచి రెండు సిని మాలు రాగా, ఆ రెండు సినిమాలూ మంచి సక్సెస్‌ను అందుకున్నాయి. ఈ రెండు సినిమాలనీ తెలుగులో వెంకటేష్‌తోనే రీమేక్ చేశారు. ఇప్పుడు మలయాళంలో దృశ్యం3 తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాను కూడా తెలుగులో వెంకీ తోనే చేయాలనే ప్లాన్స్ ఉన్నప్పటికీ, వెంకీ దానిపై పెద్దగా ఆసక్తి చూపించడం లేదని తెలుస్తోంది. మలయాళ వెర్షన్ థియే టర్లలో రిలీజైన కొన్నాళ్లకే ఓటీటీలో అందుబాటులోకి రానుండటంతో, అదే కథను మళ్లీ థియేటర్లలో చూడ్డానికి ఆడియన్స్ ఇంట్రెస్ట్ చూపించకపో వచ్చని ఆయన భావిస్తున్నారు. ఇటీవల కాలంలో రీమేక్ సినిమాల పరిస్థితి తిని చూస్తే వెంకీ ఆలోచ నలో లాజిక్ ఉందనిపిస్తుంది. భీమ్లా నాయక్ లాంటి కొన్ని రీమేక్స్ స్టార్‌డమ్ వల్ల మంచి ఓపెనింగ్స్‌ను సాధించినా, గాడ్ ఫాదర్ లాంటి సినిమాలు మిక్స్ టాక్‌తో సరాసరి ఫలితాలకే పరిమి తమైన సంగతి తెలిసిందే. పైగా ఓటీటీలో ఆల్రెడీ చూసిన కథను మళ్లీ థియే టర్‌కు వెళ్లి చూడాలనే ఇంట్రెస్ట్ ఆడియన్స్‌లో కూడా తగ్గిపోయింది. మరోవైపు వెంకీ కెరీర్‌ను చూసుకుంటే, ఆయన రీమే క్‌లు చేసినా అందులో కూడా బాగానే సక్సెస్‌లు అందుకున్నారు. అయినప్పటికీ వెంకీ ప్రస్తుతమున్న ట్రెండ్‌కు తగ్గట్టుగా మార్పులు చేసుకునే ప్రయత్నం చేస్తున్నట్టు అనిపిస్తోంది.

## వావ్...అనేలా స్యామ్



స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు.. ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తూనే ఉంటారు. తాజాగా ప్రముఖ ఫ్యాషన్ మ్యాగజైన్ వోగ్ ఇండియా మార్చి నెల కవర్ పేజీకి ఆమెను ఎంపిక చేయడం విశేషం.. తాజాగా విడుదలైన కవర్ ఫోటోలు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతున్నాయి. అభిమానులతో పాటు ఫ్యాషన్ ప్రియులు కూడా ఆ ఫిక్స్‌ను తెగ షేర్ చేస్తున్నారు. అయితే వోగ్ ఇండియా ఫొటోషూట్‌లో సమంత రెండు భిన్నమైన లుక్స్‌లో కనిపించారు. ఆరెంజ్ కలర్ సెమీ మోడ్రన్ డ్రెస్‌లో స్టైలిష్‌గా, బ్లాక్ టైట్ ఫిట్ డ్రెస్‌లో క్లాసీగా మెరిశారు. సింపుల్ మేకప్, నేచురల్ ఎక్స్‌ప్రెషన్స్, కాన్ఫిడెంట్ పోజెస్ ఆమెకు మరింత అందం తీసుకొచ్చాయి. గ్లామర్ కంటే గ్రేస్ కు ప్రాధాన్యం ఇచ్చినట్లు ఆ ఫోటో షూట్‌లో క్లియర్‌గా కనిపిస్తోంది. కవర్ స్టోరీలో భాగంగా సమంత తన లైఫ్ జర్నీ గురించి మనసు విప్పి మాట్లాడింది. జీవితంలో పడిపోతే అందరూ చూస్తారు. అది పబ్లిక్ అవుతుంది అంటూ చేసిన కామెంట్స్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. వ్యక్తిగత జీవితంలో ఎదురైన సమస్యలు, విడాకులు, ఆరోగ్య ఇబ్బందులు, సోషల్ మీడియాలో వచ్చిన విమర్శలు అన్నీ తన ముందే జరిగాయని తెలిపింది. అయితే ఆ కష్టాలు తనను మరింత స్ట్రాంగ్‌గా మార్చాయని సమంత చెప్పింది. మొదట్లో బాధ కలిగినా, ఆ తర్వాత మెంటల్‌గా స్ట్రాంగ్‌గా మారానని వెల్లడించింది. ఇప్పుడు ప్రశంసలు వచ్చినా, విమర్శలు వచ్చినా పెద్దగా ప్రభావం చూపవని స్పష్టం చేసింది. తనపై నమ్మకం పెరిగిందని చెప్పిన సామ్.. ఫిట్‌నెస్‌పై కూడా ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు వెల్లడించడం విశేషం. అనారోగ్యంతో కొంతకాలం విరామం తీసుకున్న తర్వాత మళ్లీ బాడీ స్ట్రాంగ్ గా మార్చుకోవడానికి కష్టపడ్డానని తెలిపారు సామ్. రోజూ వ్యాయామం, యోగా, సరైన ఆహారం తీసుకోవడం వల్లే తాను ఆరోగ్యంగా మారానని చెప్పింది. శరీరం ఆరోగ్యంగా ఉంటే మనసు కూడా ప్రశాంతంగా ఉంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. కేవలం హీరోయిన్‌గా మాత్రమే కాకుండా నిర్మాతగా, వ్యాపార రంగంలోనూ సమంత అడుగులు వేస్తున్నారు. కొత్త కథలు, కొత్త ప్రాజెక్టులతో ముందుకు సాగాలని భావిస్తున్నట్లు తెలిపింది. కెరీర్ లో ఇది కొత్త దశ అని చెప్పడం గమనార్హం. ఇక కవర్ ఫోటోలు వోగ్ ఇండియా షేర్ చేయగా.. అభిమానులు సోషల్ మీడియాలో ప్రశంసలు కురిపిస్తున్నారు.

## ఎన్నో ట్విస్టులతో 'డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు'



రాజీవ్ కనకాల, ఉదయభాను, వసంతిక, శ్రీరామ్ వెంకట్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన వెబ్ సిరీస్ 'డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు'. 'రెక్కీ', 'విరాటపాలెం' తరువాత సౌత్ ఇండియా స్క్రీన్స్ బ్యానర్ మీద కె.వి. శ్రీరామ్ నిర్మించిన ఈ సిరీస్‌కి కృష్ణ పోలూరు దర్శకత్వం వహించారు. ఈ వెబ్ సిరీస్‌ని ఫిబ్రవరి 27 నుంచి జీ5లో స్ట్రీమింగ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో ఈ సిరీస్‌లోని రెండు ఎపిసోడ్స్‌ని మీడియాకి ప్రత్యేకంగా ప్రదర్శించారు. అనంతరం నిర్వహించిన గ్రాండ్ ప్రివ్యూ ఈవెంట్‌లో.. రాజీవ్ కనకాల మాట్లాడుతూ ... "డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు' సిరీస్‌కి పని చేసిన ప్రతీ ఒక్కరికీ మంచి పేరు వస్తుంది. నేను ఇప్పటి వరకు ఎన్నో రకరకాల పాత్రల్ని పోషించాను. అయితే ఈ సిరీస్‌లో చేసిన కారెక్టర్ మాత్రం మైల్ స్టోన్‌లా నిలుస్తుంది. ఇందులోని నా మాడ్యులేషన్, పాత్ర తీరు, డైలాగ్స్ అన్నీ కూడా కొత్తగా ఉంటాయి. డైరెక్టర్ కృష్ణ నన్ను చాలా కొత్తగా చూపించారు. నా స్నేహితుడు శ్రీరామ్ ప్రొడక్షన్‌లో పని చేయడం ఆనందంగా ఉంది. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన జయంత్ గారు, అనురాధా గారికి థాంక్స్. ఫిబ్రవరి 27న మా సిరీస్ స్ట్రీమింగ్ కాబోతోంది. ఏ ఒక్కరినీ నిరాశ పర్చదు.. బోలెడన్ని ట్విస్టులు కూడా ఉంటాయి. ఉదయ భాను గారితో నేను చేసిన ప్రతీ ప్రాజెక్ట్ హిట్ అయింది. ఈ సిరీస్ కూడా బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందని నమ్ముతున్నాను' అని అన్నారు.

## మూవీ ఆర్టిస్టుల అసోసియేషన్ డైరీని ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం



'మా' (మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ )నూతన డైరీని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా మా అధ్యక్షుడు విష్ణు మంచు రిలీజ్ చేయించారు. మా సభ్యుల కోసం చేపడుతున్న ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, హెల్త్ చెకప్ లు, సభ్యుల సంక్షేమం కోసం మా కార్యవర్గం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా తెలిపారు. ప్రజాభవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో 'మా' వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి, ట్రెజరర్ శివ బాలాజీతో పాటుగా ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ జయవాణి, మలక్ పేట్ శైలజ, శివ నారాయణ, శశాంక్, హరనాథ్ బాబు, మానిక్, సంపూర్ణేశ్ బాబు, ఎం.ఆర్.సి. వడ్లపట్ల తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క 'మా' నూతన డైరీని ఆవిష్కరించి.. అధ్యక్షుడు మంచు విష్ణు, కార్యవర్గ సభ్యులను అభినందించారు.

## డెకాయిట్ ఫస్ట్ సింగిల్ రుబరూ



ఇప్పటివరకు హై వోల్టేజ్ యాక్షన్‌తో అలరించిన డెకాయిట్ మేకర్స్, ఇప్పుడు హార్ట్‌ఫెల్ట్ రొమాన్స్‌తో సినిమా మ్యూజికల్ జర్నీని స్టార్ట్ చేస్తున్నారు. అడివిశేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న ఈ తెలుగు–హిందీ ద్విభాషా చిత్రంతో షానియల్ డియో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇప్పటికే టీజర్, గ్లింప్స్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది.డెకాయిట్ ఫస్ట్ సింగిల్ రుబరూ ఫిబ్రవరి 27న విడుదల అవుతుందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. సాంగ్ పోస్టర్ లో శేష్ ప్రశాంతమైన కానీ ఇంటెన్స్ లుక్‌లో ఉండగా, మృణాల్ సున్నితమైన నవ్వుతో కనిపిస్తోంది. ఈ పోస్టర్ చూస్తే సినిమా లోని యాక్షన్ నేపథ్యానికి సమాంతరంగా ఓ టెండర్ రొమాంటిక్ ట్రాక్ నడుస్తుందనే అర్థమౌతుంది. డెకాయిట్ కథ డేంజర్, రా యాక్షన్ చుట్టూ తిరిగినా "రుబారూ" మాత్రం ఎమోషనల్ టచ్‌తో కొత్త ఫీల్ ఇవ్వబోతుంది. లీడ్ పెయిర్ మధ్య కెమిస్ట్రీని హైలైట్ చేస్తూ, వారి ప్రయాణాన్ని ఈ పాట ప్రజెంట్ చేయబోతుంది. భీమ్స్ సిసిరోలియో సంగీతాన్ని అందిస్తున్న ఈ ఆల్బమ్‌పై ఇప్పటికే మంచి ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి. సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో రూపొందుతున్న ఈ సినిమాలో అడివి శేష్, మృణాల్ ఠాకూర్‌తో పాటు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలో కనిపించనున్నారు.

## 'హైకూ' ఫస్ట్ షెడ్యూల్ కంప్లీట్...

విజన్ సినిమా హౌస్ బ్యానర్ మీద డాక్టర్ డి. అరుళనందు, మాథ్యూ అరుళనందు నిర్మిస్తున్న చిత్రం 'హైకూ'. ఈ సినిమాలో ఏగన్, శ్రీదేవి, అద్రిచి అరుణ్, కలైవాణి బాస్కర్ ముఖ్య పాత్రల్ని పోషిస్తున్నారు. ఈ మూవీకి యువరాజ్ చిన్నసామి దర్శకత్వం వహిస్తున్నారు. జో ఫేమ్ హరిహరణ్ రామ్ అడిషనల్ స్క్రీన్ ప్లేని అందిస్తున్నారు. తాజాగా ఈ మూవీకి



సంబంధించిన మొదటి షెడ్యూల్ సక్సెస్ ఫుల్‌గా పూర్తయింది. ఈ మేరకు చిత్ర యూనిట్ ఆనందంతో ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఈ ఫస్ట్ షెడ్యూల్‌లో ఏగన్, శ్రీదేవి, అద్రిచి అరుణ్, కలైవాణి బాస్కర్ మీద కీలక సన్నివేశాల్ని చిత్రీకరించారు. ఈ షెడ్యూల్ సజావుగా, సమయానికి ముగిసిందని టీం చెబుతోంది. ఈ కమిట్మెం ట్‌ను చూస్తుంటే.. ఈ మూవీ జర్నీపై మరింత నమ్మకం ఏర్పడిందని, ఎంతో ఆశాజనంగా అనిపిస్తోందని మేకర్స్ తెలిపారు. మొదటి షెడ్యూల్‌లోని ఫుటేజ్‌తో సంతృప్తికరంగా ఉన్నామని టీం చెబుతోంది. ముఖ్యంగా సినిమాటోగ్రాఫర్ ప్రియేష్ గురుస్వామి అందించిన మ్యాజికల్ విజు వల్స్ అందరినీ ఆకట్టుకున్నాయట. క్వాలిటీ మేకింగ్, టీం ఎఫెర్ట్స్ పట్ల నిర్మాతలు ఎంతో సంతోషంగా ఉన్నారు. ఇక రెండో షెడ్యూల్‌ను త్వరలో చెన్నైలో ప్రారంభించనున్నారు. చెన్నైలోని పరిసర ప్రాంతాల్లో కథలోని కీలకమైన భాగాలను చిత్రీకరిస్తామని తెలిపారు.

## అందరూ థియేటర్స్‌లో ఎంజాయ్ చేసే మంచి ఎంటర్‌టైన్‌మెంట్ విష్ణు విన్యాసం



కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు హిలేరియస్ జాయ్‌రైడ్ విష్ణు విన్యాసంతో అలరించబోతున్నారు. యదునాథ్ మారుతీ రావు దర్శ కత్వంలో, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు జి నిర్మించిన ఈ చిత్రంలో శ్రీ విష్ణు సరసన నయన సారిక హీరోయిన్‌గా నటి స్తోంది. ఇపటికే ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఫిబ్రవరి 27న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా నిర్మాతలు సుబ్రహ్మణ్యం నాయుడు జి, సుమంత్ నాయుడు జి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**విష్ణు విన్యాసం అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ కదా.. మీరు విన్న కథ స్క్రీన్ పైకి ఎంత వరకు ట్రాన్స్ఫర్ అయ్యింది?**

కామెడీ కథలు ఎప్పుడు కూడా విన్నప్పుడు కంటే స్క్రీన్ మీదకి వచ్చిన తర్వాతనే కథలో ఉన్న వినోదం ఆడియన్స్‌కి కనెక్ట్ అవుతుంది. మా వరకు ఈ కథ విన్నప్పుడు ఎంత ఎంజాయ్ చేసామో చూసినప్పుడు కూడా అంతే అంతకుమించి ఆస్వాదించాము. సినిమా చాలా బాగా వచ్చింది. విష్ణు చాలా డైలాగ్స్‌ని స్పాట్‌లో ఇంప్రవైజ్ చేస్తుంటారు. అవన్నీ కూడా ఇందులో ఆడి యన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. ఫైనల్ కాపీ చూసిన తర్వాత చాలా హ్యాపీగా ఫీల్ అయ్యాం. మేము అనుకున్నది స్క్రీన్ మీద అద్భుతంగా కన్వే అయింది.

**హీరో శ్రీ విష్ణు సపోర్టు గురించి?**

హీరో శ్రీ చాలా సపోర్ట్ చేశారు. కొన్ని అనివార్య కారణాల వల్ల రెండు సిని మాలు ఒకేసారి రావలసిన పరిస్థితి వచ్చింది. అయితే వన్ వీక్ గ్యాప్‌లో ముందుగా కామెడీ ఎంటర్టైనర్‌ని తీసుకొచ్చి ఆ తర్వాత థ్రిల్లర్ జానర్ సినిమా తీసుకురావాలని సన్నాహాలు చేశారు. ఈ విషయంలో ఆయన సపోర్టు మర్చిపోలేము. రెండు డిఫరెంట్ జానర్ సినిమాలు కావడంతో ఆడియన్స్ ఖచ్చితంగా థియేటర్స్ లో ఎంజాయ్ చేస్తారు.

**విష్ణు విన్యాసం ఎలా ఉండబోతుంది?**

ఇది హీరో క్యారెక్టర్ మీద నడిచే కథ. దానితో పాటు మరో ఇంట్రెస్టింగ్ ట్రాక్ ఉంటుంది. మంచి ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ ఉంటుంది. హీరో క్యారెక్టర్ కి న్యూమరాలజీ అంటే నమ్మకం. ఆ క్యారెక్టర్ అద్యంతం అలరించేలా ఉంటుంది. అలాగే హీరోయిన్ ట్రాక్, రెండు ఫ్యామిలీస్ కూడా చాలా ఇం ట్రెస్టింగ్‌గా ఉంటాయి.

**టైటిల్ గురించి?**

ఇందులో కథతో పాటు ట్రావెల్ అయ్యే కామెడీ ఎక్కువగా ఉంటుంది. విష్ణు గారి సింగిల్ సినిమా చూసుకుంటే వన్ లైనర్స్, కామెడీ మీద వెళుతుంది. కానీ ఇందులో మాత్రం మంచి క్యారెక్టర్, అలాగే ఫ్యామిలీ వినోదం అంద రికీ కనెక్ట్ అయ్యేలాగా ఉంటుంది. ముఖ్యంగా విష్ణు క్యారెక్టర్ చాలా కొత్తగా ఉంటుంది. ఇందులో హీరో పేరు విష్ణు. అందుకే సినిమాకి విష్ణు విన్యాసం అని టైటిల్ పెట్టాం.

**నయన సారిక గురించి?**


సారిక చాలా మంచి పెర్ఫార్మర్. ఇందులో తన క్యారెక్టర్ తను అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. ఈ క్యారెక్టర్ కు తను పర్ఫెక్ట్ యాప్ట్.

**ఫైనల్ కాపీ చూసుకున్న తర్వాత మీ రియాక్షన్?**

సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. కథపరంగా, ఎంటర్‌టైన్మెంట్ పరంగా సినిమా ఆడియన్స్ ఖచ్చితంగా అలరిస్తుంది.

## 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్‌లో 'కమిటీ కుర్రోళ్ళ' సందడి

'కమిటీ కుర్రోలు' సినిమా ప్రయాణం మరో ముఖ్యమైన మైలురాయిని సాధించి సినిమా బృందానికి మాత్రమే కాకుండా.. తెలుగు సినిమాలకు గర్వకారణమైన గుర్తింపును తీసుకొచ్చింది. ప్రతిష్ఠాత్మకమైన 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్ కార్యక్రమంలో ఈ చిత్రం రెండు ప్రధాన అవార్డులు అందుకోవటం విశేషం.







సినిమాలో నటించిన సందీప్ సరోజ్‌కు ఉత్తమ తొలి హీరో (బెస్ట్ డెబ్యూ మేల్) అవార్డు, యదు వంశీకి ఉత్తమ తొలి దర్శకుడు (బెస్ట్ డెబ్యూ డైరెక్టర్)గా అవార్డులు వచ్చాయి. దక్షిణ భారత సినీ పరిశ్రమల్లో ప్రతిభను గౌరవించే అత్యంత ప్రతిష్టాత్మక వేది కల్లో ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్ ఒకటి. ఇందులో కమిటీ కుర్రోళ్ళు సినిమాకు రెండు అవార్డులు రావటమనేది ఈ చిత్రానికి జాతీయ స్థాయి వచ్చిన గుర్తింపు, పరిశ్రమలో లభించిన విశ్వసనీయత అని చెప్పొచ్చు. కమిటీ కుర్రోళ్ళు రెండు ముఖ్యమైన డెబ్యూ విభాగాల్లో అవార్డులు అందుకుంది. ఇది కొత్త ప్రతిభ ఎంకరేజ్ చేస్తూనే వైవిధ్యమైన కథను నమ్మకంగా చెబితే ఎలాంటి ఆదరణ ఉంటుందనేది మరోసారి తేటతెల్లమైంది. ఫిల్మ్ ఫేర్ అవార్డ్స్ సౌత్‌లో సందీప్ సరోజ్‌కు బెస్ట్ డెబ్యూ మేల్ అవార్డు దక్కడం ఆయన కెరీర్‌లో ఒక కీలకమైన పరిణామమని చెప్పొచ్చు. సినిమా కథ లోని ప్రధాన సంఘర్షణను తన సున్నితమైన, భావోద్వేగాలకు దగ్గరగా ఉన్న నటనను కనపరిచి ప్రేక్షకులను మెప్పించి నందుకు తనకు ఈ గుర్తింపు వచ్చింది. స్నేహం, అహం, నైతిక మార్పుల మధ్య తడబడే ఒక యువకుడి పాత్రను ఆయన ఎంతో సహజంగా, నిజాయితీగా పోషించారు. ఆయన నటన ప్రేక్షకులనే కాకుండా విమర్శకుల హృదయాలనూ గెలుచుకుంది.


## ఎక్స్‌ట్రార్డినరీగా సరస్వతి ట్రైలర్



వెర్సటైల్ పాత్రలతో అలరిస్తున్న వరలక్ష్మిశరత్‌కుమార్ స్వీయ దర్శకత్వంలో, తన సోదరి పూజా శరత్ కుమార్‌తో కలిసి దోస డైరీస్ బ్యానర్ పై నిర్మిస్తున్న చిత్రంసరస్వతి. హై-కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ ప్రేక్షకులలో క్యురియాసిటీ పెంచింది. మార్చి 6న ఈ సినిమా థియేటర్స్‌లో విడుదల కానుంది. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని సినిమా ట్రైలర్‌ని లాంచ్ చేశారు. డైరెక్టర్ గోపీచంద్ మలినేని మాట్లాడుతూ.. వరలక్ష్మీ చాలా ఎమోషనల్ పర్సన్. నేను క్రాక్ చేసినప్పుడు జయమ్మ క్యారెక్టర్ ఎలా ఉంటుందో నాకు మైండ్‌లో ఉంది. ఆ క్యారెక్టర్‌ని వరలక్ష్మి చేసిన తర్వాత అందరూ షాక్ అయిపో యారు. క్రాక్ లో ఒక సన్నివేశం చూస్తున్న ప్పుడు ఒకే కంటి నుంచి ఆమె కన్నీరు కార్చే సన్నివేశం చూస్తే షాక్ అయిపోయాను. సావిత్రి, శారద ఎంత మంచి ఆర్టిస్టులో అలాంటి మంచి ఆర్టిస్టు వరలక్ష్మి. వీర సింహారెడ్డిలో బాల కృష్ణగారితో ఒక కాంబినేషన్ సీన్ ఉంది. అది చాలా ఇంపార్టెన్స్ సీన్. రెండు రోజులు పడుతుందని అనుకున్నాను. కానీవరలక్ష్మి సింగిల్ టేక్‌లో చేసింది. అది షాక్ అయ్యాను. సీన్ చూసిన తర్వాత బాలయ్య ఊర్వశి శారద గారిని చూసినట్టుగా ఉంది అన్నారు. అంత మంచి ఆర్టిస్ట్ వరు. నేను ఇప్పుడు చేస్తున్న సినిమాలో కూడా ఒక స్ట్రాంగ్ ఫిమేల్ క్యారెక్టర్ రాసుకున్నాను. అది ఎవరు చేస్తారో చూడాలి(నవ్వుతూ) తను సరస్వతి కథ చెప్పినప్పుడు నేను స్టన్ అయిపోయాను. ఈ కథను ఎక్స్ట్రార్డినరీగా చేసింది. ఆడియన్స్ కూడా థియేటర్లో సినిమా చూసి షాక్ అవుతారు. ప్రతి తల్లిదండ్రులు చూడాల్సిన మంచి సినిమా ఇది. వరు క్లారిటీ ఉన్న డైరెక్టర్. అందుకే ఇంత ఫాస్ట్‌గా తీగలిగింది. తను ఆర్టిస్ట్‌గా నిరూపిం చుకుంది. ఇప్పుడు డైరెక్టర్‌గా కూడ తన మార్క్ చూపించబోతోంది.

## కల్ట్ పవర్ ఫుల్ ఫస్ట్ లుక్

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ మరోసారి బౌండరీస్‌ని దాటి ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌తో వస్తున్నారు. ఫలక్‌నుమా దాస్, దాస్ కా ధమ్కీ వంటి చిత్రాలతో హీరో, దర్శకుడు, నిర్మాత, రచయితగా ఆకట్టుకున్న విశ్వక్సేన్ ఇప్పుడు తన స్వీయ రచన, దర్శకత్వంలోతో రాబోతున్నారు. తారక్ సిని మాస్ బ్యానర్‌పై సందీప్ కాకరాల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భారతదే శంలో తొలి స్లాషర్ ఫిల్మ్‌గా రూపొందుతున్న ఈ సినిమా టాలీవుడ్‌లో ఇప్పటివరకు చూడని కొత్త ప్రయత్నంగా నిలవనుంది. మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో విశ్వక్‌సేన్ సూట్ ధరించి, నోట్లో సిగరెట్‌తో ముందుకు నడుస్తూ కనిపిస్తున్నారు. అతని చేతిలో రక్తంతో తడిసిన గొడ్డలి ఉండగా, అతడు వేసే ప్రతి అడుగుతో రక్తం వ్యాపిస్తూ పోస్టర్‌కు డార్క్ టోన్‌ను తీసుకొచ్చింది. ఈ పోస్టర్ మొత్తం చూస్తే వైలెంట్, స్టైలిష్, బోల్డ్ అనుభూతిని కలిగిస్తూ డిఫరెంట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తోంది. ఈ చిత్ర టీజర్‌ను ఫిబ్రవరి 21న విడుదల చేయనున్నారు. తో విశ్వక్‌సేన్ మరో పెద్ద అడుగు వేస్తూ 40 మంది కొత్త నటీనటులను ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నాడు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044